ఆంధ్ర పత్రిక చందా వివరం

దినపత్రిక ఆదివారపు సంచికతో సహా		
సంవత్సరం చందా	...	రు. 32 00
అర్ధ సంవత్సరం చందా	...	16 00
మూడు మాసముల చందా	...	8 00
నెల చందా (పోస్టుద్వారా)	...	2 75
విడివతి సాధారణ దినములలో	...	8
ఆదివారపు దినపత్రిక	...	13

(చందాలు ముందుగా చెల్లించవలెను)
ప్రతి ఉత్తరంలోనూ, మనియార్డరులోగూడ చందాసంఖ్య, పూర్తి చిరునామా తెలుపగోరెదము.

21/3/64.

ఆంధ్రపత్రిక

3203 కా

Regd. No. M 1118 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 343

శనివారం 21-3-1964 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 నయాపైసలు

అవినీతి నిర్మూలన: నిఘాసంఘంలో ప్రతిపక్ష సభ్యులకు స్థానం

శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

('ఆంధ్రపత్రిక' వ్రతినిధి) హైదరాబాద్, మార్చి 20:

ప్రభుత్వ ఉద్యోగులలో లంచగొండితనం నిర్మూలనకు నిఘా సంఘాన్ని వేస్తామని, దీనిలో కొంతమంది అనధికార సభ్యులుకూడా వుంటారని, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు. ఈ సంఘంలో కొంతమంది శాసనసభ్యులుంటారని, వీరిలో ప్రతిపక్ష సభ్యులనుకూడా చేర్చాలని అనుకుంటున్నామని ముఖ్యమంత్రి తెల్పారు.

సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షస్థానంలో వున్నారు. పరిపాలనలో మోతాదు మించిన పన్నులను అరికట్టుటకు, ప్రజల కష్టనుష్టాల త్వరితగతిని తొలగించడానికి "ఓంబడ్స్‌మన్ వంటి"దానిని ఏర్పరచే విషయం ఇంకా భారత ప్రభుత్వ ఆలోచనలో వున్నదని. ఈ పద్ధతినిరాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించేయోచన ప్రస్తుత పరిస్థితులలో తలెత్తదని శ్రీ ఎ. సర్వేశ్వరరావు ప్రశ్నకు ముఖ్యమంత్రి బదులుచెప్పారు.

దానిపై శ్రీ తెన్నేటి విశ్వనాథం అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ నిఘా సంఘానికి "వోంబడ్స్‌మన్ వంటి"కూ సంబంధంలేదని నిఘాసంఘంలో వతిపక్ష సభ్యులనుకూడా చేర్చాలనే అనుకుంటున్నామని ముఖ్యమంత్రి అన్నారు.

రాజీనామా చెయ్యను

డీకన్‌స్కు చేకొన్ని వార్తలు ఖండన

వాషింగ్టన్, మార్చి 20: అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీకన్‌స్కు వచ్చే నవంబరులో తమపదవికి రాజీనామా ఇస్తారటూ 'ఏపిసి' శ్రీఘ్ర ప్రచారంలోకి తెచ్చిన వార్తలు నేడు ఖండింపబడినాయి.

ఈ వార్తలను నేడు శ్రీ డీన్‌రస్క్ స్వయంగా ఖండించారు.

"రాజీనామాచేసే ఆలోచన నాకు లేదు. అధ్యక్షుడు, నేను ఈ విషయాన్ని గురించి చర్చించలేదు" అన్నారు.

అయితే మీ అర్థికస్థితి సంగతి ఏమంటారు? అని అడగ్గా, "నా అర్థికస్థితి అంతూరా, అది సామాన్యంగా వున్నదని చెప్పగలరు" అని ఆయన సమాధానం ఇచ్చారు.

నెహ్రూ ప్రకటనకు పాకిస్తాన్ 'పెడఅర్థం'

భద్రతామండలి అధ్యక్షునికి భుట్టో లేఖ

సమితి కార్యస్థానం (న్యూయార్క్), మార్చి 20:

భారత సేనలు దేశ రక్షణలో అవసరమైతే కాశ్మీర్ యుద్ధవిరమణ శ్రేణిని అధిగమించగలవని ప్రధానిమంత్రి నెహ్రూ చేసిన ప్రకటనను, కాశ్మీర్‌పై భారత దేశం తిరిగి దురాక్రమణ జరిపే 'ప్రమాదం'గానే కాను పరిగణిస్తున్నట్లు పాకిస్తాన్ నిన్న భద్రతామండలికి తెలియజేసింది.

పాక్ విదేశాంగమంత్రి భుట్టో మండల అధ్యక్షునికి ఈ విషయమై ఒక లేఖవ్రాశారు. అందులో ఇంకా ఇట్లావుంది: ఈ ప్రమాదాన్ని వెంటనే నివారించాలంగా ఎదుర్కోవేందుకు అవసరమైన చర్యలన్నీ తీసుకోవటం తక్షణ కర్తవ్యమని మేము భావిస్తున్నట్లు మా ప్రభుత్వం మండలికి తెలుపగోరుతున్నది.

అవసరమైతేనేమి ఆశ్రేణిని అధిగమించే తలంపులేదనికూడా శ్రీ నెహ్రూ ప్రగటనలో వున్నమాట నిజమే. కాని అదేమంత 'గమ్మత్తైన' కాదు. ఎందుచేతనంటే (అ) కాశ్మీర్ తన ప్రాంతమని, (ఆ) తనకు తోచినప్పుడు 'రక్షణ పేరుతో' ఆశ్రేణిని అధిగమించే హక్కు తనకు కలదనీ భారతదేశం స్పష్టంగా చెబుతున్నదానిని ఇది ఏవిధంగానూ బాధించదు.

కాశ్మీర్‌లో ఈయుద్ధవిరమణ శ్రేణి ఏర్పాటు సమితి పరిశీలనసంఘం 1948 ఆగస్టులోనూ 1949 జనవరి 5 నా చేసిన తీర్మానాలరీత్యా జరిగింది. కాబట్టి ఇప్పుడు ప్రధాని నెహ్రూ ఈ ప్రకటన ఈ తీర్మానాలను ఉల్లంఘించాలన్న భారతదేశ కృతనిశ్చయాన్నే చాటుతోంది. దీనివలబట్టి 'ఆజాద్‌కాశ్మీర్' సాయుధ దండయాత్రకుగురిఅవనున్నదనేది స్పష్టం. కాబట్టి దానిని కాపాడవలసిన బాధ్యత మాకు వుంది.

కాశ్మీర్ విషయంలో పాకిస్తాన్‌ను బలపరుస్తూ ఆ 'సమస్య' పరిష్కారం కాకుండా చేస్తున్నదని బ్రిటన్ అమెరికాలను నేపాల్‌లోని స్వతంత్ర పత్రిక 'స్వతంత్ర సమాచార్' నిశితంగా విమర్శించింది.

ఈ సమస్య ప్రపంచ శాంతికి ప్రమాదాన్ని తెచ్చిపెట్టేటట్లు చేయటానికి ఆ రెండు దేశాలూ ప్రయత్నిస్తున్నవనీ, వాటి ప్రవర్తనే ఇందుకు నిదర్శనమనికూడా ఆ పత్రిక వ్రాసింది.

గోవా ప్రభుత్వ పరాజయం

ప్రతిపక్ష నవరణకు స్పీకరు షోటు

పణజి, మార్చి 19: వివాదపు బిల్లుకు ప్రతిపక్ష నవరణను సభవారు ఆమోదించడంతో గోవా ప్రభుత్వం నేడు మొదటిసారిగా పరాజయం పొందింది. నవరణకు అనుకూలంగా సభవతి వోటువేశారు. ఇంకోరెండు నవరణలను వోటింగు లేకుండానే సభుత్వం ఆమోదించింది.

శాసనసభలో అధికారపక్షం మహారాష్ట్రవాది గోసంతక్కు 14 స్థానాలు, దీనిని బలపరచే పి. ఎస్. పి. కి 2 ఐక్యగోవన్ సంఘటనకు 12 కాంగ్రెసుకు 1 సతంత్రులు 1 వున్నాయి. అధికారపక్షంలో ఒకరు వోజరుకాలేదు. ఒకరు సభావతిగా వున్నారు.

యధాస్థితికి లేదా ఇంచుమించు దానికి దగ్గరగావుండే ప్రతిపాదనలను, బలపరచడం తమ విధి అని సభావతి చెప్పారు. వోటింగులో వెరి 14 రాగా స్పీకరు ప్రతికూలకు అనుకూలంగా వోటువేశారు.

"నల్లధనం" పెల్లగింపుకు కామరాజ్ ప్రతిపాదనలు

టి. టి. కే. కు ఉత్తరం: కాంగ్రెస్ కార్యవర్గంలో చర్చకు సన్నాహాలు

మద్రాసు, మార్చి 20: జమకు రాకుండావున్న దాపుడు ధనాన్ని కనుగొని దానిని బైటికి తీయటానికి కేంద్రప్రభుత్వం కఠినమైన చర్యలను తీసుకోవాలని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ సూచించినట్లు తెలుస్తున్నది.

శ్రీ కామరాజ్ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారికి లేఖవ్రాస్తూ కోట్లకొలదిఉన్న దాపుడుధనాన్ని బైటికి తీయటం సాధ్యమవుతుందని అందుకు ప్రభుత్వానికి పూర్తిగా అధికారమున్నదని అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసు అధ్యక్షుడు దీనికింత ప్రాముఖ్యత నిస్తున్న దృష్ట్యా కాంగ్రెసు కార్యవర్గం వచ్చేవారి సమావేశమైనప్పుడు దాపుడు ధనం సమస్యను దానిని అరికట్టే చర్యలనుగూర్చి అల్చించనుందని తెలుస్తున్నది. అన్యథా కాంగ్రెసు ఇంతకన్నా భాంధవ పూర్వకమైన ఆదేశాన్ని కేంద్రప్రభుత్వానికి వంపవచ్చును.

శ్రీ కామరాజ్ సూచించిన చర్యలలో ఈ ఉద్యమాన్ని ప్రోత్సహించే పద్ధతి ఒకటి ఉన్నది. ఆయన ప్రభుత్వం దొంగసొత్తు వ్యాపారులనుగూర్చి సమాచారం తెలియజేసే వారికి 10 శాతంవరకు ఉదారంగా కమీషన్ యిస్తానని సూచించారు. తర్వాత వ్యాపారం ద్వారా వచ్చేడబ్బు, రాబడి మార్గాలకుమించి ఎక్కువ డబ్బు ఉన్నట్టు అనుమానం లోచిన వ్యాపారులంగూర్చి రహస్య సమాచారాన్ని సేకరించటానికి ప్రభుత్వం పోలీసుశాఖలో ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలనికూడా ఆయన సూచించినట్టు తెలుస్తున్నది.

ప్రభుత్వ చర్యలు కొంతమేరకు మట్టుకే సఫలం కాగలవని, జమకురాని డబ్బు మన స్వాధీనం చేసుకోవటానికి తీసుకునే చర్యలు దేశశాసనాలకు అనుగుణంగా ఉండకపోవచ్చుననే అభిప్రాయాలతో శ్రీ కామరాజ్ ఏకీభవించలేదు. (ఐ. పి. ఏ)

గుత్తపద్ధతులను అరికట్టే కమీషన్‌కు శాసన రచనాధికారం

న్యూఢిల్లీ, మార్చి 20:

గుత్తపద్ధతులను అరికట్టే నిమిత్తం ప్రభుత్వం నియమించబోతున్న "మొనాపలీల కమిషన్" కు విస్తృతమైన అధికారాలు వుంటాయని, వట్టి సిఫార్సులనుచేసే మామూలు అధికారాలుగాక, ఆర్థికవ్యవస్థలో గుత్తలక్షణాలను నాశనం చేసే శాసనాలను రచించే అధికారంగూడా ఈ కమిషన్‌కు ఇస్తారని తెలియవస్తున్నది.

ఈ "మొనాపలీల కమిషన్"లో ముగ్గురు సభ్యులు అధ్యక్షునితోపాటు వుంటారని, ఈ మాసాంతంలోగా ఇది ఏర్పడవచ్చునని గూడా తెలియవస్తున్నది.

ఈ కమిషన్‌లో ఎవరిని వేయడమా అని ఇప్పుడు ఆలోచన జరుగుతున్నది. ఈ సందర్భంలో మద్రాసు హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ పేరు, శ్రీ ఎస్. కే. దాస్ పేరు వినవస్తున్నాయి.

దీనికి ఆర్థిక విషయాలలో సలహా ఇచ్చేందుకు ఒక సలహాదారుడు వుంటారు. డా. ఆర్. కె. హజారీని ఈ పదవికి నియమిస్తారని అనుకుంటున్నారు. [నాన్]

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల ప్రగతిపై మధ్యంతర సమీక్ష

ప్రయోగ ఆర్థిక పరిశోధనా మండలికి అప్పగింత: పరిశ్రమలపద్దు ప్రతిపాదన

('ఆంధ్రపత్రిక' వ్రతినిధి) హైదరాబాదు, మార్చి 20:

ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధిగూర్చి మధ్యంతర పరిశీలనా బాధ్యతను న్యూఢిల్లీలోని అప్లయిడ్ ఎకనమిక్ రీసర్చి జాతీయమండలికి వప్పగించినట్లు నేడు శాసనసభలో పరిశ్రమల మంత్రి డాక్టరు యం. యన్. లక్ష్మీనరసయ్య వెల్లడించారు. వారి నివేదిక అందిన తరువాతపరిస్థితి చక్కబరచుటకు అవసరమైనచర్యలు తీసుకొనబడతాయని ఆయన తెలియజేశారు.

'పరిశ్రమల' క్రింద రు 2,13,93,700 లకు, 'పరిశ్రమాభివృద్ధిపై పెట్టుబడి' క్రింద రు 3,69,06,600 లకు పద్దులను ప్రతిపాదిస్తూ రాష్ట్రంలో పారిశ్రామిక కృషి ఎక్కువ అయిందనీ, ఇది రాబోవు సంవత్సరము ఇంకా వృద్ధికావచ్చని పరిశ్రమల మంత్రి చెప్పారు. తమ అధీనములోలేని అనేక కారణంవలన ఆపేరొనంత సాధించలేక పోయినట్లు మంత్రి అంగీకరించారు.

ప్రారంభములో డాక్టరు లక్ష్మీనరసయ్య రాష్ట్రంలో కేంద్రరంగము ప్రాజక్టులను సాధించుటకు రాష్ట్రప్రభుత్వము తీసుకున్న చర్యలను వివరిస్తూ ఇలా చెప్పారు:

"రష్యా, చెకోస్లోవేకియాల సహకారముతో ఔషధాల కర్మాగారం, భారీవిద్యుత్ పరికరాల కర్మాగారం స్థాపన జరుగుతోంది. వీనికి సంబంధించి సివిల్ నిర్మాణాలు చాలావరకు పూర్తి అయ్యాయి. దరిమిలా భారతప్రభుత్వము హిందూస్తాన్ యంత్రపరికరాల అయిదవ యూనిట్‌ను, రక్షణ ఎలెక్ట్రానిక్సు కర్మాగారమును మహారాష్ట్రంలో ఏర్పాటు చేయాలని నిశ్చయించారు. ఈ ప్రాజక్టులకు కావలసిన సన్నాహాలన్ని సమకూరుస్తున్నాము. రు 35 కోట్లు ఖర్చుతోకూడిన ఈ రెండు ప్రాజక్టులని ప్రారంభమగనున్నది. ఈ భారీ పరిశ్రమలక్రింద అనుబంధ పరిశ్రమల స్థాపనావకాశములను పరిశీలించి, నివేదికఇచ్చే నిమిత్తము భూపాల్, బెంగుళూరులకు ఉద్యోగుల బృందాలను పురమాయించాము.

డిపెన్సురీపర్సి, అభివృద్ధి లేబొరేటరీని, డిపెన్సు మెటలర్జికల్ లేబొరేటరీలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలని భారత ప్రభుత్వమువారు నిశ్చయించారు. ఈసంస్థలకు కావలసినన్నలాన్ని మన ప్రభుత్వము ఉదారముగా సమకూరుస్తున్నది. విశాఖపట్నంలో పదిలక్షల టన్నుల ఉత్పాదనశక్తిగల్గిన ఉక్కు కర్మాగారమును భారతప్రభుత్వము స్థాపించవచ్చని ఆశిస్తున్నాము. ఉత్తరోత్తరా రు 600 కోట్లు పెట్టుబడి అయ్యే అవకాశములో ప్రారంభ పెట్టుబడి రు 200 కోట్లవరకు వుండవచ్చును. స్థలం, నీరు, విద్యుచ్ఛక్తి, వగైరాలకు సంబంధించిన లోగట్టాలకు సంబంధించిన అధికారులకు పంపివున్నాము. ఉక్కుకర్మాగారమునకు కావలసినటి నరఫరాకు సంబంధించి రైవడ్డ ప్రాజక్టు నివేదికను హిందూస్తాన్ స్టీల్ అధికారులకు అందజేశాము. మహేంద్ర గెడ్డవరకము నివేదికనుకూడా త్వరలోనే వారికి పంపుతాము ఇందుకు ఉపయోగించేమన్నవు రాయిగూర్చి దర్యాప్తు పూర్తి అయింది. రసాయనిక పరిశీలనా వివరాలు గూర్చి ఎదురు చూస్తున్నాము.

[illegible] ఖనిజతైలపుకము పరికరాలకర్మాగార స్థాపనావకాశములు గూర్చి భారతప్రభుత్వమువారు పరిశీలిస్తున్నారు."

మధ్యరకము, అధమపరిశ్రమల స్థాపనకు అనుకూలపరిస్థితుల కల్పనకు ప్రభుత్వము తీసుకున్న చర్యలనుకూడా మంత్రి వివరము చేశారు.

"మన హాయింపు రేట్లకు స్థలం, నీరు, విద్యుచ్ఛక్తి వరసగా చేయుటయే గాక పరిశ్రమలకు వివిధ కార్యక్రమములద్వారా ఆర్థిక, తదితర సహాయం సమకూర్చబడుతున్నది, భారీపరిశ్రమలస్థాపన, ప్రోత్సాహమునకు సంబంధించి ప్రభుత్వానికి సలహాలిచ్చే నిమిత్తము ముఖ్యమంత్రి అధ్యక్షతక్రింద ఒక సలహాసంఘం ఏర్పాటు చేయబడింది. పారిశ్రామికప్రాంతాలుగా అభివృద్ధి చేసేనిమిత్తము ఉప్పలిలో 700 యకరాలు, వనాలాలీలో 200 యకరాలు సేకరించాము. ఉప్పలిలో 340 యకరాలు 13 పరిశ్రమలకు కేటాయించబడింది. ఇదేవిధంగాజిల్లాల్లో కూడా స్థలాలను సేకరించదలచాము" అని పరిశ్రమలమంత్రి చెప్పారు.

పద్దులను ప్రతిపాదిస్తూ మంత్రి చేసిన ప్రకటనలో ఇంకా ఈక్రిందిఅంశాలువున్నాయి:

"ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ వాలుగు పెద్దప్రాజెక్టులకు పూనుకున్నది. అది ఏమన చెక్ సహకారములో కోటి రూపాయలఖర్చుతో సంవత్సరానికి 2400

(ర్-వ పేజీ చూడుడు)

టాల్బట్ ఢిల్లీయాత్రపై ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 20:

ప్రధాన మంత్రి నెహ్రూ నేడు లోక్‌సభలో కొన్ని ప్రశ్నలకు ప్రత్యుత్తరంగా, అమెరికా విదేశాంగ సహాయ కార్యదర్శి ఫిలిప్స్ టాల్బట్ మర్యాదరీత్యా మాత్రమేవచ్చి తమను చూశారనీ, భారత ప్రభుత్వంతో జరిపిన సంప్రతింపులలోకూడా ఆయన కాశ్మీర్ గురించి ఎటువంటి ప్రతిపాదనలూ అందజేయలేదనీ విస్పష్టంగా చెప్పారు.

శ్రీ టాల్బట్ రాకను గురించి శ్రీ నెహ్రూ ఇట్లాఅన్నారు: అమెరికా ప్రభుత్వంలోఆయన చిమంత ముఖ్యమైన ఉద్యోగికాదు. ఆయన నన్ను కలుసుకోవేందుకు రాలేదు. రాయబారి కార్యాలయం తదితర వగైరా పనులమీద వచ్చారు ఇక్కడికి ఎట్లాగూవచ్చారు కాబట్టి కొద్దిసేపటికా మర్యాద రీత్యానూ కొంతవరకూ కొన్ని విషయాలు మాట్లాడేందుకూ వారిని వీరిని కలుసుకున్నారు. ఆయనను చూడాలని నేను అనుకోలేదు. ఆయనే మర్యాదరీత్యా చూడవచ్చి, 5 నిమిషాలసేపు వుండి, వెళ్లిపోయారు.

క్రిమాదుర్: పాకిస్తాన్ చైనా చెలిమిపై తమప్రభుత్వ అభిప్రాయం ఏమిటో ఆయన ఏమైనా చెప్పారా

శ్రీ నెహ్రూ: అమెరికా ప్రభుత్వ అభిప్రాయం ఏమిటో వివిధ ప్రచురణలనుంచి తెలుసుకోవచ్చు. వారికి ఇది నచ్చలేదు. వారి భావాలను వారు పూర్తిగా వ్యక్తం చేయలేదు. చైనాతో పాకిస్తాన్ సంబంధం వారికి ఎంతమాత్రం నచ్చలేదు. వారు ఏమి చేయబోతున్నారో అనేది నేను చెప్పలేను.

శ్రీ కామత్: చైనాపాకిస్తాన్ చెలిమి తమ ప్రభుత్వానికి నచ్చలేదని మీరంటున్నారు, చైనా పలుకుబడిక్రిందనుంచి పాకిస్తాన్‌ను బయటకు లాగాలనే వుద్దేశం తమప్రభుత్వానికి వున్నట్లు ఏమైనా ఆయన తెలిపారా?

శ్రీ నెహ్రూ: తను ప్రభుత్వవిధానం గురించి ఒక హామీని ఇవ్వగలేలేదా ఒక దృఢమైన ప్రకటనచేయగల తాహతు శ్రీ టాల్బట్ కాలేదు. ఆయన చెప్పగలిగిందల్లా మనప్రభుత్వం చెప్పినదానిని తమ ప్రభుత్వానికి తెలియచేస్తానని మాత్రమే:

చైనాతో అమీ-తుమీకి కృశ్చేవ్ సంసిద్ధత

పెకింగ్‌లో రుమేనియా ప్రతినిధివర్గం రాజీప్రయత్నం విఫలం

న్యూయార్క్, మార్చి 20:

మాస్కోపట్ల చైనాయొక్క విరోధభావం ఎంత తీవ్రంగా వున్నదీ రుమేనియా ప్రతినిధివర్గం తనతో జరిపిన మంతనాలవల్ల విశదంకావడంతో, ఇప్పుడు ఇక శ్రీ కృశ్చేవ్, పెకింగ్‌తో అమీ-తుమీ తేల్చుకునే పద్ధతిలో విస్పష్టమైన చర్యలకు పూనిక వహించవచ్చునని పాశ్చాత్యరాజ్య రాజకీయ అభిజ్ఞులు భావిస్తున్నారు.

రుమేనియా ప్రతినిధివర్గం చైనాకు వెళ్లి అక్కడి కమ్యూనిస్టు నాయకులతో మంతనాలు జరిపి ఈ మధ్యనే తమదేశం తిరిగి వెడుతూ దారిలో రష్యాలో ఆగి-శ్రీ కృశ్చేవ్‌తో 'గ్రా'వద్ద మంతనాలు జరిపారు. తమ చైనా యాత్రవిశేషాలను ఆయనకు నివేదించారు. ఇప్పుడు రుమేనియన్ నాయకులు చెప్పినవిషయాలనుబట్టి, చైనామీద రష్యాపెద్దఎత్తున ధ్వజం ఎత్తడానికి మార్గం మగమం అయినట్లు భావించబడుతున్నది.

చైనావట్ల రష్యా ఎంతో ఓర్పుతోవ్యవహరిస్తున్నదని, అయితే ఆ పద్ధతి పని చేయలేదని, చైనా-రష్యా వివాదాన్ని తీవ్రతరం చేయటానికి సిద్ధపడుతున్నదని, అందువల్ల ఇప్పుడు రష్యా, సకల కమ్యూనిస్టు ప్రపంచం ఎదుట నిలబెట్టి, వారి అభిప్రాయం ఈ విషయంలో ఎట్లావున్నదో రుచి చూడిస్తుందని పాశ్చాత్యరాజ్య పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రపంచ కమ్యూనిస్టుపార్టీలను, రాజ్యాలను రష్యా ఒత్తిడిచేసి, ఇప్పటికే బాగా బలపడిన తన సిద్ధాంతవైఖరిని ఇంకా బలపరచగలట్లు చేస్తుందని గూడా వీరు భావిస్తున్నారు.

వచ్చేవెంబర్ హంగరీ విముక్తి దినోత్సవం వస్తున్నది. ఏప్రిల్ 17 న శ్రీ కృశ్చేవ్ జన్మదినోత్సవాలు జరుగుతాయి. ఈ రెండు సందర్భాలలోను సోవియట్ మండలం రాజ్యాల అభిప్రాయాలు, ప్రపంచ కమ్యూనిస్టుపార్టీల అభిప్రాయాలు ఈ విషయంలో ఎట్లావున్నదీ తెలుసుకొని, తమకు అనుకూలంగా దిద్దుకునేందుకు రష్యాప్రయత్నం చేయవచ్చని మాస్కోనుంచి వస్తున్న వార్తలవలన తెలుస్తున్నది.

ఒరిస్సాలో ఉద్రిక్తస్థితి

భువనేశ్వర్, మార్చి 20: పశ్చిమ ఒరిస్సాలోని రూర్కెలా, ఝార్సుగుడా, వ్రజనగర్‌లలో ఉద్రిక్తత పొగొట్టి పరిస్థితిని మామూలుకు తెచ్చేందుకు పోలీస్ అధికారులకు లోడుగా సైన్యాన్ని పంపాలని ఒరిస్సా ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని అడిగింది. ఇరాక ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఈ సంగతి చెప్పారు.

నిన్న రూర్కెలా స్టేషన్‌లో కొంతమంది మానసికవిధానికివెళ్లి కాందిశీకుల రైలు ఆపండిపై దాడిచేసి ఒక ప్రయాణీకుణ్ణి చంపారు; 8 మందిని గాయపరచిన సంగతి తెలిసినదే.

ఝార్సుగుడా, వ్రజనగర్: రూర్కెలా పట్టణాలలో చెదురు మదురుగా గృహదహనాలు పొగుతున్నవని, ఈ మధ్యాహ్నం అందిన వార్తవల్ల తెలిసింది. రూర్కెలాలో ఒకరిని కత్తితో పొడిచివేశారట.

సంబల్‌పూర్ సుందర్‌గఢ్, పట్టణాలలో తూర్పు పాకిస్తాన్ కాందిశీకులవల్ల పాసు భూతి తెలుపుతూ హర్తాల్ చేశారు.

కర్నూలు జిల్లా కాంగ్రెసు

అధ్యక్షుడుగా శ్రీ సి. పి. తిమ్మారెడ్డి ఎన్నిక

కర్నూలు, మార్చి 19: కర్నూలుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ సి. పి. తిమ్మారెడ్డి (ఆళ్లగడ్డ) ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కర్నూలుజిల్లా కాంగ్రెసు సర్వసభ్య సమావేశము జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో రిటర్నింగ్ ఆఫీసరు కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మాగంటి అంకినీడు (ఎం. పి) అధ్యక్షతన జరిగింది.

మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిమ్మర్తి వెంకటసుబ్బయ్య (శ్రీ సి. పి. తిమ్మారెడ్డి పేరు ప్రతిపాదించగా శ్రీ కె విజయభాస్కర రెడ్డి బలపరచారు. తర్వాత శ్రీ సి.పి.తిమ్మారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగు ఆఫీసరు ప్రకటించారు.

తర్వాత కార్యవర్గాన్ని ఎన్నుకొనుటకుఅధ్యక్షునికి అధికారమివ్వాలన్న తీర్మానాన్ని జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి ప్రతిపాదించగా శ్రీ కె. పి. తిమ్మారెడ్డి బలపరిచినారు. తదుపరి శ్రీయుతులు వెంకటకంటి వెంకటసుబ్బయ్య (ఎం. పి) జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి పురపాలక సంఘ అధ్యక్షుడు శ్రీ పాలాది రామయ్య అబ్దుల్ గనిఖాన్, ఎ. వి. రామణయ్య టి. జి. తిమ్మయ్యశెట్టిని, ఇందుమతీ పేర్లు తులు శ్రీ తిమ్మారెడ్డి అభినందిస్తూ మాట్లాడారు.

రాయ్‌ఘర్‌లో ప్రశాంతత

కర్ఫ్యూ తొలగింపు

భోపాల్, మార్చి 20: నిన్న అల్లర్లకు గురిఅయిన రాయ్‌ఘర్‌లో నేటి ఉదయానికల్లా ప్రశాంత పరిస్థితి నెలకొన్నట్లు ఇక్కడకు అందిన అధికారవార్తలవల్ల తెలియవస్తున్నది.

పరిస్థితి ఇట్లు కొంతగా ఉపశమించడం వల్ల కర్ఫ్యూను తొలగించివేశారు.

నిన్న జరిగిన అల్లర్ల సందర్భంలో పోలీసులు 29 మందిని అరెస్టుచేశారు.

నిన్న క్షతగాత్రులయిన వారిలో ఇద్దరు అసువులు తీరి మరణించారు.

టెలిగ్రాం: CEMENT. REGD. No. 3314/63 పోస్టు బాక్సునెం. 66
ఏజెంట్లు కావలెను
అన్ని కట్టడముల పనులకు ఎల్లప్పుడూ వాడండి
8×2
U.C.C. HYDRALIC SUPER CEMENT
హైడ్రాలిక్ సూపర్‌సిమెంటు
వివరములకు: యునైటెడ్ కెమికల్ కార్పొరేషన్,
25/25, డిమాంటి మొదటి వీధి, తిరుపూర్ (కోయంబత్తూరు జిల్లా)
ముఖ్య గమనిక: ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి.

వేలం ప్రకటన

రావూరుపంచాయితీ, నెల్లూరుజిల్లా

1964-65 సం॥నకు నెల్లూరు జిల్లా, రావూరు పంచాయితీకి చెందినట్టి బస్సు స్టాండు, బండ్ల స్టాండు, కూరగాయల మార్కెటియందు దుకాణములను వసూలుచేయు హక్కు 27-3-64 తేది సాయంత్రము 3 గంటలకు పంచాయితీ కార్యాలయమున కార్య నిర్వాహక అధికారిచే బహిరంగవేలమున విక్రయింపబడును. వేలమునందు పాల్గొనదలచువారు పంచాయితీ నిక్షేపంలోని రుసుములు మరియు షరతులకు లోబడి పాల్గొనవలయును. మిగత వివరములను ఆఫీసు పనివేళలకాలమున నేరుగాగాని, వ్రాసిగాని తెలుసుకొనవచ్చును.

ఎం. డి. ఉస్మాన్‌ఖాన్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు. రావూరు

సోహిన్స్ - బాక్స్ 41310
రాజకుమారి థియేటర్
మండిబజార్, టి. నగర్, మద్రాసు
22-3-964 తేదీ నుండి మధ్యాహ్నం 12 గం॥
[illegible]
"పెండ్లి పిలుపు" (తెలుగు)
[illegible] టి. రామారావు, నాగయ్య, జేలంగి, సి. ఎస్. ఆర్, దేవిక, గిరిజ, సూర్యకాంతం.

జిల్లా పరిషత్, కృష్ణా

కృష్ణాజిల్లా పరిషత్తు అధికార ప్రాంతములోని జిల్లా స్థాయిలోగల హెయ్యర్ గ్రేడు ఉపాధ్యాయుల ఉద్యోగములకు తగిన అర్హతలు గల వారి నుండి ది. 18-4-64 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. అర్హులుగా భావించబడిన అభ్యర్థులు ఏలుపబడినవుడు తమ స్వంత ఖర్చుపైన కృష్ణా జిల్లా పరిషత్ ఆఫీసువందుగాని జిల్లాలో మరి యే యితర చోటగాని డిస్ట్రిక్టు సెలెక్షన్ కమిటీముందు యింటర్వ్యూకు హాజరగుటకై సిద్ధముగా నుండవలయును. 'కృష్ణా జిల్లా పరిషత్' నిర్వహణనిమిత్తము ఇంచుమించు పనియేయు చున్న సిబ్బందికూడా (అనగా యింతకుముందు డిస్ట్రిక్టు కమిటివారిచే సెలెక్టు కావారు) యింటర్వ్యూకు దరఖాస్తులు క్రమ పద్ధతిలో నిబంధనలప్రకారము పెట్టుకొనవలెను. సెలెక్షను కమిటీచే ఎన్నిక చేయబడని ఎడల వారు ఉద్యోగము నుండి తొలగింపబడెదరు.

దరఖాస్తులు సాదా కాగితముపైన వ్రాయవచ్చును. అందులో యీ క్రింద తెలుపబడిన వివరములు యుండవలెను. "హాయ్యరు గ్రేడు లేక జూనియర్ బేసిక్ ఉపాధ్యాయుని ఉద్యోగమునకు దరఖాస్తు.

(1) దరఖాస్తుదారుని పూర్తి పేరు(పెద్ద అక్షరములలో)
(2) తండ్రి పేరు.
(3) ప్రస్తుత చిరునామా.
(4) శాశ్వత చిరునామా,
(5) పుట్టిన తేది, స్థలము.
(6) విద్యార్హతలు.
(ఎ) సాధారణ విద్యార్హతలు,
(బి) వృత్తి లేక సాంకేతికవిద్యార్హతలు
(7) కులము (షెడ్యూల్డు కులము షెడ్యూల్డు తెగ మరియు వెనుకబడిన తరగతికి చెందియున్నచో వివరములు తెలుపవలెను.)
(8) గడచిన 5 సం. లలో అభ్యర్థి ఒక ఏడాదికంటే అధికకాలము వున్న చిరునామా.
(9) ఇదివరకు ఉద్యోగము చేసి యున్న ఎడల వివరములు.
(10) అభ్యర్థి సంతకము.

దరఖాస్తులు "శ్రీ శ్రేష్ఠరి, జిల్లాపరిషత్తు కృష్ణా, నిలయంలోని పోస్టు" వారికి పంపవలెను. దరఖాస్తు కవరుపైన "హాయ్యర్ గ్రేడ్ లేక జూనియర్ బేసిక్ ఉపాధ్యాయుని ఉద్యోగమునకు ఎన్నుకొనుటకు దరఖాస్తు" అని వ్రాయవలెను. దరఖాస్తులో పేర్కొనిన మొదటి యేడు యిక్కడ, పనిచేయు ప్రాంతము, గజిటెడ్ ఆఫీసరుచేత ధృవపరచబడిన ఆరోగ్య పంపబడినవి. విద్యార్హతలు మరియు వివరములు క్రింద వివరించబడినవి.

ప్రతి దరఖాస్తుతోపాటు రు. 5/బు (అయిదు రూపాయలు) రుసుమును ప్రభుత్వ ఖజానాలో చలానాద్వారా కృష్ణాజిల్లా లోని స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాదులోగల పరిషత్ ఖాతాలో జమకట్టి, చలానా దరఖాస్తుతో జతపర్చి పంపవలెను. పోస్టులు అర్హులు గాని మరియు అర్హులు గాని అంగీకరించబడవు. షెడ్యూలు కులములు, షెడ్యూలు కొండజాతులు లేక వెనుకబడిన తరగతులకు చెందిన దరఖాస్తుదారులు ఫీజు చెల్లించనవసరం లేదు. షెడ్యూల్డుకులములు, షెడ్యూల్డు కొండజాతులు, వెనుకబడిన తరగతులకు చెందిన దరఖాస్తుదారులు తమ ప్రాంతములోని తహసీలుదారు, లేక డిప్యూటీ తహసీలుదారుమండి పొందిన కాస్టు (కులము) సర్టిఫికేట్‌ను జత పర్చవలెను. పైన తెలిసినవిధముగా పూర్తి చేసి పంపని దరఖాస్తులు అంగీకరించబడవు. గవర్నమెంటు సంస్థలలోను, స్థానిక సంస్థలలోను, లేక యితర మేనేజిమెంటు సంస్థలలోను పనిచేయుచున్నవారు తమ దరఖాస్తులను తమ అధికారులద్వారా పంపుకొనవలెను. పంచాయితీ సమితి ఆఫీసులందు, జిల్లా పరిషత్ సంస్థలయందు శాశ్వతోద్యోగములుగా పనిచేయుచున్న అభ్యర్థులున్నూ తమ దరఖాస్తులను పైన వివరించిన పద్ధతులలో తమతమ అధికారుల ద్వారా సకాలములో చేరునట్లు పంపవలెను.

ఉద్యోగము పేరు: హాయ్యర్ గ్రేడు లేక జూనియర్ బేసిక్ టీచర్లు.
మంజూరు ఖాళీల సంఖ్య: 125
జీతము స్కేలు: రు.65-2-95
వయస్సు పరిమితి: 1-4-64 నాటికి 18 సం॥ పూర్తి కావలెను. అనాటికి 55 సం. లు పూర్తి కారాదు.
విద్యార్హతలు: హాయ్యర్ గ్రేడు (టెలుగు మీడియం) లేదా జూనియర్ బేసిక్ (టెలుగు మీడియం) సర్టిఫికేట్ ఉండవలెను.

(సం) పి. బాలకృష్ణమూర్తి,
కార్యదర్శి,
జిల్లా పరిషత్, కృష్ణా.

ఆంధ్రా యూనివర్శిటీ:

బి. ఇ. ఫలితాలు

వాల్తేరు, మార్చి 19 : గత డిసెంబర్, జనవరి మాసాలలో జరిపిన బి. ఇ. డిగ్రీ పరీక్షకు క్రింది నంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు. :—

బి. ఇ. పార్టు I
సివిల్ ఇంజనీరింగ్

పూర్తి పరీక్షలో ఉత్తీర్ణులు :— 2 7 14 15 19 21 24 26 33 35 41 44 46 47 50 52 53 58 61 మరియు 62.

మేథమెటిక్స్‌లో :— 6 12 13 18 31 37 39 మరియు 57.

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్, థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ :— 6 12 13 18 27 57 59 60 మరియు 66.

హైడ్రాలిక్స్‌లో :— 6 8 12 13 31 54 57 59 60 63 65 68 మరియు 69.

జియాలజీ :— 6 8 12 13 18 27 31 54 57 59 63 మరియు 68.

సివిల్ ఇంజనీరింగ్ I :— 6 8 12 13 18 27 31 38 54 57 59 60 63 65 68 మరియు 69.

సివిల్ ఇంజనీరింగ్ II :— 8 13 18 27 31 54 57 59 60 63 మరియు 65

సర్వేయింగ్ I:— 6 8 12 13 18 27 31 57 మరియు 59.

స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ డిజైన్, డ్రాయింగ్ I :—6 8 12 13 18 31 57 59 60 మరియు 63.

ఎస్టిమేటింగ్, క్వాంటిటీ, సర్వేయింగ్, స్పెసిఫికేషన్స్ :— 6 8 18 27 31 54 59 60 మరియు 63.

42 43 49 మరియు 56. నంబర్లు గల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడును.

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్

పూర్తి పరీక్షలో ఉత్తీర్ణులు :— 71 73 77 78 79 83 85 92 95 107 08 10 14 15 19 21 23 26 28 29 30 32 33 34 మరియు 36.

మేథమెటిక్స్ :— 70 81 84 86 91 104 17 18 24 27 35 38 మరియు 39.

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్, థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ I : 70 75 81 84 86 90 91 93 99 104 17 18 24 27 35 38 మరియు 39.

హైడ్రాలిక్స్ :— 75 81 84 86 90 91 93 99 104 17 18 24 27 35 38 మరియు 39.

మెకానికల్ టెక్నాలజీ I :— 70 75 81 84 86 90 91 93 99 104 17 18 24 27 35 38 మరియు 39.

ఇంజనీరింగ్ ఎలెక్ట్రానిక్స్ I:— 70 81 84 90 91 99 104 17 18 24 మరియు 38.

ఎలెక్ట్రికల్ మెషినరీ I:— 70 81 84 86 90 91 93 99 100 01 03 17 24 27 35 39 మరియు 43.

మెటలర్జీ :— 70 75 81 84 86 90 91 93 99 104 17 18 24 27 35 38 మరియు 39.

ఇండస్ట్రియల్ ఎకనమిక్స్, అడ్మినిస్ట్రేషన్ :— 70 75 90 93 99 100 02 04 18 27 35 38 39 మరియు 42.

ఎలెక్ట్రికల్ డిజైన్, డ్రాయింగ్ I :— 70 75 81 84 86 90 91 93 99 104 17 18 24 27 35 38 మరియు 39.

వర్క్‌షాప్ I:— 70 75 81 84 86 90 91 93 99 104 17 18 24 27 35 38 మరియు 39.

మేథమెటిక్స్ :— 144 66 68 71 73 92 95 209 19 22 27 28 35 44 46 65 66 మరియు 71.

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్, థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ I :— 144 66 82 92 95 99 219 27 35 44 46 65 66 మరియు 71.

హైడ్రాలిక్స్ :— 144 66 92 95 209 22 28 మరియు 65.

హీట్ ఇంజన్స్ I :— 166 73 209 19 22 27 28 35 44 46 66 మరియు 71.

థియర్ ఆఫ్ మెషీన్స్ I:— 144 68 70 71 73 82 92 95 99 209 19 27 28 35 44 46 51 65 మరియు 66.

ఫ్యూయల్స్, గ్యాస్‌ప్లాంట్స్, బాయిలర్స్: 144 66 68 70 71 73 82 92 95 209 19 22 24 27 28. 35 44 46 51 65 66 మరియు 71.

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ :— 44 66 68 70 73 82 92 95 209 19 22 24 27 28 35 44 46 51 65 మరియు 66.

మెటలర్జీ :— 144 66 68 70 71 73 82 92 95 99 209 19 22 27 28 35 44 46 51 65 మరియు 66.

మెషీన్ డ్రాయింగ్, డిజైన్ I:— 144 66 68 70 71 73 82 92 95 99 209 19 22 27 28 35 44 46 51 65 మరియు 66.

వర్క్‌షాప్స్ I:— 144 66 68 70 71 73 82 92 95 99 209 19 22 27 28 35 44 46 51 65 మరియు 66.

2 26 29 31 37 54 59 62 63 మరియు 68 నంబర్లు గల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడును.

టెలికమూ నికేషన్ ఇంజనీరింగ్

పూర్తి పరీక్షలో ఉత్తీర్ణులు :— 272 75 76 81 82 83 84 89 92 94 96 మరియు 97.

మేథమెటిక్స్ :— 273 74 77 93 95 మరియు 301.

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్, థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ I :— 273 93 95 మరియు 301.

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ I :— 277 మరియు 301.

మెకానికల్ టెక్నాలజీ I:— 273 74 77 93 95 మరియు 301.

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ I:— 273 77 93 95 మరియు 301.

సైన్ కమ్యూనికేషన్స్ I(టెలిగ్రఫీ):— 273 74 77 93 మరియు 95

మెటలర్జీ :— 273 74 77 93 95 మరియు 301.

ఇండస్ట్రియల్ ఎకనామిక్స్ :— 273 74 77 95 మరియు 301.

ఎలెక్ట్రికల్ డిజైన్, డ్రాయింగ్ I:— 273 74 77 93 మరియు 65.

వర్క్‌షాప్ I:— 273 74 77 93 95 మరియు 301.

బి. ఇ. పార్టు II
సివిల్ ఇంజనీరింగ్

ప్రథమశ్రేణి (అనర్హులు) :— 312 20 29 39 40 41 44 52 54 59 68 69 మరియు 75.

ప్రథమశ్రేణి :— 315 18 21 31 38 47 48 50 55 67 76 మరియు 79.

ద్వితీయశ్రేణి :— 314 19 22 25 30 34 37 42 45 56 60 62 63 66 70 71 72 మరియు 77.

స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్, థియరీ ఆఫ్ స్ట్రక్చర్స్ II : 304 06 07 09 11 43 53 మరియు 61.

హైడ్రాలిక్స్, హైడ్రాలిక్ మెషినరీ : 304 06 07 09 43 మరియు 61.

సర్వేయింగ్ II : 307 43 మరియు 61.

ఇరిగేషన్ : 304 06 07 09 27 46 53 మరియు 61.

కాంక్రీట్ ఇంజనీరింగ్ : 304 06 09 27 43 46 53 మరియు 61.

స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ : 304 06 07 09 11 27 43 మరియు 46.

స్ట్రక్చరల్ ఇంజనీరింగ్, డిజైన్, డ్రాయింగ్ II : 304 06 07 09 11 27 43 46 మరియు 61.

డిజైన్, డ్రాయింగ్ (ఇరిగేషన్, కాంక్రీట్ ఇంజనీరింగ్); 306 07 09 11 27 43 53 మరియు 61.

ప్రాజెక్టు : 304 06 07 09 11 27 43 46 53 మరియు 61.

332 33 35 36 49 51 57 65 73 74 78 నంబర్లు గల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడును.

ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్

ప్రథమశ్రేణి(అనర్హులు): 381 82 83 88 91 92 96 99 400 3 5 7 8 10 13 23 27 32 33 35 41 42 43 45 46 మరియు 47.

ప్రథమశ్రేణి : 395 97 401 04 14 15 20 21 30 34 మరియు 36.

ద్వితీయశ్రేణి : 385 86 98 406 19 22 26 31 37 మరియు 44.

మెకానికల్ టెక్నాలజీ II : 380 84 89 93 402 11 16 25 29 మరియు 38.

హైడ్రాలిక్ మెషినరీ: 416 25 29 38 48 మరియు 49.

ఎలెక్ట్రికల్ మెషినరీ II : 380 84 89 93 402 11 16 17 25 38 మరియు 48.

ఎలెక్ట్రికల్ పవర్ I : 380 84 89 93 402 11 16 25 29 మరియు 49.

ఎలెక్ట్రికల్ పవర్ II : 380 84 93 మరియు 429.

పాలర్‌పవర్ ఇంజనీరింగ్ : 380 84 89 402 11 16 17 25 29 38 మరియు 48.

ఎలెక్ట్రికల్ మెజర్‌మెంట్స్ : 380 84 89 93 402 11 16 17 25 29 మరియు 38.

ఇంజనీరింగ్ ఎలెక్ట్రానిక్స్ II: 380 84 89 93 402 11 16 17 25 29 38 మరియు 48.

ఎలెక్ట్రికల్ డిజైన్, డ్రాయింగ్ II : 380 84 89 93 402 11 16 17 25 29 38 48 మరియు 49.

వర్క్‌షాప్స్ II : 380 84 89 93 402 11 16 17 25 29 38 48 మరియు 49.

418 28 నంబర్లు గల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడును.

మెకానికల్ ఇంజనీరింగ్

ప్రథమశ్రేణి (అనర్హులు) : 450 52 54 55 58 63 64 68 69 70 71 72 80 81 82 83 86 91 98 501 03 04 05 06 08 09 12 13 14 16 19 20 23 25 27 మరియు 28.

ప్రథమశ్రేణి : 451 59 66 74 79 85 93 500 11 22 24 మరియు 26.

ద్వితీయశ్రేణి : 515 మాత్రం.

హైడ్రాలిక్ మెషినరీ : 457 67 76 77 84 88 90 94 95 మరియు 502.

ఆటోమొబైల్ ఇంజనీరింగ్ : 457 60 61 62 67 75 76 77 84 88 90 94 95 మరియు 502.

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ II : 457 60 62 67 75 76 77 84 88 90 94 మరియు 95.

వర్క్‌షాప్ ప్రాక్టికల్, మెషీన్ టూల్స్ : 457 60 61 62 67 75 76 77 84 88 90 94 95 మరియు 502

థియరీ ఆఫ్ మెషీన్స్ : 460 61 62 76 77 84 94 95 మరియు 502.

ఇంజనీరింగ్ ఎకనమిక్స్ : 460 61 62 67 75 76 90 94 95 మరియు 502.

అప్లైడ్ ఎకనమిక్స్ : 457 60 61 62 67 76 77 84 88 90 94 95 97 502 మరియు 29.

డిజైనింగ్, డ్రాయింగ్ II : 457 61 62 67 75 77 84 90 మరియు 502.

వర్క్‌షాప్ II: 457 60 61 62 67 75 76 77 84 88 90 94 95 మరియు 502.

499 507 518 నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడును.

453 నంబరుగల విద్యార్థి పరీక్షా ఫలితము ఆపివేయ బడినది.

టెలి కమ్యూనికేషన్ ఇంజనీరింగ్

ప్రథమశ్రేణి (అనర్హులు) : 533 34 మరియు 43.

ప్రథమశ్రేణి : 538 మరియు 545.

ద్వితీయశ్రేణి : 540 మాత్రం.

హెచ్. ఎస్. మెజర్‌మెంట్స్ : 530 31 39 మరియు 42.

ఎలెక్ట్రానిక్ ఇంజనీరింగ్ II : 539 మరియు 542.

రేడియో కమ్యూనికేషన్ I : 530 31 39 మరియు 42.

రేడియో కమ్యూనికేషన్ II : 530 31 39 మరియు 42.

సైన్ కమ్యూనికేషన్ (టెలిఫోన్) : 530 మరియు 548.

కమ్యూనికేషన్ డిజైన్, డ్రాయింగ్ : 531 39 42 48 మరియు 49.

ఎలెక్ట్రికల్ టెక్నాలజీ II : 530 31 39 42 మరియు 48.

ట్రాన్స్‌మిషన్ సర్క్యూట్స్ : 530 31 39 మరియు 48.

అడ్వాన్స్డ్ ఎలెక్ట్రానిక్స్ : 530 31 39 మరియు 42.

వర్క్‌షాప్స్ II : 530 31 39 మరియు 42.

టెలి కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ పరీక్షకు కూర్చున్న మెకానికల్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ ఒక్కరు పరీక్షలో తప్పారు.



పశ్చిమజర్మనీ శిక్షణనౌక "గ్రాఫ్‌స్టీ" అగ్నేయ ఆసియాలో పర్యటిస్తూ మద్రాసు చేరింది. 2000 టన్నుల వాహక శక్తిగల ఈ నౌక తన జత నౌక "హెన్సర్"వలెనే 91 మీటర్ల పొడవు వుంది. 18 నాట్ల వేగంతో నడుస్తుంది. దీనిలో మొత్తం 240 మంది వుంటారు. అందులో 65 మంది నౌకా విద్యార్థులు. (యు. పి. ఎస్.)

క్రీడారంగం

రాజస్థాన్‌తో రంజీ ఫైనల్:

టాస్ గెలుచుకొని బొంబాయి బ్యాటింగ్

బొంబాయి, మార్చి 20 : నేడిక్కడ బ్రాబర్న్ స్టేడియమ్‌లో మైదాన పిచ్‌పై రంజీ ట్రాఫీ జాతీయ క్రికెట్ ఛాంపియన్‌షిప్ ఫైనలుపోటీ ప్రారంభమైంది. 'టాస్'ను రాజస్థాన్ గెలుచుకొని బొంబాయిని బ్యాటింగ్‌కు పంపింది.

ఐదురోజులపాటు జరుగుతుంది.

సెమిఫైనల్సులో గెలవ ఆటగాళ్ళనే ఫైనలు పోటీకి తీసుకొన్నారు.

విరుదు బొంబాయి జాతీయ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకొన్నది.

రెండుజట్టుల ఆటగాళ్ల పేర్లివి:

బొంబాయి: ఎస్. జి. అధికారి ఎస్. ఎస్. టాంబ్రాణి (వికెట్ కీపర్), డి. ఎస్. వర్దేకాయి ఆర్. నద్కర్ణి (కెప్టెన్), ఏ. ఎల్. వాడేకర్ హెచ్. ఆర్. ఆర్ మోతీవాలా, ఎస్. జి. దివాద్కర్, వి. ఐ. మన్‌కడ్, ఆర్. బి. దేశాయ్ ఏ. పి. వార్డే, పి. గుప్తే.

సహాయ ఆటగాడు: వి. కె. పరంజ్‌పే.

రాజస్థాన్: రాజ్‌సింగ్ (కెప్టెన్), ఆర్. త్రివేది (వికెట్ కీపర్), ఎ. ఎల్. మంజేకర్ కృష్ణ కుంగ్వా, సూర్య విర్‌సింగ్, ఎస్. ఏ. దురాని, హనుమంత్‌సింగ్, పి. జి. జోషి, జి. ఆర్. సుందరం, రాజ ఎన్‌ద్యూంగ్, కె. గట్టాపి.

సహాయ ఆటగాడు ఎస్. కె. జిల్వా.

బొంబాయిజట్టులో అధికారి, టాంబ్రాణి బ్యాటింగ్ ప్రారంభించారు. మీడియమ్ పేస్ బౌలర్‌లు సుందరం, కె. గట్టాపి బౌలింగ్ చేస్తున్నారు.

లంచ్‌వేళకు బొంబాయి ఒకవికెట్ నష్టానికి 108 పరుగులు గావించింది.

అధికారి 53 పరుగులుచేసి బౌల్‌అయినారు టాంబ్రాణి 47 పరుగులుచేసి బౌల్‌కాలేడు.

జాతీయ హాకీఫైనలు "డ్రా"గా సమాప్తి

న్యూఢిల్లీ, మార్చి 19: నేడిక్కడ జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో నిరుటి విజేతలు రైల్వేస్, నిరుటి రన్నర్స్ అప్ సర్వీసెస్ సమఉజ్జీలు అయినారు. రెండు జట్లు వెలికి గోలుచేసినవి.

విరామ సమయానికి 0-1 గోలులో వెనుకపడివున్న రైల్వేస్, విరామానంతరం 27 వ నిమిషంలో పెనాల్టీద్వారా గోలుకొట్టి సమమైనది.

సర్వీసెస్ గోల్‌కీపర్ లక్ష్మణ్ మిక్కిరి ప్రతిభావంతంగా ఆడినారు.

స్త్రీల రెండవటెస్ట్ పోటీ "డ్రా"

లక్నో, మార్చి 19: భారత్ - జపాన్ స్త్రీల హాకీ రెండవటెస్ట్ క్రికెట్‌పోటీ 'డ్రా' అయినది, ఎటూ గోలుకాలేదు. భారత యువతులు గోలుకొట్టే అవకాశాలు పెక్కింటిని జారవిడుచుకొన్నారు.

భారత్‌కు ఒలింపిక్ ఫైటిల్ తథ్యం
ధ్యాన్‌చంద్ ఆశాభావం

న్యూఢిల్లీ, మార్చి 30: రేపు టోకియోలో ప్రపంచ ఒలింపిక్ హాకీ ఛాంపియన్‌షిప్‌ను భారత్ తిరిగి సాధించడం తథ్యమని హాకీ "విజార్డ్" ధ్యాన్‌చంద్ ఒక గోష్ఠిలో పేర్కొన్నారు.

పాకిస్తాన్ (ఖన్నటి ఛాంపియనులు), జర్మనీ, హాలెండు, న్యూజిలాండు భారత్ ప్రధాన పోటీదారులు అయిన నాక్కితెప్పారు.

బంతితో పరుగు పెడడంలో వారిలో నేర్పరి తనంలేదని చెప్పారు. స్టిక్‌ను వెనుకకు తిప్పి మెరిపెట్టడంలో వారికియుక్తి శక్తి లేదన్నారు.

శ్రీ ధ్యాన్‌చంద్ వయస్సు 60 సంవత్సరాలు. ఏడుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు. వీరిలో ఒకరిద్దరుమనటుకు హాకీలో కొంత ప్రావీణ్యంగడిస్తున్నారు.

శ్రీ ధ్యాన్‌చంద్ కూడబెట్టిన 18 వేల రూపాయలు ఇంకా పాకిస్తాన్‌లోనే పైన్య సహకార పొదుపు సమితిలో వున్నాయి. ఇంకా చేతికి రాలేదు.

శ్రీ అనంతశయనం

మద్రాసు, మార్చి 20: బీహారుగవర్నరు శ్రీ అనంతశయనం అయ్యంగార్ నేటిఉదయం చిత్తూరునుంచి ఇక్కడికి వచ్చారు. ఈ రాత్రి పాట్నాకు బయలుదేరి వెళ్ళుతున్నారు.

రాజధాని వార్తలు

బాలికలను వేధించేవారిపై కఠిన చర్యలు

హైదరాబాద్, మార్చి 18 : స్త్రీలను, బాలికలనువేధించే దురలవాటును నిర్మూలించడానికి ప్రభుత్వము తీసుకునే చర్యలను గూర్చి 1964 జనవరి 30 వ తేదీన జారీచేసిన ప్రెస్ కమ్యూనిక్‌లో ప్రభుత్వం ప్రకటించింది. నిందితుడు ప్రభుత్వోద్యోగి అయితే అతన్ని ఉద్యోగం నుంచి తీసివేయడము జరుగుతుంది. నిందితుడు విద్యాధికుడయిన ఉద్యోగి లేక నిరుద్యోగి అయిన అతని పేరును ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషనుకు పంపి ప్రభుత్వ సర్వీసు నుంచి అతనిని డిబార్ చేయాలని కోరడం జరుగుతుంది.

ప్రయివేటు వ్యాపార సంస్థలలోనూ పరిశ్రమలలోనూ అటువంటి నిందితులను ఉద్యోగం నుంచి తీసివేయడం కానీ, ఉద్యోగం ఇవ్వకపోవడం కానీ చేయాలని ఆంధ్ర ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారిని కోరడం జరిగింది. ఈ అసభ్యతను నిర్మూలించడంలో ప్రభుత్వంతో పూర్తిగా సహకరిస్తామని ఆ సంస్థ తమ సంసిద్ధతను తెలియజేసింది. తదనుగుణంగా కార్మిక, మేనేజిమెంటు కమిటీలతోనూ, కార్యనిర్వాహక కమిటీలతోనూ సంప్రదించి ప్రభుత్వం నూతనంగా మార్గాలలో అనుసరించిన చర్యలను ఈ ఛాంబర్ అవలంబిస్తుంది. పై తెల్పిన నేరానికి శిక్షించబడిన వ్యక్తులు ఉద్యోగ వివరాలను యజమానుల పేర్లను మధ్య మధ్య ఛాంబరుకు తెలియజేయడం జరుగుతుంది.

స్త్రీలను, బాలికలను వేధించే చెడు అలవాటును నిర్మూలించడంలో ఆంధ్ర ప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్సువారు అందజేసే సహకారానికి ప్రభుత్వం హర్షాన్ని వ్యక్తం చేస్తున్నది.

అబ్దుల్ సలాం మృతికి శాసనసభ సంతాపము

హైదరాబాదు, మార్చి 18: ఆంధ్రప్రదేశ్ శాసన సభ నేడు మద్రాస్ అసెంబ్లీ మాజీ సభ్యులు, 35 సంవత్సరాలు నెల్లూరు పుర పాలక సంఘం సభ్యులుగా ఉండిన శ్రీ అబ్దుల్ సలాం మృతికి సంతాపము తెలిపి కీర్తిశేషుని పట్ల గౌరవ సూచకముగా ఒక నిమిషము మౌనము పాటించారు. సభవారి సానుభూతి తెలుపుతూ ఉన్న తీర్మానమును ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. సభాపతి, సభిపక్ష నాయకులు తీర్మానములో పెల్లడించిన భావాలతో ఏకీభవిస్తూ మాట్లాడారు.

హైదరాబాదు, మార్చి 18 : ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఉదయం రాజభవన్‌లో గవర్నరు, జనరల్ శ్రీ ఎస్. యం. శ్రీ నాగేష్‌ను కలుసుకున్నారు. సాయంత్రం గవర్నరు, నైజాంను చూచి వచ్చారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు : ఉ: 7; మ: 1.50; సా: 7; ఆంగ్లంలో వార్తలు : ఉ: 8; మ: 1.30; సా: 6; రా: 9.]

ఆదివారం, మార్చి 22

హైదరాబాద్ (ఎ)
(405.4 మీటర్లు)

ఉ. 6-30 సుప్రభాతం 6-45 (విజయవాడనుండి రిలే) 7-30 (విజయవాడనుండి రిలే) 7-45 బిస్మిల్లాఖాన్: షహనాయ్ 8-15 లలిత సంగీతం 8-30 రంగారావ్ కాదంబరి 8-45 పిల్లలకు పాటలు 9-00 బర్మీంగేలియా.

మ. 12-30 చిత్రలహరి 1-00 రంగధర్మి 2-00 ప్రాదేశిక మరాఠీ సంగీత 2-20 బాలవిహారం 3-00 నిరీక్షణ:నాటిక.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 నగరవాణి 7-15 స్వీయకవిత (ఉర్దూ) 7-30 (విజయవాడనుండి రిలే) 7-45 చిత్రసీమ 8-15 (గుంటూరునుండి) 8-30 కె. జి. గిండే 8-45 ప్రవచనం(ఉర్దూ) 8-55 ఢిల్లీనుండి రిలే 9-30 (ఢిల్లీనుండి రిలే) 9-45 బి రిలే 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (బి)

కడప
(252.1 మీటర్లు)
విశాఖపట్నం
(322.6 మీటర్లు)

సా. 6-00 నుండి రా. 9-30 వరకు

(89.42 మీటర్లు)

ఉ॥ 6-30 ఎ రిలే 7-45 ప్రసార సమాప్తి.

(49.02 మీటర్లు)

8-00 ఎ రిలే 8-30 వి. అంకయ్య 9-30 ప్రసార సమాప్తి.

(42.02 మీటర్లు)

మ॥ 12-30 ఎ రిలే 2-10 టి. ఎస్. రాజరత్నం పిల్లలు: నాదస్వరం 2-20 ఎ రిలే

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ రిలే 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ రిలే 8-30 సంగీత రూపకమునుండి పాటలు 8-55 ఎ రిలే 9-25 విరామ సంగీతం 9-30 ఎ రిలే 9-45 సంగీతామృతం 10-30 ఎ రిలే 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 భక్తిరంజని 7-15 సంగీతకిటకి 7-30 అమరవాణి 7-45 త్యాగరాజకృతి సమాప్తాయం 8-15 ప్రాంజలి 8-30 పాల పిల్లి.

మ॥ 12-30 కె. కృష్ణమాచార్యులు: వయోలిన్ 1-00 (హైదరాబాద్‌నుండి రిలే) 3-00 నిరీక్షణ: నాటిక.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాంస్కృతిక సదస్సుల సమీక్ష 7-45 మిట్టపొడ్డి నృత్యవతి 8-30 ఫిల్మ్ సంగీతం 8-55 ఢిల్లీ నుండి 9-45 లలిత సంగీతం: వి. నర్తకి 10-00 కె. కృష్ణమాచార్యులు: వయోలిన్ 10-35 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)
(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 7-00 ఆలిండియా వాక్కు 7-30 చిత్రగానం 8-15 ఎస్. కల్యాణరామన్.

మ॥ 12-30 కీర్తనమాల 1-00 హిందూస్థానీ సంగీతం 1-30 గానమంజరి 1-50 గీతమంజరి 2-10 దేశభక్తి పాటలు 2-25 టి. ఆర్.అంబుజలక్ష్మి 3-00 నాటిక (తమిళం).

సా॥ 5-30 కె. సుబ్రహ్మణ్యం: వీణ 6-05 ప్రాంతీయ కొయిరగర్ 6-20 గ్రామస్థులకు (తమిళము) 7-30 కె.సుబ్రహ్మణ్యం: వీణ 8-00 పూనమాలి ఎస్. రామమూర్తి 8-30 ఢిల్లీ రిలే 9-00 పూనమాలి ఎస్. రామమూర్తి 9-30 రూపకం (తమిళం) 9 45 సంగీతామృతం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)
(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 రిలే 7-15 సంగీతమంజరి 7-30 కె. ఆర్. గణపతి : వీణపై 8-15 ఎ రిలే.

(211.3, 41.90 మీ.)

మ. 10-45 అటవిడుపు 11-30 తులాయాత్ర ఓదంబకార్యక్రమం 12-00 కన్నడ కదంబకార్యక్రమము 12-30 (తిరుచ్చినుండి రిలే) 1-00 వాద్యగోష్ఠి 1-40 గీతమంజరి 2-00 మధురగీతం 2-10 పాపామలర్ పిల్లలకు 3-00 తిరుచ్చిరిలే.

(211.3, 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ రిలే 6-20 వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6-35 శోభనకోవిల పాటలు 7-15 క్విజ్‌టైమ్, వీణ 7-30 తిరుచ్చిరిలే 7-45 సంతోష్ శబ్దచిత్రం (తమిళం) 8-55 ఢిల్లీ రిలే 9-45 పాశ్చాత్యసంగీతం 10-35

భారత దేశానికి బ్రిటన్ ఋణాలు

ఒప్పందాలపై సంతకాలు

న్యూఢిల్లీ, మార్చి 17: భారత దేశానికి రు. 16 కోట్ల 70 లక్షలు అప్పుగా ఇచ్చే వేర్వేరు వప్పందాలపై బ్రిటన్, భారత, ప్రభుత్వాల ప్రతినిధులు నేడిక్కడ సంతకాలు చేశారు. తృతీయ ప్రణాళిక ఆర్థికాభివృద్ధికి సంబంధించిన విదేశీ ద్రవ్యం ఖర్చుల నిమిత్తం 1963—64 సంవత్సరానికి ఈ ఋణాలు బ్రిటన్ ఇస్తున్నది. ఈ విధంగా ఇవ్వగలనని నిరుడు జూలైలో భారత ఋణదాతల సమావేశంలో వాగ్దానం చేసివున్నది.

పెట్టుబడి వస్తువులు, పరిశ్రమల విడిభాగాలు, బ్రిటన్‌నుంచి కొనుక్కునేందుకు ఈ సొమ్ములో 50 లక్షల స్టెర్లింగులు కేటాయించబడినవి. మరో 50 లక్షలు స్టెర్లింగుల్ల వస్తుతం బ్రిటన్ చేస్తున్న ఎగుమతులకు చెల్లింపు క్రింద ఇవ్వాల్సి వుంటుంది. మూడవ వప్పందంలో 25 లక్షల స్టెర్లింగులు భోపాల్ కర్మాగారానికి సామగ్రి, విడిభాగాలు, కొనుక్కునే నిమిత్తం ప్రత్యేకించబడినవి.

రాయిఘర్ మిల్లు ప్రాంతంలో అల్లర్లు

అల్పసంఖ్యాకవర్గ సభ్యుల మృతి

భోపాల్, మార్చి 19: రాయిఘర్‌లో జాబ్‌మిల్లు ప్రాంతంలో ఉదయం అల్లరులు జరిగినమీదట సంఘర్షణలు సంభవించగా ఏడుగురు మరణించారు. చాలామంది గాయపడ్డారు.

జాబ్‌మిల్లు ప్రాంతంలో మొదట కత్తిపోట్లు జరిగినవని, తదుపరి ఇతర పేటలకు కూడా సంఘర్షణలు విస్తరించినవని తెలుస్తున్నది.

తెల్లవారుజాము ఐదుగంటలకు, అల్పసంఖ్యాకవర్గానికి చెందిన ఒకరి ఇంటిని ఒక మిన్నగుంపు ముట్టడించింది. పోలీసులు వెళ్లి సంపదను కాపాడగల్గారు. అయితే అటు మీమ్మట కొన్ని దహనకర్యలు జరిగినవి.

ఈరాత్రి మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఒక ప్రకటనచేస్తూ పాత్రాలుగా మతకలహాలు ప్రారంభమైనందున అల్పసంఖ్యాకవర్గానికి చెందిన ఏడుగురు ప్రాణాలు కోల్పోయారని తెల్పింది.

పరిస్థితి అదుపులోకివచ్చింది. కర్ఫ్యూ ఉత్తర్వు, 144 వ సెక్షన్ జారీచేయబడినవి.

అల్లరులు జరిగిన ప్రాంతాలనుంచి మరణిత్వదేశాలకు అల్పసంఖ్యాకవర్గాలవారిని తరలించారు.

జెమ్షెడ్‌పూర్‌లో అల్లరులు

జెంషెడ్పూర్, మార్చి 19: జెంషెడ్పూర్‌లో నేటి మధ్యాహ్నం సిమ్మట కొన్ని ఉన్మత్తత్వాలు జరుగగా పోలీసులు ఆరు గురిని అరెస్టుచేశారు.

దాదాపు 400 మందికల గుంపులోకొందరు రోడ్డువక్క దుకాణాలను తగులబెట్టయత్నించారని పోలీసులు తెలియజేశారు. పోలీసులు వెళ్లజూచివచ్చి గుంపును చెదరగొట్టారు. అయితే కొందరు పోలీసులపైనే దౌర్జన్యాలకు దిగారు. ఒక సబ్‌ఇన్‌స్పెక్టర్‌తో సహా ముగ్గురు గాయపడ్డారు.

అటుపిమ్మట బర్మా మైన్స్ బజార్ ప్రాంతంలో దాదాపు 50 మంది దుకాణాలకు నిప్పుపెట్టారు. పోలీసులువచ్చి పరిస్థితిని అదుపులోపెట్టారు. ఆరుగురిని అరెస్టుచేశారు.

పట్టణమంతటా రాత్రికి పరిస్థితి అదుపులోకివచ్చింది.

విదేశాలకు భారత వ్యవసాయ పరికరాలు

న్యూఢిల్లీ, మార్చి 18: అమెరికా కపోయ సంస్థ ఇచ్చిన కాంట్రాక్టు సమరించి భారత ప్రభుత్వ వ్యాపార సంస్థ మలగానికి రు. 87723 లు విలువ గల వ్యవసాయ పరికరాలను ఎగుమతి చేసింది.

బ్రిటిష్ ప్రభుత్వంనుంచి 16 కోట్ల 70 లక్షలు అప్పు పొందడానికి సంబంధించిన బ్రిటన్-భారత్ ఆర్థిక ఒడంబడికమీద ఢిల్లీలో ఈ నెల 17 వ తేదీన ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ పి. గోవిందన్‌నాయర్, బ్రిటిష్ హైకమిషనర్ సర్ పాల్‌గోర్-బూత్ సంతకాలు చేశారు.

దుకాణాల జాతీయంవల్ల బర్మా భారతీయులకు దెబ్బ

ఆస్థులు ప్రభుత్వం ఫరం: అప్పులకు బాధ్యతలేదు: ప్రభుత్వం చర్య

రంగూన్, మార్చి 19: నగరంలో వున్న స్వంత టోకు దుకాణాలు గిడ్డంగులు, స్టోర్సు దుకాణాల బోర్డుల వంద్దలు అన్నిటి జాతీయం చేస్తూ విప్లవ ప్రభుత్వం నేడు ఉత్తర్వుచేసింది. విదేశీ వ్యవదేశీ, పెట్టుబడి దారులు వారి "బంట్లు" కలసి ప్రభుత్వ దుకాణాలనుంచి నిత్యావసర వస్తువులనుతా కొనేసి, దాచి బ్లాక్ మార్కెట్‌చేసే ప్రయత్నంలో వున్నందున ఇలా విధిగా చేయవలసి వచ్చినట్లు ప్రభుత్వ ప్రకటన తెలిపింది. రేజర్‌బ్లేడ్లు, టాయిలెట్ వస్తువులు, విదేశీ మందులు, వస్త్రాలు, వంట సరుకులకు కొరత ఏర్పడిందని, ఇవి ప్రభుత్వ దుకాణాలలో మాయమై స్వంతదుకాణాలలో విపరీతమయిన ధరలకు దొరకసాగాయని వివరించింది.

ఈ ఉత్తర్వు చెడిపోగల ఆహార పదార్థాలు ఏనామిల్ సామగ్రి, స్టేషనరీ, వస్త్రాలు, తయారయిన సరుకుల కార్ల—యంత్రాల విడిభాగాల, వ్యాపారంచేసే ప్రయివేటు సంస్థలన్నిటికీ వర్తిస్తుంది. ఫలహారశాలలు, రెస్టారెంట్లు, మాత్రం మినహాయించబడినవి. టిమ్మలలో ప్యాక్‌చేసే బిస్కట్లను తయారు చేసే ఫ్యాక్టరీలను, వస్త్రాల మిల్లులను, కూడా ప్రభుత్వం ఈ ఉత్తర్వు ద్వారా వశం చేసుకున్నది. యజమానులకు పరిహారం చెల్లించబడుతుంది, స్వాధీనం చేసుకోవడం సాఫీగాజరిగిపోయింది. ఎక్కడగొడవా ఆందోళనా కనుపించలేదు. రొక్కం, విల్వసరుకు వద్దులు అన్నీ అధికారుల పరం చేయవలసింగా ఆదేశించింది.

ఉత్తర్వు జారీకాగానే సైనికులు దుకాణాల ముందు నిలబడి ప్రజలకు సరుకు అమ్మించారు. సైనికులు, అధికారులు నేడు పగలల్లా దుకాణాలలోని సరుకును తనిఖీచేసి వద్దులు వగైరా లెక్కచూశారు. బ్యాంకు, దుకాణ, భాతాలను మూసివేసుకుని, రొక్కం తమతో పట్టుకు వెళ్లవచ్చునని సాయంత్రానికి ఆదేశిల్చారు.

జాతీయం చేయబడిన వంద్దల అమ్ముల, అనగా భవనాలు, పొర్నిచరు, వరికరాలు, గిడ్డంగులు, విక్రయడిపోలు, వద్దలాలు, అన్నీ వెంటనే ప్రభుత్వ వాస్తిగా మారిపోయాయి. అయితే ఆ వంద్దల అప్పులు మాత్రం ప్రభుత్వం తీర్చదు. ఆ బాధ్యతలేదు. టోకు వ్యాపారం చేసే సహకార సంఘాలు కూడా ఈ ఉత్తర్వు క్రిందకు వచ్చాయి.

చైనా వారు, భారతీయులు ఈ ఉత్తర్వు వల్ల ఎక్కువగా దెబ్బతిన్నారు. వ్యాపారం చాలా భాగం వీరి చేతుల్లోనే వున్నది.

దేశంలో సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ స్థాపన ప్రయత్నాలకు అడ్డుతగిలే వారిని శిక్షించడానికి ప్రభుత్వం గతవారమే ఒక శాసనం ప్రకటించింది, దీని సమరించి కనిన శిక్ష సదేండ్ల జైలు, పెద్దశిక్ష మరణశిక్ష.

పార్లమెంటు భవనంలో సభ్యులకు ఆశ్రయం

లోక్‌సభ సభాపతి తీర్పు

న్యూఢిల్లీ, మార్చి 18: పార్లమెంట్. సమావేశం కొనసాగని తరుణంలో, పార్లమెంటరీ విధులతో నిమిత్తం లేని పనిచేస్తున్న ఒక సభ్యుడు పార్లమెంటు భవనంలో ఎంత కాలం ఉండవచ్చునో నిర్ణయించేహక్కు తమకు కలదని లోక్‌సభ సభాపతి వర్దార్ హుకుంసింగ్ నేడు తీర్పు చెప్పారు.

పోషలిస్టు సభ్యుడు శ్రీ మణిరావ్ బగ్రీ పార్లమెంటు భవనంలో ప్రవేశించకుండా లోక్‌సభ కావలాఉద్యోగి ఒకరు నిరోధించటంపై వచ్చిన హక్కుల తీర్మానం మీద మాట్లాడుతూ సభాపతి ఈ తీర్పు యిచ్చారు. ఆ సమయంలో పార్లమెంటు సెంట్రల్ హాలులో కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీసమావేశం జరుగుతున్నదని హక్కుల తీర్మానం పేర్కొన్నది.

శ్రీ బగ్రీ సాయంత్రం 7గంటల తరువాత పార్లమెంటు భవనంలోకి వచ్చే వీలులేదని తాము ఉత్తర్వు చేసినందువల్ల, ఇక్కడ హక్కుల ప్రసక్తే లేదని సభాపతి అన్నారు.

పార్లమెంటు భవనం ఏదుట ప్రదర్శనలు నిషేధిస్తూ జారీ అయిన ఉత్తర్వులను అతిక్రమించి, ఒక ప్రదర్శన నిర్వహించి నందుకుగాను తమనుఅరెస్టు చేయమన్నారంటూ వార్తలు వెలువడిన దరిమిలా శ్రీ బగ్రీ పార్లమెంటు ఆవరణలోనే ఉంటున్నారు.

ఈ సందర్భంలో సభ్యులు రక్షకాల మాటలు చేశారు.

ఇంజనీరింగ్ సిబ్బంది

అఖిలభారత సర్వీస్ ఏర్పాటుకు నిర్ణయం

త్రివేండ్రం, మార్చి 19: ఇంజనీర్లకు సంబంధించి అఖిల భారత సర్వీసును ఏర్పాటు చేయడానికి భారత ప్రభుత్వం నిశ్చయించిందని, ఇప్పుడు అందుకు సంబంధించిన వివరాలు తయారు చేయబడుతున్నాయని కేరళ శాసన సభలో రాష్ట్ర పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ పి.సి.ఎం. కోయా తెలియజేశారు.

ఇటువంటి సర్వీసు ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించాయని గూడా ఆయన చెప్పారు.

మైసూరు శాసనసభనుండి ప్రతిపక్షుల నిష్క్రమణ

బెంగుళూరు, మార్చి 19: కాంగ్రెసువాది మాజీమంత్రి అయిన శ్రీ మంజప్పపై తీవ్ర ఆరోపణలు గల, చేత వ్రాసుకొచ్చిన ప్రకటనను మలాళ కాంగ్రెసు సభ్యుడు శ్రీ తింగిగౌడ సభలో చదివినందుకు నిరసనగా శాసన సభనుండి నిన్న ప్రతిపక్షసభ్యులు నిష్క్రమించారు.

సభాపతికి యిచ్చిన ప్రకటన ప్రతిలో కొట్టివేసిన భాగా ఉన్నవట. (స్వ. వి)

సంక్షేమ బాలుర హాస్టల్

అనంతపురం, మార్చి 19: ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలుర హాస్టలుకు శ్రీ ఎ. సాయిబాబా (కడప) ఒక రేడియో పెట్టును విరాళంగా ఇచ్చారు. దనికి ఉగాదినాడు జిల్లా పరిషత్తు చెయిర్మన్ శ్రీ జె. సి. నాగిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. వార్డెన్ శ్రీ జయరామిరెడ్డి వందన సమర్పణ చేశారు. (స్వ. వి)

పంజాబ్ విధాన్‌సభ సభాపతి రాజీనామా

విశ్వాసంగోల్పోయాకపదవి అనవసరమని ప్రకటన

చండీగఢ్, మార్చి 18: పంజాబ్ విధాన్‌సభ సభాపతి పదవికి తాము రాజీనామా ఇచ్చినట్లు శ్రీ ప్రబోధచంద్ర నేడు ప్రకటించారు. 1962 ఫిబ్రవరిలో ఈ పదవికి ఈయన ఎన్నికయారు.

ఈ నిర్ణయం రాజకీయాలలో నైతిక విలువలపట్ల వాకుగల విశ్వాసానికి అనుగుణంగా చేసినట్టే దే. ఒక బాధ్యతాయుత, విశ్వాసపాత్రమయిన పదవి వప్పగించ బడినప్పుడు, ఆ పదవిని అనవలి వారికి సంతృప్తికరంగాను, నమ్మకంగాను, నిర్వహించ లేకపోతే వెంటనే తప్పుకోవడం భావ్యమని నా భావం." అని శ్రీ ప్రబోధ చంద్ర వివరించారు.

ప్రకటన జరిగాక తమస్థానం నుంచి దిగి వచ్చారు. ఉపసభాపతి శ్రీమతి షన్నూదేవి ఆ సానంలో ఆసీనులైనారు. ప్రతిపక్ష సభ్యుల పార్శ్వధ్వనులమధ్య సార్జెంటు వెంటరాగా, శ్రీ ప్రబోధ చంద్ర సభనుంచి వెళ్లిపోయారు.

తరువాత 55వ. సేవు సభా కార్యక్రమం గంద్రగోళం మధ్య నిలిచి పోయింది. రాజీనామా గురించి ప్రస్తావించనివ్వ వలసిందిగా ప్రతిపక్షసభ్యులు పోటీలు పడ్డారు. తాము మానసికంగా ఎంతో ఆందోళన చెందామని, తమ భావాలను వ్యక్తం చేయనివ్వాలని అర్థించారు.

శ్రీమతి షన్నూదేవి ఆరగంటసేపు సభను వాయిదా చేశారు. గొలమరీ ఎక్కువకాగా, ముఖ్యమంత్రి శ్రీ కైరాన్, ప్రాగ్రెసివ్ ఇండిపెండెంట్‌వర్గం నాయకుడు దేవీలాల్‌ను సభనుంచి వెళ్లగొట్ట దానికి వీలుగా తీర్మాన ప్రతిపాదనకు అనుమతి కోరారు. ఆయన మాట్లాడడం పూర్తిగాక మునుపే సభను వాయిదా వేయడం జరిగింది.

ఋణ నివారణకు 46 వేల టన్నుల ఆహారధాన్యాలు

వాషింగ్టన్, మార్చి 19: రాజస్థాన్ మొదలగు చోట్ల క్షామ నివారణకుగాను 46 వేల టన్నుల ఆహారధాన్యాలు సరఫరా చేయడానికి అమెరికా అంతర్జాతీయ సహాయ సంస్థ నిర్ణయించుకుంది.

ఢాక్కాలోని భారత్ హైకమిషన్ ఉద్యోగుల అవస్థలు

తూర్పు పాకిస్తాన్‌లో పరిస్థితిదృష్ట్యా ప్రాణభయం: శరణార్థుల స్థితిగతులు

కలకత్తా, మార్చి 19: ఢాక్కాలో భారత హైకమిషన్ క్రింద పనిచేస్తున్న భారత లెయజాన్ ఆఫీసర్లు తమ భద్రతకు సంబంధించి తీవ్రమైన భయోత్పాతాలను అభివ్యక్తం చేసినట్లు తెలియవస్తున్నది.

పాకిస్తాన్‌ప్రభుత్వం వారిలో కొందరికి కావుదలగా నిరాయుధులైన కాన్ స్టేబుల్ సబార్డినాన్ని ఇచ్చింది, అయితే అక్కడ ఇప్పుడు ప్రబలితం అవుతున్న ఉద్రిక్తపరిస్థితిలో ఈ కావుదల చాలదని వారు భావిస్తున్నారని గూడా తెలిసింది.

ఈ ఆఫీసర్లలో ఒక ఆఫీసరు విసావత్రానికి గత డిశంబరులోనే కాందేశం వచ్చిందని, అంతకుముందే ఆయన విసావసరుద్ధరణకు పెట్టుకున్న దరఖాస్తును ఇంతవరకు పాకిస్తాన్ అధికారులు మంజూరుచేయలేదని తెలుస్తున్నది. ఇంకో ఉద్యోగిగూడా ఇట్లాగే విస్తావిస్తరణకు దరఖాస్తుపెట్టుకున్నారు గాని, అది మంజూరు కాగల లక్షణం కన్పించడంలేదు.

తూర్పుపాకిస్తాన్‌లో పరిస్థితి ఇంకా అల్లకల్లోలంగానేవుంది. కొన్ని పోలీసుశాఖా ప్రాంతాలలో, ముఖ్యంగా ఖుల్నా, జెస్సోర్ ప్రాంతాలలో—తిరిగి అల్లర్లు ప్రారంభం అయినాయని, ఇవి ఈ అనంతరం మొదలైనాయని తెలియవస్తున్నది.

ఫిబ్రవరి 3 వారంవాటికి దాదాపు 19 వేల మంది శరణార్థులు భారత్‌లో ప్రవేశించారు. ఈ శరణార్థుల ఆగమనం ఇంకా అధికం కాగలదనుకుంటున్నారు.

ఢాక్కాలో పలువత్రాలమ దారీచేయడాన్నిబట్టి ఇట్లా అంచనావేయబడుతున్నది.

ఫిబ్రవరి 21 వరకుతూర్పుపాకిస్తాన్ నుంచి భారత్‌లో ప్రవేశించిన 19 వేల మందిలోను 40—45 శాతందాకా శరణార్థులు వ్యవసాయ వర్గానికి చెందినవారు. దండకారణ్యానికి పోవ దానికి బదులు వీరు పశ్చిమ బెంగాల్‌లో బంధువులతో, స్నేహితులతో గడుపుతున్నారు.

గత సంవత్సరంలో 138 సరిహద్దు సంఘటనలు

గత సంవత్సరంలో పశ్చిమ బెంగాలు, తూర్పు పాకిస్తాన్ సరిహద్దులలో 138 సంఘటనలు జరిగాయని, వీటిలో 15 మంది పాకిస్తానీలు, ఇద్దరు భారతీయులు మరణించారని ముఖ్యమంత్రి శ్రీ సేన్ రాష్ట్ర శాసనసభకు తెలియజేశారు.

అంతేగాక ఈ సంఘటనలలో 37 మంది భారతీయులు అపహృతులైనారని, 1222 పశువులను పాకిస్తానీలు తోలుకుపోయారని గూడా ఆయన చెప్పారు.

18 మంది పాకిస్తానీలను ఈ కాలంలో పోలీసులు అరెస్టు చేశారు.

క్రైస్తవ శరణార్థి కథనం

బిలాస్‌పూర్, మార్చి 19: అల్పసంఖ్యాక వర్గంవారిపై దాడుల మూలంగను, అల్పసంఖ్యాక వర్గంవారిని బలవంతంగా మతాంతరులను చేస్తున్నందువల్ల తాము తూర్పు పాకిస్తాన్ వదిలి రావలసివచ్చిందని ఒక క్రైస్తవ కాందిశీకుడు నేడు పత్రికా విలేకరులకు తెలియజేశారు.

తూర్పు బెంగాల్ సరిహద్దు ప్రాంతాల పాడుగునా ఈ ఘోరం జరుగుతున్నదని ఆయన చెప్పారు.

తూర్పు పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాలలో అల్పసంఖ్యాకులపట్ల అచరింపబడుతున్న ఘోరాలు చెప్పనలవికాదని, అవి అమానుషంగా వున్నాయని. వీటినిగూర్చి పశ్చిమ రాజ్యాలు తమ ప్రతినిధులను పంపి పరిశీలన చేయించాలని మరో క్రైస్తవ కాందిశీకుడు తెలియజేశారు.

రోజుకు 400 కుటుంబాలు

గౌహతి, మార్చి 19: తూర్పుపాకిస్తాన్ నుంచి ఎట్లా లేదన్నా రోజుకు నాలుగు—ఐదు వందల కుటుంబాల చొప్పున సరిహద్దులను దాటి అస్సాంలోని గారోహిల్స్ ప్రాంతంలో ప్రవేశిస్తున్నట్లు భారతదేశంలోని వాటికన్ ప్రతినిధి రివరెండ్ జేమ్స్ వాక్స్ తెలియజేస్తున్నారు.

గారో కొండల ప్రాంతంలో పర్యటించిన రివరెండ్ వాక్స్ ఇవ్వాళ్లే ఇచ్చటకు వచ్చారు. ఇచ్చటనుండి కలకత్తామీదుగా ఢిల్లీకి బయలుదేరారు. ఢిల్లీ చేరుకున్న అనంతరం తాను తన కాందిశీకుల స్థితిగతులను గురించి పోప్‌కు సవివరమైన వివేదికను పంపిస్తానని చెప్పారు.

"ఈ కాందిశీకులలో చాలామంది శేధలిక్కులు. వారిపై పాకిస్తానీలు ఘోర అత్యాచారాలు జరిపారు" అన్నారు.

ఇప్పుడు వీరందరికీ పునరావాసం కల్పించడం తలా పెద్దసమస్య అన్నారు.

గారో పర్వతప్రాంతంలో రివరెండ్ వాక్స్ పర్యటించిన సందర్భంలో కాందిశీకులై వచ్చిన క్రైస్తవులు తూర్పు పాకిస్తాన్‌లో తమ బాధలను ఆయనకు వివరించుకున్నారు. తూర్పు పాకిస్తాన్‌లో తమ ప్రాణభయం అధికమైపోయిందని, అందువల్ల తమ ఆస్తులను అన్నింటిని వదిలిపెట్టి కాందిశీకులమై పారిపోయి వచ్చామని చెప్పుకున్నారు. అల్పసంఖ్యాకుల ఆస్తులను కాజేయడానికే ముస్లింలను ఈ అల్ప సంఖ్యాకులను తూర్పు పాకిస్తాన్‌నుంచి గెంటివేస్తున్నారని, వారిపై అత్యాచారాలు సాగిస్తున్నారని విన్నవించుకున్నారు.

తుపాకి దెబ్బలతో శరణార్థులు

కంగూన్, మార్చి 19: తుపాకి కాల్పులకు గురియై, ఆ గాయాలతో భారత్‌లో ప్రవేశించిన హిందూ, క్రైస్తవ శరణార్థుల చిత్రాలను బర్మాలోని ప్రధానమైన పత్రికలు ప్రకటించాయి. ఈ తూర్పు పాకిస్తాన్ అత్యాచారాల మూలంగా తల్లితండ్రులను కోల్పోయిన నిర్భాగ్య శిశువుల చిత్రాలనుగూడా ఈ పత్రికలు ప్రకటించాయి.

దాదాపు 80 వేలమంది అల్ప సంఖ్యాకులు కాందిశీకులై తూర్పు పాకిస్తాన్ నుంచి భారత్‌లో ప్రవేశించారు. వీరిలో 30 వేల మంది క్రైస్తవులు అని, వీరంతా గత 1½ మాసాలలోను అస్సాంలో ప్రవేశించారని వేమన్ అనే పత్రిక వ్రాసింది. పాకిస్తాన్‌లో అల్ప సంఖ్యాకులపట్ల కొనసాగించబడుతున్న అత్యాచారాలను వర్ణించింది. "ఓవే" అనే పత్రిక 2 లక్షమంది అల్ప సంఖ్యాకులు తూర్పు పాకిస్తాన్‌నుంచి భారత్‌కు వెళ్లిపోయారని వ్రాసింది.

"తుంబా" రాకెట్ ప్రయోగ ప్రదేశం

సమితికి శాస్త్రజ్ఞులబృందం సిఫార్సు

ఐక్యరాజ్యసమితి, మార్చి 19: అంతరిక్ష శాంతియుత పరిశోధన కోసం తుంబా (కేరళ) లోని రాకెట్‌ప్రయోగ ప్రదేశాన్ని సమితి చేపట్టాలని అంతర్జాతీయ శాస్త్రవేత్తల బృందం సిఫార్సు చేసింది.

ఈ సిఫార్సును సమితి సర్వసభ్య సమావేశం ఆమోదిస్తే అప్పుడు సమితి ఇటువంటి కార్యక్రమానికి అన్ని విధాల సహాయము చేస్తుంది.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

డిపార్టుమెంటువారివే నడుపబడుతున్న రిఫ్రెషుమెంటు రూములకు & డైనింగు బండ్లకు ఈ క్రింది సరకులు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు (కాటరింగు), దక్షిణ రైల్వే, మద్రాసు—3 వారికి కోరబడుతున్నవి.

పరువు నెం	సరుకు పేరు	కంట్రాక్టు కాలపరిమితి	చెల్లించవలసిన ఎర్నెస్టుమొత్తము టెండరు విలువలో 2½ శాతము
1.	పచ్చిబియ్యము	150 టన్నులు (ఒకేమారు సప్లయి)	
2.	ఉద్దిపప్పు	* 1964 మేనుండి 6 నెలలు	రు. 1,275
3.	కందిపప్పు	—డిటో—	రు 1,125
4.	ఉప్పుడు బియ్యము	—డిటో—	రు. 635
5.	నువ్వుల నూనె	—డిటో—	రు 890
6	చింతపండు	—డిటో—	రు 365
7.	ఎండుమిరపకాయలు	—డిటో—	రు. 620
8.	గ్రూపు—I ఇంగువ, పెసలపప్పు, గసగసాలు, మిరియాలు, విప్పపూవు, యేలకులు, మెంతులు, జీలకర్ర, వనువు ముంతమామిడిపప్పు	—డిటో—	రు. 675
	గ్రూపు—II ఆవాలు, శెనగపప్పు, పెసలు చిన శెనగపప్పు, జీలకర్ర, సేమియా, అలవగాయ, పసుపు, పట్టు (దాల్చిన) చెక్కగడ్డలు	—డిటో—	రు 800
9	వంటనెయ్యి	—డిటో—	రు 280
10.	పాత వార్తాపత్రికలు	—డిటో—	రు. 325

* కంట్రాక్టులు అమలుపరుచుటకు ముందుగా ఏ తేదీనుండి కంట్రాక్టు ప్రారంభమగునదీ తెలుపబడును.

టెండరు ఫారములు అమ్మబడు ఆఖరు తేదీ 2—4—64 మ॥ 3 గంటలు

చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, మద్రాసు—3 వారికి ఎర్నెస్టు సొమ్ము చెల్లించుటకు ఆఖరు తేదీ 6—4—64 మ॥ 3 గంటలు.

టెండర్లు దాఖలుచేయుకు ఆఖరు తేదీ. 7—4—64 మ॥ 3 గంటలు.

టెండరు ఫారములు (ఇతరులకు మార్చరాదు) కావలసినవారు చీఫ్ క్యాషియర్, దక్షిణ రైల్వే, మద్రాసు—3 వారికి అయిటం నెం. 1—కి రు 2/- వంతునను, అయిటం నెం. 2 నుండి 7 వరకు రు 5/- వంతునను, అయిటం నెం. 8, 9, 10 ఒక్కొక్కదానికి రు. 5/- వంతున నేరులోగాని లేక మనియార్డరుద్వారా మాత్రమేగాని చెల్లించి, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు (కాటరింగు), దక్షిణరైల్వే, మద్రాసు—3 వారిదగ్గరనుండి పొందవచ్చును.

కావలసిన సమాచార పరిమాణములు మరియు యితర వివరములు టెండరు ఫారములతో బాటు యివ్వబడు టెండరు డాక్యుమెంట్లలో మాచుకొనవచ్చును

మద్రాసు—3
16—3—64

చీఫ్ కమర్షియల్
సూపరింటెండెంటు.

సైప్రస్‌లో మళ్లీ పోరాటం ప్రారంభం

బ్రిటిష్ సైనికప్రతినిధి వెల్లడి

నికోసియా, మార్చి 19: ఈ పట్టణానికి 40మైళ్ళ పశ్చిమంగా టర్కిజాతి వారికి చెందిన ఘుజిపేరం అన్న ఒక చిన్న గ్రామంలో నేటి తెల్లవారుజామున పోరాటం ప్రారంభమైందని బ్రిటిష్ సైనికప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ పోరాటంలో ఫిరంగులు ఉపయోగిస్తున్నారని, తెల్లవారుజామున 5—45గంటలకు ప్రారంభమైన కాల్పులు, 90నిమిషాల అనంతరం కూడా కొనసాగుతోందనీ ఆయన వివరించారు.

మంతనాలలో ప్రతిష్టంభన

సైప్రస్‌లో సమితి శాంతిరక్షణ దళం విషయమై గ్రీక్, టర్కిష్ సైప్రియోట్లకు సమితి ప్రతినిధులకు మధ్య కొనసాగుతున్న మంతనాలలో ప్రతిష్టంభన ఏర్పడినట్లు కనిపిస్తోందని, ఉత్తాంట్ ప్రత్యేక ప్రతినిధిగా వ్యవహరిస్తున్న శ్రీ ఏయర్ స్పెన్సర్ కి సన్నిహిత వర్గాలవారు నేడు చెప్పారు.

సైప్రస్‌లోని రెండు జాతులవారు తమ తమ వాదాలను అంటిపెట్టుకునే ఉన్నారని, అయితే సమితిదళం "దారి వ్యవధుల నివారణకు" తన లక్ష్యంగా పెట్టుకోవాలని వారు అంగీకరించారని వీరు వివరించారు.

టర్కీ సమాచారశాఖమంత్రి ప్రకటన

అంకారా, మార్చి 18: హవిూబవ్వందం క్రింద సైప్రస్‌లో ఉంచబడిన టర్కిష్ సైనికదళం సమితి సైనికదళంలో అంతర్భాగం కావటం "కేవలం సహజమైన విషయమని టర్కీ సమాచారశాఖామంత్రి శ్రీ అలీ ఖుస్ గోగస్ నేడు పత్రికా విలేకరులకు తెలియజేశారు.

కార్యదర్శులు లేకుండా పనిచేస్తున్న శాఖ

న్యూఢిల్లీ, మార్చి 18: ఇప్పటికి కొంత కాలంగా కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖ కార్యదర్శిఅంటూగాని, సంయుక్త కార్యదర్శి అంటూగానిలేకుండా పని చేస్తున్నట్లు మంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా నేడు లోక్ సభలో తెలియజేశారు.

అయితే ఆయన ఈ పదవులలో మనుష్యులను ఎందుకు వేయలేదో చెప్పలేదు.

"ఈ విధంగా నేను చరిత్రను సృష్టిస్తున్నాను" అన్నారు. ఇప్పుడు ఈ విషయం పార్లమెంటుదాకా వచ్చింది కాబట్టి, దానిని చక్కబెట్టడానికి ప్రయత్నిస్తాను అని చెప్పారు.

రెండవ బాండుంగ్ సభకు సన్నాహాలు

జకర్తా, మార్చి 18: బాండుంగ్ వద్దతి రెండవమహాసభకు సన్నాహాలు జరపడానికిగాను ఏప్రిల్ 10 నాడు జరగనున్న సన్నాహసభకు హాజరుకావటానికి ఇంతవరకు 10 ఆఫ్రో ఏషియారాజ్యాలు ఆమోదించినట్లు ఇండొనేషియా విదేశాంగశాఖ తాలూకు అధికారులు వెల్లడించారు.

ఈ సన్నాహ సమావేశం జకర్తాలో జరుగుతుంది.

న్యూఢిల్లీ, మార్చి 18: లోక్‌సభలో నేడు కోరంలేక లోక్‌సభ 15 నిమిషాలపాటు వాయిదాపడింది.

మద్రాసు వార్తలు

వివేకానంద విగ్రహం స్థాపన

మద్రాస్ మార్చి 19: స్వామి వివేకానంద విగ్రహమును కన్యాకుమారిలో దేవాలయం, సముద్రతీరము మధ్య స్థాపించుటకు ప్రభుత్వము శ్రీ రామకృష్ణ తపోవనమునకు అనుమతి ఇచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం నేడు శాసనసభలో ఈ విషయాన్ని తెలియజేశారు. అఖిలభారత స్వామి వివేకానంద శతదినోత్సవ సంఘం విగ్రహమును సముద్రములోని కొండపైన స్థాపించుటకు అనుమతి కోరినట్లు వారి కోరిక పరిశీలనలో వున్నట్లు కూడా ముఖ్యమంత్రి తెలియజేశారు.

లఘుపరిశ్రమల సంఘం కార్యనిర్వాహకులు

మద్రాస్, మార్చి 19: శ్రీ ఆర్. గణేశన్ లఘుపరిశ్రమల సంఘం అధ్యక్షులుగా ఎన్నికైనారు. ఈక్రిందివారిని ఇతర కార్యనిర్వాహకులుగా ఎన్నుకున్నారు: ఉపాధ్యక్షులు—శ్రీయుతులు టి. కె. శంకర్, జి.కె. మరిక్, టి. వి. మల్లయ్యాన్నుమొదలియార్, ఎయన్. శ్రీనివాసులు; ప్రధాన కార్యదర్శి—శ్రీ వి. వి. వాడన్. సంయుక్త కార్యదర్శి—శ్రీ ఎన్. నటరాజన్; కోశాధికారి—శ్రీ కె. సుబ్రమణ్యన్. మరో 14 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

అలలతాకిడికి అయిదు నెలలబిడ్డ మరణం

మద్రాస్ మార్చి 19: నిన్న సాయంత్రము తిరువళిక్కేణి దగ్గరసముద్రపు అలలతాకిడికి అయిదునెలల ఆడపిల్ల చనిపోయింది. ఈ దుస్సంఘటన తల్లి కళ్లఎదుటనే జరిగింది. తల్లి, చంకలోబిడ్డతో సముద్రములో నీటి సంచగా వెళ్లినప్పుడు పెద్ద అలవచ్చి ఇద్దరిని లోపలికి తీసుకుపోయింది. మరో అలవచ్చి వారిని ఒడ్డుకు కొట్టివేసినప్పుడు పసిపిల్ల ప్రాణం పోయింది.

సైకిళ్ళ విభాగాల కూర్పు: జిల్లాకొకకేంద్రం

మద్రాస్, మార్చి 19: ప్రతిజిల్లాలో సైకిలు విభాగాలను కూర్చే కేంద్రాలను ఏర్పాటు చేయాలని మద్రాస్ పరిశ్రమలశాఖ వారు యోచిస్తున్నారు. ఒక్కొక్కకేంద్రములో 5 వేల భాగాలు తయారు కాగలవని పరిశ్రమల డైరెక్టరు చెప్పారు.

నగరానికి ఉపరాష్ట్రపతి రాక

మద్

గంటల పంచాంగం

శ్రీ క్రోధి సం॥ అధిక చైత్ర శుద్ధ అష్టమి 1964 సం॥ మార్చి 21 శనివారం
శు॥ అష్టమి వ. 1-15; అర్ధరా. 12-41; వ్యయం వ. 9-45 ల 11-17 కు.
శు॥ నవమి మార్చి 22 ఆదివారం
శు॥ నవమి వ. 11-38; పునర్వసు రా. 11-56; వర్జ్యం వ. 12-18 ల 1-51 కు.

ఆంధ్రపత్రిక

ఒరులెయరి యొనరించిన
పరవర యుపకారము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ క్రోధి సం॥ అధిక చైత్ర శుద్ధ అష్టమి
శనివారం

మంత్రి హామీ

పొగాకు ఎగుమతి విషయంలో రాష్ట్ర వ్యవసాయ మంత్రి (శ్రీ) ఎ. బలరామరెడ్డి మొన్న శాసనసభలో చేసిన ప్రకటన వల్ల, పొగాకు రైతుల ఆందోళన చాలా మటుకు తగ్గవచ్చు. ఈ ఏడు సోవియట్ రష్యా 27 వేల టన్నుల పొగాకు కొనడానికి ఒప్పందం చేసుకున్నదని జెకోస్లవాకియా జపాన్ మున్నగు దేశాలు మరో 10, 20 వేల టన్నులు కొనే అవకాశం ఉన్నదని ఆయన చెప్పారు. ఇంతటితో ఆంధ్రలో గల మేలి రకం వర్జీనియా పొగాకు నిల్వలు పూర్తిగా అమ్ముడైనా, లేదా కొద్దిగా మిగిలినా ఈ ఏటికి ఈ సమస్య పరిష్కారమైనట్లే నని భావించాలి. ఈ సందర్భంలో రైతులకష్టాలు గమనించి రెండు సార్లు గుంటూరువెళ్లి మార్కెట్ పరిస్థితి పరిశీలించి రైతులతో మాట్లాడటంలోనూ, ఆతరువాత ఢిల్లీవెళ్లి ప్రభుత్వ వాణిజ్య సంస్థ అధికారులతోనూ, కేంద్ర మంత్రులతోనూ సంప్రదింపులు జరిపి రావడంలోనూ శ్రీ బలరామిరెడ్డి చూపిన శ్రద్ధాసక్తులు ప్రశంసనీయం.

అయితే ఇప్పుడు జరిగినది కేవలం తాత్కాలికమైన ఏర్పాటు మాత్రమే. దీనిని శాశ్వతంగా పరిష్కరించడానికి ఇప్పటికన్నా ఎక్కువ శ్రద్ధ వహించి కృషి చేయడం అవసరం. ఈ ఏడు పొగాకు పంట విస్తీర్ణం, పంట దిగుబడి నిరుటికన్నా ఎక్కువైనందు వల్లనే ఈ సమస్య తలఎత్తిందని, పొగాకు భూమి విస్తీర్ణం తగ్గిస్తే ఏ బెడద ఉండదని అనుకొనడం పొరపాటు. లోగడ ఇంతకన్నా తక్కువ విస్తీర్ణంలో తక్కువ పంట పండించిన సంవత్సరాలలో కూడా 'పొగాకు' అమ్మకం రైతులకు పెద్ద సమస్యగా తయారైన అనుభవం ఉండనేఉంది. పొగాకు రైతులు పూర్తిగా వ్యాపారస్థుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉండాల్సిన పరిస్థితి, వ్యాపారస్థులంతా ఒకటై తమ చిత్తం వచ్చిన ధర నిర్ణయించగల అవకాశం ఉన్నంతకాలం ఏదో రూపంలో 'పొగాకు' సమస్య తలఎత్తకపోదు. ఈ ఏడు మేలి రకం వర్జీనియా పొగాకు అమ్మకం ఒక సమస్యగా తయారవడానికి రైతులకు వ్యాపారస్థుల మధ్య ధర కుదరకపోవడం గిరాకి ఉన్నా మేలిరకం వర్జీనియా పొగాకు కొనకుండా ఐ. ఎల్. టి. డి. లాంటి వ్యాపార సంస్థలు ధర తక్కువకు తక్కువ గ్రేడ్ పొగాకు కొంటూ ఉండడం ముఖ్య కారణం. కొన్నాళ్లు తక్కువ గ్రేడ్ పొగాకు కొనడం మానేసి దానినొక సమస్యగా చేశాయి; ఇప్పుడు మేలిరకం పొగాకు కొనడం మాని ఈ ఇబ్బంది తెచ్చిపెట్టాయి.

రాష్ట్రంలోని వాణిజ్య పంటలలో పొగాకు ప్రధానమైన పంట. ఈ పంట ద్వారా దేశానికి రు. 20 కోట్ల విదేశీ ద్రవ్యం, ఎక్సైజు సుంకం ద్వారా ప్రభుత్వానికి రు 40 కోట్లు ఆదాయం లభిస్తోంది. కాగా ఇది ప్రభుత్వం ప్రత్యేకించి శ్రద్ధ తీసుకోవలసిన పంట అని వేరుగా చెప్పనక్కరలేదు. ఇప్పుడు రైతుకుమేలిరకంపొగాకు పండించాలంటే ఎకరానికి రు 400 కు మైగా ఖర్చుపెట్టాల్సి వస్తోంది. ఈ ఖర్చులను దృష్టిలో పెట్టుకునికనీసధరనిర్ణయించాలి. పొగాకు రైతులమధ్య, వ్యాపారస్థుల మధ్య ఈ ఏడు ధర విషయంలో ఒక పరిష్కారాన్ని సాధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర పొగాకు సంఘం సమష్టిగా కృషి చేస్తున్నట్లు కేంద్రమంత్రి రాం సుభాగ్ సింగ్ ఇటీవల లోక్ సభలో చెప్పారు. అకృషి ఎంతవరకు వచ్చిందో తెలియదు. ఇంతవరకూ ఎగుమతిఅయ్యే పొగాకుకుమాత్రమే కేంద్రప్రభుత్వం కనీసధరలు నిర్ణయిస్తున్నట్లు తెలుస్తోంది. ఇకముందు రాష్ట్రప్రభుత్వమే అన్నిరకాలపొగాకుకుగ్రేడ్‌లను బట్టి కనీసధర నిర్ణయించే బాధ్యత తీసుకుంటే, వ్యాపారస్థులకు రైతులకు మధ్య ధర విషయంలో తగాదా రావలసిన పని ఉండదు: రెండవది ప్రభుత్వం నిర్ణయించిన కనీసధరలకు పొగాకు కొనడానికి వ్యాపారస్థులు ముందుకు రాకపోతే, ప్రభుత్వ వాణిజ్యసంస్థ అమ్మకానికి వచ్చే సరుకంతా కొనే ఏర్పాటు చేయాలి; తగిన సౌకర్యాలు లేక వెంటనే సరుకంతా కొనడం సాధ్యపడనపుడు, రైతులు గిడ్డంగులలో నిల్వచేసుకుని బ్యాంకులలో ఋణాలు పొందే అవకాశం కల్పించాలి; ఇందుకు గిడ్డంగుల చట్టాన్ని పొగాకు పంటకు వర్తింపచేయాలి; మూడవది ఏయేరకాల పొగాకుకు ఎంత గిరాకీ ఉండేదీ ముందే మదింపు వేసుకొని ఆ రకాల పొగాకును గిరాకీ మేరకు పండించేలా పంటను క్రమబద్ధం చేయాలి.

కేంద్ర వాణిజ్యశాఖ ప్రతినిధులు రాష్ట్ర మంత్రిత్వశాఖ ప్రతినిధులు ప్రణాళికా సంఘ సభ్యులు ఒక కార్యనిర్వాహక బృందంగా ఏర్పడి శాశ్వత పరిష్కారాన్ని సిఫార్సు చేయాలని ఢిల్లీచర్చలలో నిర్ణయమైనట్లు రాష్ట్ర వ్యవసాయ మంత్రి వెల్లడించారు. ఇప్పటికిటువంటి బృందం ఏర్పడుతున్నందుకు సంతోషం. వీరు పొగాకు పంటకు సంబంధించి అనుభవంలో కన్పించిన ఇబ్బందులను, క్షుణ్ణంగా పరిశీలించి ముందు ముందివి చర్చిత చర్వణంకాని పద్ధతిలో కట్టుదిట్టమైన ఏర్పాటు చేయగలరని ఆశించివచ్చు.

అఫ్ఘనిస్థాన్‌లో సోవియట్ యంత్రం

కాబూల్, మార్చి 19: అఫ్ఘనిస్థాన్‌లో సోవియట్ సహాయంతో అణు యంత్రాన్ని స్థాపించటానికి సోవియట్ దేశానికీ, అఫ్ఘనిస్థాన్‌కీ 1963 సెప్టెంబర్ 5 వ తేదీన జరిగిన ఒడంబడికకు సంబంధించిన కార్యాచరణ పత్రాలను అఫ్ఘనిస్థాన్‌లోని సోవియట్ రాయబారి ఎస్. ఎస్. అనతోవ్, అఫ్ఘనిస్థాన్ ఎన్యూటీ విదేశాంగమంత్రి నూర్ అహమ్మద్ తమాదీ పరస్పరం అందజేసుకొన్నారు. (టాస్)

సంభాషణం

కొత్తనాయకత్వం: నెహ్రూకర్తవ్యం

* శ్రీ ఇంద్రమల్ హోత్ర *

ఢిల్లీలో రాజకీయాలు ద్విముఖంగా — బాహాటంగాను, ప్రైవేటుగాను—నడవటం పరిపాటి. సంఘటనల తీరు తెన్నులపై మంత్రివర్గం, పార్లమెంటు, పార్టీలోని వివిధ వర్గాలు ఎవ్వనస్థితమైన వేదికలలో బాహాటంగా చెప్పిన దానికన్నా లేక చేసిన దానికన్నా, ప్రైవేటుగా తెర వెనుక కొనసాగే కార్యకలాపాల ప్రభావం ఎక్కువగా ఉండటం తప్పనిసరే కావచ్చు.

ఇది ఏమంత భయంకరమైన విషయం కాదు. ప్రతి దేశంలోనూ ఇలాంటి తతంగం కొంత జరుగుతూనే ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా రాజకీయవాదులు తెరవెనుక చేసే ఎత్తులకు, బహిరంగంగా చేసే మాచవలకు అప్పుడప్పుడల్లా పొంతన ఉండదు. అయితే ఢిల్లీ విషయంలో ఒక ముఖ్యమైన లోపం ఉంది. ఇక్కడ వ్యవహారం మరింత ఆశాంతంగా ఉండటానికి ఇదేకారణం. తమను వదిలించుకొనడానికి జరిగిన కుట్ర అని కామరాజ పథకం గూర్చి ప్రైవేటుగా ఫిర్యాదు చేసిన రాజకీయవాదులే, దానిని అమితమైన ఉత్సాహంతో ఆమోదించట మన్నది ప్రపంచంలో మరెక్కడైన జరుగుతుందా ?

ఈ నాటి పరిస్థితి గత ఆగస్టు మాసంలో పరిసి తికంటే కూడా అధ్వాన్నంగా ఉంది. రాజకీయ వాస్తవికతకు, దాని బాహిర రూపానికి మధ్య అంతరం ఇప్పుడున్నంత విస్తృతంగా ముందెన్నడూ లేదు. అది కేవలం ఆశాంతికి హేతువుగా ఉన్న రోజులు గతించాయి. ఇప్పుడది ప్రమాదమూహనగా మారుతోంది.

ప్రస్తుతం కేంద్రంలో ప్రభుత్వాన్ని, నాయకత్వాన్ని ఆహ్వానించిన స్తబ్దతను, అలసత మూని విభ్రాంతి చెందని పార్లమెంటు సభ్యుడుగాని, అధికార పక్షానికి చెందినవారు గాని—లేక ముక్కలు చెక్కలుగావున్న ప్రతిపక్షాలకు చెందిన వారుగాని-న్యూఢిల్లీలో రాజకీయ వార్తలకోసం హడావిడిగా తిరిగే పత్రికా రచయితగాని, లేడంటే అతిశయోక్తికాదు. దీని విషయంలో ఏమైనా చెయ్యడానికి ఎవ్వరూ సిద్ధంగా కనిపించటం లేదు.

తమపార్టీ, ప్రభుత్వం స్థితిగతులపై పెక్కుమంది పార్లమెంటు కాంగ్రెసు సభ్యుల ఎంతోకొంత ఆగ్రహం, నిస్పృహ, ద్వేషం వ్యక్తం చేస్తున్నారు. తమకు నాయకుడంటూ లేకుండా పోయాడని వారు ఒప్పుకుంటున్నారు. చైతన్యం, పౌరవ అత్యంతావశ్యకమైన ఈనాటి పరిసి తిలో నాయకత్వం కొరవడి నందుకు వారు విచారం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇది వారు రహస్యంగా పెట్టుకుంటున్న మొరమాత్రమే. ఆగ్రహ భరితమైనవారి వాగ్వైభవం నలుగురిలో శిలానదృఢమైన మౌనానికి స్థానం ఇస్తోంది. కాంగ్రెసువాదులు తమ మౌనాన్ని విడిచిపెట్టేలా చెయ్యడానికి లోక్ సభలో డా. లోహియా, రాజ్య సభలో శ్రీ దహ్యాభాయ్‌పటేల్ వారిని ఎత్తి పొడిచారు. కాని ఆ ప్రతిపక్ష నాయకు లిరువురు ప్రసంగించిన తీరు అంత ఉదాత్తమైనది కాకపోవటంతో ఆ ప్రయత్నం విఫలమైంది.

ఇకపోతే కాంగ్రెసు పార్టీలోనే ఈ సమస్యపై చర్చను లేవదీయడానికి మైసూరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య ప్రయత్నించారు. అయితే తను ప్రతిపాదనను ఉపసంహరించుకో వలసిందిగా ఆయనకు నచ్చచెప్పటం జరిగింది. ఈ మని ఎవరు, ఎట్లా చేశారో తెలియకుండా ఉంది. ఏమైతేనేమి కుతకుత ఉడుకుతున్న కాంగ్రెసు రాజకీయాల బానపై బరువైనమూత పడి పోయిందన్న విషయం యథార్థం.

* * *

కేంద్రాన్ని పీడిస్తున్న ఈ జాడ్యానికి అనేక కారణం శ్రీ నెహ్రూ ఆరోగ్యం క్షీణించటమేనని విస్తృతంగా చెప్పవచ్చు. ఈ వ్యవహారాన్ని గూర్చి చర్చించటం మానసిక ఆనారోగ్యానికి చిహ్నమని గాని, వ్యక్తిగత వ్యవహారాలలో అనవసరంగా జోక్యం కల్పించుకొనటమని గాని భావించరాదు. ప్రధానమంత్రి ఆరోగ్యం ఒక వ్యక్తికి గాని లేక ఒక కుటుంబానికి గాని సంబంధించిన విషయం కాదు. అది యావత్తు దేశానికి సంబంధించిన విషయం.

గత కొన్ని వారాలుగా శ్రీ నెహ్రూ ప్రభుత్వ వ్యవహారాలలో కొంత అనక్తి ప్రదర్శిస్తున్నారు. ఆయన తరచుగా పార్లమెంటులో కనిపించటమేకాక, ఒకసారి సుదీర్ఘంగా కొనసాగిన పార్లమెంటు కాంగ్రెసు పార్టీ సమావేశంలో కూడా పాల్గొన్నారు. కాని ఆయన తమ పూర్వపు జవసత్వాలను మళ్లీ పూర్తిగా పొందలేక పోయారని ఈ అన్ని సందర్భాలలోనూ విదితమైంది. భగవంతుని కృపవల్ల ఆయన ఆరోగ్యం, జవసత్వాలు మరింత వృద్ధి చెందాలి. అయితే స్వాతంత్ర్యం సిద్ధించాక, గత 17 ఏళ్లగా నిర్విరామంగా వహిస్తూ వచ్చిన నాయకత్వ భారాన్ని యావత్తు తిరిగి ఆయనే స్వీకరించాలని ఆశించటం అసమంజసమేకాక, దారుణం కూడాను. అందువల్ల శ్రీ నెహ్రూ ప్రభుత్వ నాయకత్వ బాధ్యతను మళ్లీ పూర్తిగా నిర్వహించ గలరని ఆదిలో పెట్టుకున్న ఆశలను వట్టుకుని చేలాడి ప్రయోజనం కాదు.

ఇది ఏదో ఈ విలేఖరి కనుగొన్న విషయం కాదు. పార్లమెంటు లాబీలలోనూ, సెంట్రల్ హాల్‌లోనూ అంతా అనుకుంటున్నదే.

అందువల్ల పరిస్థితి పంగతి సందర్భాలను మన్నించి, ప్రభుత్వానికీ, కాంగ్రెసు పార్టీకి అత్యంతావశ్యకమైన దర్శకత్వం, చలనశక్తి సమకూర్చగల ప్రత్యామ్నాయ నాయకత్వం రూపొందించుకునే ప్రయత్నాలు జరుగుతాయని ఆశించటం సహజం. కాని అలాంటి ప్రయత్నమే జరిగినట్లు కనిపించటం లేదు. లేదు. వాస్తవానికి ఈ విషయంలో పరిస్థితి గత రెండు మాసాలలో అభివృద్ధి చెందకపోగా క్షీణించిందని చెప్పవలసి ఉంటుంది.

* * *

కేంద్రంలో నూతన నాయకత్వాన్ని రూపొందించు కొనడానికి ఒక్కటే అత్యుత్తమమైన మార్గ మనినలుపురుళాభిప్రాయపడ్డారు. శ్రీ నెహ్రూ పదవీ విరమణం చేసి, స్వాతంత్ర్యం వచ్చిన మహాత్మాగాంధి ఎలాంటి పాత్ర నిర్వహించారో, అలాంటి పాత్ర నిర్వహిస్తూ, దిగువ మాచించిన రెండు మార్గాలలో ఏదో ఒక దానిని అనుసరించాలని వీరు అంటున్నారు: బ్రిటన్‌లో లేబర్ పార్టీ చేస్తున్నట్లుగా మామూలు ప్రజాస్వామిక పద్ధతులలో నూతన ప్రధానమంత్రిని ఎన్నుకో వలసిందని కాంగ్రెసు పార్టీని కోరటం. అట్లాకాకపోతే రిటైరవుతున్న బ్రిటిషు కన్సర్వేటివ్ పార్టీనాయకులు మామూలుగా చేస్తున్నట్లు ఎవరు కొత్తనాయకుడు కావాలో ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని తామే స్వయంగా సూచించటం.

ప్రధానమంత్రి తమ పదవి నుంచి తప్పుకోవాలన్న సూచన ఎంతైనా ప్రశంసనీయమైంది. మహాత్మాగాంధి మినహా మరేవ్యక్తి భారతదేశానికి శ్రీ నెహ్రూ చేసినంతసేవ చేయలేదు. నిజానికి చరిత్ర మొత్తం మీద భారతదేశానికి శ్రీ నెహ్రూ చేసిన సేవలో సగం సేవ చేసిన వారే అరుదు. మధ్య యుగంలో ఉన్న భారతదేశాన్ని ఆధునిక దేశంగా పరివర్తనం చెందించే ప్రయత్నంలో, కష్ట భూయిష్టమైన ఈ 16 సంధి సంవత్సరాలా దేశాన్ని నడిపించిన వ్యక్తే, నాయకత్వం సాఫీగా మారేందుకు కూడా అధ్యర్యం వహించి, తమ జీవిత కాలంలోనే "నెహ్రూ తరువాత ఎవరు ?" అన్న చికాకు కలిగించే ప్రశ్నకు కట్టుదిట్టమైన సమాధానం సమకూరిస్తే అత్యద్భుతంగా ఉంటుంది.

శ్రీ నెహ్రూ పదవి నుంచి ఉపసంహరించుకున్నా, ఉపసంహరించుకోక పోయినా, తమ భారాన్ని పంచుకోగల పార్టీ ఉపనాయకుణ్ణి తయారు చేసుకునేందుకు ఆయన, పై రెండు మార్గాలలో ఏదో ఒక దానిని గాని, లేక రెంటి సమష్టిగా గాని, వినియోగించుకోకపోవటం సమంజసంగా కనిపించదు. ఇక్కడ మరో విషయం చెప్పవలసి ఉంది. శ్రీ నెహ్రూ అనారోగ్యం దృష్ట్యా ఇది ఎంతైనా దురదృష్టకర మైనదిగా కనిపిస్తుంది. ప్రధానమంత్రిగా ఆయన రెండు సంవత్సరాలు శీతల కాంగ్రెసు పార్టీ ఉపనాయక పదవిని కించ పరచారు.

ఉపనాయకుని ఎన్నిక వారసత్వ చిహ్నంగా మారకుండా చెయ్యాలని ఆనాడు శ్రీ నెహ్రూ ఆదుర్దాపడ్డారంటే అర్థం చేసుకో వచ్చు. కాని కామరాజ పథకంవల్ల నైతేనేమి, శ్రీ నెహ్రూ ఆరోగ్యంవల్లనైతేనేమి ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. పార్టీకి ఈనాడు కట్టుదిట్టమైన ఉపనాయకుడు ఎంతైనా అవసరం. ఆ వ్యక్తి ఉపనాయకుడు కావటంలో శ్రీ నెహ్రూ రాజకీయ వారసుడు అన్న పేరు పొందితే, అంతకంటే కావలసింది లేదు.

* * *

ఈ పద్ధతిని అనుసరించడానికి నిరాకరిస్తున్నట్లుగా కనిపిస్తున్న శ్రీ నెహ్రూ ప్రస్తుతం న్యూఢిల్లీ రాజకీయ పరిసి తికి అరిష్టంలా ఉన్న అనిశ్చయతను కొనసాగించటమేకాక, దానిని తీవ్రతరం చేస్తున్నారు కూడాను. ఈ అనిశ్చయత ఎంత ఎక్కువకాలం కొనసాగితే పరిస్థితిని బాగుపరచడం, అంత ఎక్కువ కష్టతరం అవుతుంది.

శ్రీ నెహ్రూ ప్రధానమంత్రి విధులను బాధ్యతలను పూర్తిగా నిర్వహించే స్థితిలోలేరు. తమ విధులను నిర్వహించటంలో ప్రధాన మంత్రికి తోడ్పడవలసిన బాధ్యత శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మీద ఉన్నది. కాని ప్రధానమంత్రి తరఫున ఆయన ఎట్టి అధికారం నెరపే వీలులేదు. శ్రీ నందా అందరికంటే సీనియర్ మంత్రే అయినప్పటికీ, కాబినెట్ సమావేశాలకు అధ్యక్షత వహించటం వినా, ఈ హోదావల్ల ఆయనకు అధికారంగాని, బాధ్యతగాని సంక్రమించటం లేదు. ప్రతి మంత్రి తమకు తోచినట్లు వ్యవహరిస్తున్నారు. అవసరమైతే ప్రధాన మంత్రికి వ్రాసి సలహా పొందుతున్నారు. "వడపోత "విమర్శం పీటలో కొన్ని లేఖలు శ్రీ శాస్త్రికి మళ్లింపబడుతున్నాయి. అయితే వాటికి ప్రత్యుత్తరాలు మాత్రం మామూలుగా ప్రధానమంత్రే ఇస్తున్నారు. "సోషలిస్టు వ్యతిరేక బడ్జెట్" రూపొందించినందుకు శ్రీ టి. టి. కృష్ణమాచారి మీద, శ్రీ కె. డి. మాలవియా అయన మిత్రులు, పార్లమెంటులోనూ, కాంగ్రెసుపార్టీలోనూ కూడా దాడిచేస్తున్నారు. తమ బడ్జెట్ శ్రీ నెహ్రూ విధానానికి పూర్తిగా అనుగుణంగా ఉన్నదని ఉద్ఘాటిస్తూ శ్రీ కృష్ణమాచారి ఎదురు దెబ్బ తీస్తున్నారు. ప్రధాన మంత్రి మౌనంగా కూర్చుంటున్నారు. మరే మంత్రికీ తాము ప్రసంగించ వలసిన అవసరం కనిపించటం లేదు.

ఈ కారణంగా వారసత్వం యుద్ధంనాయలు ఢిల్లీమీద నిరంతరం కుప్పకుంటున్నాయంటే ఆశ్చర్యపడ వలసిన పనిలేదు. పూహాగానం, ఎత్తులు, పైఎత్తులు విచ్చలవిడిగా వృద్ధి చెందుతున్నాయి. ప్రయోజనకరమైన పని కోసం అవగింజంత శక్తికూడా వినియోగం కావటం లేదు. ప్రతి వ్యక్తి ఇతరులను ఒక కంట కనిపెట్టే ఉంటున్నాడు. మర్నాడు ఏమి జరుగుతుందో ఎవరికీ తెలిసినట్లు కనిపించడం లేదు. వారసత్వం మీద తమకెట్టి ఆశలేదంటూ శ్రీ నందా, శ్రీ శాస్త్రికి వ్రాసిన లేఖ సందేహాలను తొలగించకపోగా, మరి కొన్నింటిని సృష్టించినట్లు కనిపిస్తోంది. శ్రీమతి ఇందిరాగాంధిని మంత్రివర్గంలోకి తీసుకోవాలన్న సూచనలు పునః ప్రారంభమైనా పరిస్థితి ఏమాత్రం బాగుపడ లేదు.

వీటన్నిటిని మించి శ్రీ కామరాజ పలుకు బడిలో మాద్యంపిర్యడటం మరో దురదృష్టకరమైన పరిణామం. ఆయన కాంగ్రెసు అధ్యక్ష పదవిని స్వీకరించటం వల్ల, కాంగ్రెసు అధిష్టానవర్గం గత కొన్ని సంవత్సరాలలో కోల్పోయిన ప్రతిష్ఠ తిరిగి పొంద గలదని అంతా ఆశించారు. కాని జరిగింది అందుకు విరుద్ధంగా ఉంది. చాకో వ్యవహారంలో వేసిన తప్పుటడుగు మూలంగా ఆయన కీర్తిప్రతిష్ఠలు ఇనుమడించలేదు. రాజ్యసభకు కాంగ్రెసు అభ్యర్థుల ఎన్నిక విషయంలో ఒక దాని వెంట మరొకటిగా పెక్కు సందర్భాలలో తాము రాజీపడటమే కాక, అధిష్టాన వర్గాన్ని కూడా అందుకు అనుమతించి, ఆయన ఇప్పుడు పరిస్థితులను మరింత పాడు చేశారు. అంతేకాక, ఆనామకుడుగా ఉన్న శ్రీ మనయన్‌ను అఖిల భారత కాంగ్రెసు సంఘం కార్యదర్శిగా ఎన్నుకుని పెక్కుమంది కాంగ్రెసు వాదులకు ఆయన ఆగ్రహం కలిగించారు.

ఒకవంక పొంచిలేని ఇద్దరు శక్తివంతులైన శత్రువులను, వేరొకవంక రాజకీయ సుస్థిరత, ఆర్థికాభివృద్ధి సాధించవలసిన సమస్యను ఎదుర్కొంటున్న దేశానికి ఇది ఆదర్శప్రాయమైన పరిస్థితులు కావు. ఈ సంగతి మిగతావారికంటే మిన్నగా శ్రీ నెహ్రూ తెలుసుకొనటం అవసరం.

(స్టేట్స్‌మన్ సౌజన్యంతో)

లేఖలు

హల్లర్ షల్లర్ మిల్లులు

ఆర్యా,

ధాన్యము పండించు రైతులు, తమ తమ వృత్తుల ద్వారా ధాన్యము సంపాయించుకొను వ్యవసాయ కూలీలు పల్లెలలో దాదాపు నూటికి మారు మంది ధాన్యమును బియ్యముగా మార్చుకొనుటకు మర పట్టించుకో వలసిన అవసరమున్నది. దంపుడు చేయించుకొనువారు కొద్దిమంది మాత్రమే కలరు. పూర్వము ధాన్యము మర పట్టించుకొనుటకు హల్లర్ టైపు మిల్లులు కలవు. వాటిని చాలవరకు షల్లర్ టైపుగా మార్చివారు. షల్లర్ టైపుగా మార్చినందున బియ్యము దిగుబడి చాలా ఎక్కువగా వచ్చును. ధాన్యమును దంపుడు బియ్యముకంటె నాణ్యముగా తవుడు పోకుండా మర పట్టించుకోవచ్చును. 50 మానికల ధాన్యం మరపట్టించిన 28 మానికల బియ్యము వచ్చును. ఇది ఒక రకముగా మన ఆహార సమస్యా పరిష్కారమునకు కూడా తోడ్పడగలదు. హల్లర్ మిల్లులో ఇంత దిగుబడి రాదు. కారణం దానికి వున్న అవకాశము అంతకంటె లేదు. హల్లర్ మిల్లులో 50 మా. ధాన్యమునకు 23 మా. కంటె ఎక్కువ దిగుబడి రావటము కష్టము.

ఇటువంటి పరిస్థితులో ప్రభుత్వము హల్లర్ మిల్లులను షల్లర్ మిల్లులుగా మార్చుకొనుటకు ప్రోత్సహించవలసి వున్నది. కాని వారు హల్లర్ మిల్లులను షల్లర్ టైపుగా మార్చుకొనుటకు అనేకవిధములైన ఇబ్బందులను కల్పించుచున్నారు. ప్రభుత్వము వారి మిల్లు యొక్క వర్కింగ్ శక్తి పెంచక పోయినప్పటికీ అదే ప్రమాణములో హల్లర్ మిల్లులను షల్లర్ టైపుగా మార్చుకొనుటకు ప్రోత్సహించవలసిన బాధ్యతను గుర్తించ వలసి వున్నది.

— ఈదర లక్ష్మీనారాయణ
(పెపి7ంటు, గుంటూరుజిల్లా అడ్వెర్టయిజింగ్ రైస్‌మిల్స్ అసోసియేషన్ తెనాలి)

* * *

రాత్రిసర్వీసు ఎక్స్‌ప్రెస్ బస్సులు

ఆర్యా,

రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ వారు, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో కొన్ని సెంటర్ల మండి రాజధానికి రాత్రి వేళల నడిచే ఎక్స్‌ప్రెస్ బస్సులను ప్రవేశ పెట్టారు. రైల్వేలకు మాదిరిగానే ఆర్.టి.సి. వారి పగటి సర్వీసులు అన్నవస్త్రంగా ఉన్న కారణాన రాజధానికి వెళ్ళేందుకు, ఆఫీసర్లకు వ్యాపారస్థులకు రాత్రి సర్వీసులు ఉపయోగకరంగానే ఉంటున్నాయి. కాని ఈ బస్సు ప్రయాణీకుల విషయంలో అవలంబించబడుతున్న విధానము చాలా లోపభూయిష్టముగానున్నది. బస్సు టైముకు 2,3 గంటలు ముందుగా వెళ్ళినా, సీట్లు ఖాళీలు లేవని, ఉన్న సీట్లన్నీ ఉదయమే "రిజర్వు" చేయబడినవని చెప్పబడుచున్నది. ఇందువల్ల అత్యవసరముగా వెళ్ళవలసిన ప్రయాణీకులు బాధ పడ్డవారితము. పైగా ఉదయానికే అన్ని సీట్లు రిజర్వు చేయబడినట్లు చెప్పడం దారుణమైన విషయము. నిజంగా మొత్తం సీట్లు రిజర్వు చేయబడినవో లేక ఇందులో "విదంబర రహస్యం" మేమైనా ఉన్నదో తెలియదు.

కాబట్టి ఆర్.టి.సి. వారు హైదరాబాదుకు వెళ్ళే రాత్రి సర్వీసు బస్సులలో పరిసర ప్రాంతాలనుండి వచ్చే ప్రయాణీకులకు కొన్ని సీట్లనైనా "అన్ రిజర్వుడు"గా ఉంచడం అవసరం. ప్రజల సౌకర్యంకోసమే ఈ రాత్రి సర్వీసులను ప్రవేశ పెట్టామని చెప్పుతున్న కార్పొరేషన్ వారు పై సూచనను తక్షణం అమలు పరుస్తారని ఆశించుచున్నాను. ఈ విధానము వలన కార్పొరేషన్‌కు నష్టం రాదు. అత్యవసరంగా పోదలచిన ప్రయాణీకులకు ప్రయోజనం చేకూర్చినట్లు కాగలదని మనవి చేస్తున్నాము.

(నిడుబ్రోలు) డి. రంగావార్యులు.

* * *

పొగాకు విల్వల పరిష్కార విధానం

ఆర్యా,

ఈ సంవత్సరము పొగాకు క్యూరింగు మామూలుకంటె 15 రోజులు ముందుగా ప్రారంభమైంది. పెద్ద కంపెనీలు ఏటా కంటె 10 రోజులు ఆలస్యముగా ఖరీదు సాగించారు. సాధారణముగా ఏ క్యూరింగుకు ఆ క్యూరింగు అమ్ముకొను రైతులు నాలుగైదు క్యూరింగులు దిగినతరువాత గూడా కొనువారు లేక తమ ఇండ్లు, వాటిల్లతోనే పొగాకులో నింపినారు. కొనుగోలు ప్రారంభిన తరువాత గూడా కారుచవకగాను, నీరసముగాను, సాగుచున్నది. అందువలన క్యూరింగు సీజను పూర్తి కావచ్చుచున్నప్పటికి, రైతుల వద్ద నిల్వలు విపరీతముగా పెరిగి పోయినవి. అప్పులకు అవసరాల ఒత్తిడికి ఏ ధరకైనా తన పొగాకు అమ్ముడు పోతే అంతే చాలునని రైతులు ఆతురత పడుచున్నారు.

రైతుల ఈ దీనావస్థను గమనించిన వర్తకులు రోజురోజుకు ధరలను తగ్గించుచున్నారు. ఈ క్లిష్ట పరిసి తులను ఇటీవల కొందరు రైతు ప్రతినిధులు కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్యగారికి విన్నవించినారు. ఈ సంబంధమైన మంత్రులు శ్రీ మనుభాయిషా శ్రీరామసుభాగ్‌సింగ్, శ్రీ స్వర్ణసింగ్, ప్రభృతులతో శ్రీ రఘురామయ్య గారు, సంప్రతింపులు జరుపుచున్నట్లు తెలియుచున్నది. మన రాష్ట్ర ప్రభుత్వము గూడా ఈ విషయమై శ్రద్ధ కనబరుచుండుట ముదావహము.

ఈ దుస్థితికి కారణాలు పరిశీలించుటగాని, కారకులను వెదకుటగాని, తరువాత మాడవచ్చును. రైతుల వద్ద గల పొగాకును ప్రభుత్వమే స్వయముగా కొనుగోలు చేయుట తక్షణ కర్తవ్యము. ఇది వరకే నిర్ణయించిన కనీసపు ధరలకు తగ్గకుండా ఈ కొనుగోలు జరగవలెను. ఇదిగాక మరి ఏ ఇతర ప్రయత్నమైన అన్యులకు ప్రయోజనము కలిగించవచ్చునేమోగాని, రైతులకు ఏ మాత్రము సహాయపడదు.

మన వ్యవసాయ మంత్రి అంచనా ప్రకారము గత ఏడాదికంటె 80 వేల ఎకరాలలో అదనముగా పొగాకు వేయబడినది. దీని ఫలితముగా 20 వేల టన్నులు సరుకు ఎక్కువగా తయారై ఉండవచ్చును. ఇందులో సగమునకు పైగా ప్రభుత్వము కొనుటకు సిద్ధమైతే ఈ సమస్య పరిష్కారమగును. దీని విలువ (10 వేల టన్నులకు) 2 కోట్ల రూపాయలు. రైతులవద్ద కొన్న పొగాకునకు చెల్లించు ఈ మొత్తమును తరువాత ఆ సరుకును అమ్ముకొనుటద్వారా ప్రభుత్వము రాబట్టుకొన వచ్చును. 40 కోట్ల రూపాయలు ఎక్సైజు వల్లను 20 కోట్లు విదేశీ ధనమును సంపాదించుచున్న ప్రభుత్వము ఆపదలోనున్న రైతులకు 2 కోట్లు పెట్టుబడి పెట్టి ఆదుకొనుటకు వెనుకాడరాదు. ఏ కారణము చేతనైన కేంద్ర ప్రభుత్వము తటపటాయించునెడల రాష్ట్ర ప్రభుత్వమే ఆబాధ్యతను నిర్వహించుటకు, పూనుకొనుట సముచితము.

— బాచిన సుబ్బారావు
— దామినేని శ్రీనివాసరావు.

సింహళంలో తీవ్ర ఆర్థికపరిస్థితి

అఖిలపక్ష జాతీయ ప్రభుత్వం ఏర్పాటుకు సిరిమావో యోచన

కొలంబో, మార్చి 19: దేశంలో అఖిలపక్ష జాతీయప్రభుత్వం ఏర్పాటుచేసే ఉద్దేశంతో ప్రధానమైన అన్ని రాజకీయ పక్షాలను ఆహ్వానించి మంతనాలు జరపడానికిగాను ప్రధానమంత్రి శ్రీమతి బండారనాయకే తమ సింహళం మంత్రిమండలి అనుమతి ఇచ్చింది. ఇందునిమిత్తం ఆమె చేసిన ప్రతిపాదనను ఆ మంత్రిమండలి ఆమోదించింది.

ప్రధానమైన వివిధ రాజకీయ పక్షాలను కలుపుకొని జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 10 అంశాలతో కూడిన ఒక కార్

ధరల తగ్గింపు కృషి: సంజీవయ్య పతాకిక

సమ్మెలు, ఆందోళనలు నిరుపయోగమని కార్మికవర్గాలకు హితవు

న్యూఢిల్లీ, మార్చి 19: ధరలవగలు తగ్గించటం నగైరా విషయాలలో నిర్మాణాత్మకమైన సూచనలుచేస్తే ప్రభుత్వం పరిశీలిస్తుందనీ, సమ్మెలు ఆందోళనలవల్ల ప్రయోజనం ఏమీలేదనీ కేంద్ర కార్మికమంత్రి దామోదరం సంజీవయ్య నేడు లోక్ సభలో కార్మికవర్గాన్ని వుద్దేశించి అన్నారు.

కార్మికశాఖ బడ్జెట్ పద్దుపై చర్చకు ముగిస్తూ శ్రీ సంజీవయ్య, కార్మికోద్యమంలో ఒక వర్గం చైనా దండయాత్ర సందర్భంలో కార్మికులలో ఏర్పడిన ఐకమత్యాన్ని భగ్నం చేయటానికి యత్నిస్తున్నదని అన్నారు. క్రమశిక్షణా నియమావళిని పాటించని, త్రివిధ ఒప్పందాలను భంగపరిచే కార్మిక సంఘాలకు ఆ ఒప్పందాలలోని ఒప్పగూడే లాభాలను పొందే హక్కువుందని కూడా అన్నారు. కార్మికులు పారిశ్రామిక రంగంలో శాంతికి భంగం కలిగించరాదనీ, ధరలు పెరగకుండా చేయటానికి, మిగతా మంత్రులతో కలిసి కృషిచేయటానికి, తాము దృఢంగా నిశ్చయించుకొన్నారనీ శ్రీ సంజీవయ్య అన్నారు.

ఇంజనీరింగు, రసాయనాలు, ఎరువుల పరిశ్రమలకు వేతన నిర్ణయసంఘాలు నియమించలేకపోతున్నాము. రేపు కార్మికులకు ఇటువంటి సంఘాన్ని నియమించే విషయం ఆలోచనలో వుంది.

వివిధ పనులకు నిర్ణయించబడిన కనీస జీతాలు చాలా రాష్ట్రాలలో రోజుకు రూపాయికిలోపే వున్నాయి. ఇది చాలా విచారకరం. కనీసం రోజుకు రూపాయి అయినా జీతంవుండే టట్లు మార్చుచేయవలసిందని ఆ రాష్ట్రాల కోరదలిచాను. వ్యవసాయకూలీలకు నిర్ణయించిన కనీస జీతాలు ఆమలులోకి వచ్చేటట్లు చూడవలసిందిగా కూడా రాష్ట్రప్రభుత్వాలను కోరుతున్నాను.

ప్రావిడెంట్ ఫండ్ కష్టేవారికి పెన్షన్

ప్రావిడెంటుఫండు కష్టేవారికి వర్తింపచేయు దలచిన 'పెన్షను పథకం' గురించి శ్రీ సంజీవయ్య ఇట్లా అన్నారు: ఈ పథకం క్రింద ప్రావిడెంటు ఫండుకష్టే వ్యక్తి అకాలమరణం చెందితే అతని భార్యకుగాని, బిడ్డలకుగాని నెలకు రూ 25%లు పెన్షను లభిస్తుంది: కార్మిక అర్థికశాఖలకు చెందిన ఉద్యోగుల బృందం ఈ పథకానికి తుదిరూపం ఇస్తున్నది. వ్యక్తి ఉద్యోగంనుంచి విరమించి వచ్చాడు ప్రావిడెంటుఫండులో ఎంత భాగాన్ని అడ్వాన్సు ఇవ్వటమా అన్నది ప్రస్తుతం ఆలోచనలోవున్న అంశాలలో ఒకటి ఈ పథకాన్ని అర్హులైన ప్రతిపెట్టగలమని ఆశిస్తున్నాము.

(ఈ పథకం గురించి ఆర్థికమంత్రి టి. టి. కృష్ణమాచారి మొట్టమొదట ప్రకటించి వున్న సంగతి తెలిసిందే ప్రావిడెంటు ఫండులో కొంతభాగం తీసుకొని, ప్రభుత్వం కొంతడబ్బు మే తోపెన్షను ఏర్పాటు జరుగుతుందని ఆయన చెప్పివున్నారు.)

రాజ్యాంగం నిర్దేశించుతున్న సామాజిక సంక్షేమ పథకాలనూ, తృతీయ ప్రణాళికలో వుద్దేశించిన పథకాలనూ సంఘటితం చేయాలనీ, వీటి నిర్వహణకు వేరే ఒక విభాగాన్ని ఏర్పాటు చేయాలనీ తాము సంకల్పించినట్లు శ్రీ సంజీవయ్య చెప్పారు.

జీవనాధారంలేని స్త్రీలకూ, పిల్లలకూ సహాయం సమకూర్చే పథకం ఒకటి రాష్ట్రప్రభుత్వాలకు ఆలోచనార్థం పంపబడిందని కూడా ఆయన అన్నారు. ఈ పథకం గత సంవత్సరాంతంలో తయారు చేయబడింది. దానిని అమలు జరిపేందుకు వేరే ఒక 'సహాయశాఖ' ఏర్పరుస్తారు. దానినుంచి పంచాయతీలు, మునిసిపాలిటీలు మొదలైన స్థానిక సంస్థలకు నిధులు ఇవ్వబడతాయి. ఆ సంస్థలు ఈపథకంక్రింద భర్తచేసేమొత్తంలో 25 శాతం ఈ విధాలా భూదానంలో ఇవ్వబడుతోంది. మిగతా 75 శాతపు సొమ్మును ఆ సంస్థలు సేకరించవలసివుంటుంది. పథకం అమలుజరిపేందుకు ఖర్చులను రాష్ట్రప్రభుత్వం భరిస్తుంది. అని ఆయన వివరించారు.

పారిశ్రామికరంగంలో సామర్థ్యాన్ని ప్రోత్సహించేందుకు 'శ్రమసంఘీత' బహుమతి నొకదానిని ఏర్పాటుచేయదలిచారనీ, ఆ విషయమై నిర్ణయం త్వరలో జరుగగలదనీ 'జాతీయ భద్రతా' బహుమతులుకూడా నిర్ణరచేయ్దేశం వున్నదనీ శ్రీ సంజీవయ్య అన్నారు.

బొగ్గుగని పనివారలకు సౌకర్యాలు

బొగ్గుగని పనివారలకు చేయదలచిన సౌకర్యాలను శ్రీ సంజీవయ్య ఇట్లా వివరించారు. బొగ్గుగనుల సంక్షేమనిధిసంస్థ వచ్చేసంవత్సరంలో స్వతంత్రత సంస్థగా మార్చబడుతుంది. కార్మికుల నివాసార్థం చాలాచోట్ల అన్నత్రులు నెలకొల్పబడతాయి. వివిధపథకాలక్రింద 45 వేల ఇళ్లుకట్టించటానికి నిర్ణయమయింది. మహేంద్రగడ్‌లో ఒక కేంద్ర ఆస్పత్రిని నిర్మించుతారు. 6 కేంద్ర సహకార విక్రయశాలలూ, పలువాడకందారుల సహకార సంఘాలూ ఏర్పాటు అవుతాయి. ఈ కార్మికులం ఇదివరలోవుండేవిధ 'భారత్‌పగ్యాల్' యాత్రలు తిరిగి ప్రారంభింపబడుతాయి.

శ్రీ సంజీవయ్య మొదట, తమకు ముందు కార్మికమంత్రిగా వుండిన శ్రీ గుల్జారీలాల్ నందా గట్టిపునాదులు వేసి, మంచి సంప్రదాయాలు ఏర్పరచి కార్మికవర్గానికి ఆసరామైన సేవచేశారని ఆయనకు జోహార్లు అర్పించారు.

అంతకుముందు చర్చలో పక్షాలు, ప్రభుత్వమూ (ముఖ్యంగా యజమానులూ) తమ వద్ద పనిచేసేవారికి అత్యవసర పదార్థాలను తక్కువధరలకు సరఫరా చేయాలని సూచించారు. కార్మిక సంఘాలు ఎక్కువై పోటీలు పడటంవల్ల కార్మికులు దెబ్బతింటున్నారనీ, వివిధ సంఘాలు పోటీలు లేకుండా పనిచేసే విషయంలో ఒప్పందానికి రావటం మంచిదన్నారు. సాధారణ కార్మికులకి, డబ్బు, రాజకీయ పలుకుబడి మొదలైనవాటితో నిమిత్తం లేకుండా సమాజంలో గౌరవ స్థానం వుండే వాతావరణాన్ని ప్రభుత్వం ఏర్పరచాలన్నారు.

బోనస్ కమీషన్ సిఫార్సులు పేదవానికి ప్రయోజనకరమే కనుక వాటిపై ప్రభుత్వం త్వరలో చర్య తీసుకోవాలని ఒకరు అన్నారు. వ్యవసాయ కూలీల పరిస్థితులను బాగుచేసేందుకు ప్రత్యేకశ్రద్ధ వహించాలని ఒకరిద్దరు సూచించారు.

శ్రీమతి వీరమాతనేని విమలాదేవి నాలా పరిశ్రమల్లోనూ, తోటలలోనూ స్త్రీలకు పురుషులతో సమంగా జీతాలు ఇచ్చేటట్లు చేయాలన్నారు. స్త్రీల ఉద్యోగ పరిస్థితులను బాగుచేయాలన్నారు. ఆంధ్రలో గల రెండు జూట్ మిల్లులూకూడా చేనత నిర్ణయ సంఘం నిర్ణయాన్ని ఆచరణలో పెట్టలేదన్నారు.



మద్రాసులోని స్టాన్లీ వైద్యకళాశాల రజతోత్సవాలు ఈ నెల 14 వ తేదీన జరిగాయి. వీనికి ప్రారంభోత్సవంచేసిన మద్రాసు గవర్నరు శ్రీ విష్ణురామేధీ, ఈ కళాశాల వృద్ధ విద్యార్థి డాక్టర్ దొరైస్వామిమొదలియార్‌కు ఒక పతకాన్ని బహూకరించి గౌరవించారు.

సైప్రస్‌లో రక్తపాతం

అంకారా హెచ్చరిక

నైరోబి, మార్చి 19: ముందు కుదురుకున్న యుద్ధవిరమణ ఏర్పాటు ఇంకో 45 నిమిషాలకు ముగింపు అవుతుందనగా తిరిగి ఘాజిఏర్యా గ్రామంలో తిరిగి పోరాటం ప్రారంభమైంది.

రాత్రి ఆయ్యేన్నపుటికి వాయవ్య సైప్రస్‌లో పోరాటం విస్తరణ చెందుతున్నట్లు వార్తలు వచ్చాయి. ఘాజిఏర్యా కోతఖోమోలో తెదురుపోరాటాలు కొనసాగుతూనే వున్నాయి. కొత్తగా అపేగ్రామంలో 5 ఇళ్లు దగ్ధం చేయబడినాయి.

ఘాజిఏర్యా పోరాటంలో ఇద్దరు టర్కిష్ సైప్రియట్లు ఒక గ్రీకుమరణించారు.

ఈ పోరాటాన్ని గురించి టర్కీ ప్రతినిధి సమితికి ఏర్పరుచేశారు.

టర్కీ ప్రభుత్వం గూడా ఈ పోరాటాన్ని గురించి సమితి కార్యదర్శికి తన ఆందోళనను తెలియజేసింది, వివిధ శాంతి సేన అధికారులకు, బ్రిటిష్ అమెరికన్ రాయబారులకు గూడా అంకారా ప్రభుత్వం ఈవిషయాన్ని తెలియజేసి, ఈ రక్తపాతంవల్ల ఏర్పడగల ప్రమాదాన్ని గూర్చి హెచ్చరిక చేసింది.

కలకత్తాలో విద్యార్థుల ప్రదర్శనలు: 51 మంది అరెస్టు

పెక్కుచోట్ల లాఠీఛార్జి: బాష్పవాయు ప్రయోగం: విద్యాలయాల మూసివేత

కలకత్తా, మార్చి 18: విద్యార్థి వర్గాలమధ్య, విద్యార్థులు-పోలీసుల మధ్య నేడు నగరంలో పేర్వేరు ప్రాంతాలలో జరిగిన సంఘర్షణల సందర్భంలో 51 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలు మూసివేయబడినవి.

గత జనవరిలో జరిగిన మతకలహాలను ఆణచడానికి పోలీసులు కాల్పులుజేయగా ఒక కాలేజి విద్యార్థి మరణించిన సంఘటనగురించి న్యాయవిచారణ జరిపించాల్సిందిగా కోరుతూ ఐక్యవిద్యార్థి సంఘటన ఒక విజ్ఞప్తిచేసింది. నేటంతే విద్యార్థిజట్లు నగరంలో తిరుగుతూ స్కూళ్లను, కాలేజీలను, మూసివేయించాలని ప్రయత్నించాయి. దీనిని వ్యతిరేకించిన విద్యార్థులు ఘర్షణకుదిగారు. పోలీసులతోకూడా తలపడడం జరిగింది. రాళ్లు విసరడం, పొడబుర్రు, టపాకాయలు విసరడువంటి అల్లర్లు సంభవించాయి. 12 మంది పోలీసులు సహా 23 గురికి గాయాలుతగిలాయి.

పోలీసులు మూకలను చెదరగొట్టేందుకు బాష్పవాయువు ప్రయోగించారు. లాఠీ ప్రయోగం కూడా చేశారు. పాయింట్రంలోగా 40 సంఘటనలు జరిగాయి. ఆడపిల్లల స్కూళ్లఎదుట, ప్రెసిడెన్సీ కాలేజి ఎదుట ప్రదర్శనలు జరుపుతున్న విద్యార్థులను లాఠీలతో చెదరగొట్టవలసి వచ్చింది. ప్యాటిన్‌చర్చి కళాశాల లేబొరేటరీ కొంత భాగం దగ్ధమైనది. ఆ కాలేజి విద్యార్థులు ప్రదర్శనలోచేర నిరాకరించారు.

నగరంలోని ప్రస్తుత పరిస్థితిదృష్ట్యా కలకత్తా, గారియా, హావురా, ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలను, కళాశాలలను, రేపటి నుంచి వారంరోజులపాటు మూసివేస్తున్నట్లు విద్యాశాఖ డైరెక్టరు ఒక ప్రకటనచేశారు. ఇతర పాఠశాలలకు, కాలేజీలకు, కూడా ఇట్టి సూచనే చేశారు.

బెలారియా సంఘటన: ప్రతిపక్షాల ఖండన

నేరస్థులను శిక్షించాలి: ముఖ్యమంత్రి హెచ్చరిక

కలకత్తా, మార్చి 18: బెల్గారియా వద్ద మొన్న కార్మికులపై జరిగిన మారుతకాన్పు శాసనసభలో అన్నిప్రతిపక్షాలు నేడు తీవ్రంగా ఖండించాయి. నేరస్థులను పట్టుకుని శిక్షించాలని గట్టిగా కోరాయి.

ప్రతిపక్షనాయకుడు శ్రీ జ్యోతిబాసు మాట్లాడుతూ ఈ దారుణానికి పూనుకున్నవారు శేషం భాలేగాక తూర్పుపాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాకులకుకూడా శత్రువులని చెప్పారు. శ్రీమతి భట్టాచార్య (ఆర్. ఎస్. పి.) శ్రీ హేమంత కుమారబసు (ఫార్వర్డ్ బ్లాక్) శ్రీ బానాజీదాసు మహాపాత్ర (పి. ఎస్. పి.) శ్రీ గిరీశ్ మహాతో (లోక్ సేవక సంఘ) శ్రీ కనయిపాల్ (ఆర్. సి. పి. ఐ.) శ్రీ విజయ్‌బెనర్జీ (స్వ) వ్రసంగిస్తూ శ్రీ జ్యోతిబాసును సమర్థించారు.

కాంగ్రెసుపార్టీ డిప్యూటీ చీఫ్ విప్ శ్రీ విజేశ్‌సేన్ మాట్లాడుతూ కాశ్మీరు సమస్యను పాకిస్తాన్ సమితికి నివేదించినప్పుడల్లా అట్టి సంఘటనలు ఇక్కడ జరగడం అశ్చర్యకరమన్నారు, ప్రభుత్వం వివరంగా దర్యాప్తు చేయించాలని కోరారు.

ముఖ్యమంత్రి శ్రీ పి.సి. సేన్ అమాయకులు హత్య గావింపబడినందుకు విచారం వెల్లడించారు. ఇది రాష్ట్రపిపాసేగాక తూర్పు పాకిస్తాన్ అల్పసంఖ్యాకులకుకూడా ప్రమాదం తెచ్చిపెట్టగలదని మాచించారు. రాష్ట్రంలోని అల్పసంఖ్యాకులు తమకు భద్రతకలదని భావించడమే తమ ఆశయమన్నారు. తూర్పు పాకిస్తాన్ అల్పసంఖ్యాకులకు హాని కలిగించే ఏ పనికీ పూనుకోరాదని చెప్పారు.

ఈ దాడిలో మొత్తం 21 మంది చనిపోయారు.

గ్రోమికో పథకానికి అమెరికా తిరస్కృతి

అణ్వస్త్ర యుద్ధ ప్రమాదం ఎక్కువవుతుంది

జెనీవా, మార్చి 17: పూర్తి నిరాయుధీకరణ సాధించబడేవరకు అమెరికా రష్యాలు సంయుక్తంగా "అణ్వస్త్ర గగనరక్షకవచం" ఏర్పరచాలన్న సోవియెట్ పథకాన్ని అమెరికా తోసివుచ్చింది.

అమెరికా ప్రతినిధి శ్రీ ఎడ్లియన్ ఫిషర్ నేడు నిరాయుధీకరణ సమావేశంలో మాట్లాడుతూ ఈ పథకం వల్ల అణ్వస్త్రాలు లేని దేశాలకు మరింత ప్రమాదం ఏర్పడగలదని హెచ్చరించారు.

నిరుడు శ్రీ గ్రోమికో ప్రతిపాదించిన ఈ పథకంపై ఇంతటి తీవ్ర విమర్శను అమెరికా ఇంతవరకు చేసివుండలేదు. "పాశ్చాత్యులు గ్రోమికో పథకానికి వ్యతిరేకులు కారు. అసలు నిరాయుధీకరణకే వ్యతిరేకులు. అందుకే ఈ సమావేశం ఇలా తెమలకుండా సాగుతున్నది. నిరాయుధీకరణ సాధించేదశలో నా పథకం అణ్వస్త్ర యుద్ధం జరుగకుండా సరియైన రక్షణనిస్తుంది." అని శ్రీ గ్రోమికో చెప్పారు.

శ్రీ ఫిషర్ మాట్లాడుతూ గ్రోమికో పథకాన్నుసరించి మూడవదశ సమాప్తం చెందే సమయం వచ్చేసరికి అమెరికా రష్యాలు మినహా మిగతా అన్ని దేశాలు పూర్తిగా నిరాయుధమై వుండగలవని, ఇక మిగిలిన ప్రపంచానికి భద్రత ఏ తీరున వుండగలదని ప్రశ్నించారు. పైగా ప్రాక్పశ్చిమాల బలాబలాలో ఎగుడుదిగుడులకు కూడా ఈ పథకం కారణమవుతుందని మాచించారు. నిరాయుధీకరణ తనిఖీకి, తగుఆదుపుకు అవకాశాన్ని ఈ పథకం కల్పించడంలేదన్నారు. అంతర్జాతీయ సమాజంలో నిరంకుశత్వానికి, కల్లలానికి, ఇతోధిక అవకాశం కల్పిస్తుందని హెచ్చరించారు.

28 రాజ్యాల అంతర్జాతీయ సంఘంలో భారత ప్రతినిధి శ్రీ కె. కృష్ణారావు మాట్లాడుతూ అంతర్జాతీయ శాంతియుత ప్రయోజనాలకు వాడుకోవాల్సిన మాత్రాన్ని సమితి సర్వప్రతినిధిసభ ఆమోదించాలని సిఫార్సు చేయవలసిందిగా కోరారు. నందేహాస్పదమైన ఒక వివాదాస్పదము అయిన ప్రయోగాలు చేసేముందు 7 రాజ్యాల సలహామండలిని సంప్రతించాలని చెప్పారు.

టెక్సాస్ గవర్నర్‌కు బెదరింపు లేఖలు

డల్లాస్, మార్చి 18: అధ్యక్షుడు కెనెడీ హత్యచేసినట్లుగా ఆరోపించబడిన లీహార్వే ఆస్వాల్డ్‌ను వంపినందుకు జాక్ రూబీకి గల శిక్షవివరాలను డల్లాస్ న్యాయస్థానం మరణశిక్ష విధించిన దరిమిలా, తమను చంపుతామని బెదరిస్తూ పలువురు వ్యక్తులనుంచి ఉత్తరాలు వచ్చాయని టెక్సాస్ గవర్నర్ శ్రీజాన్ కొన్నాలీ నేడు ఇక్కడ వెల్లడించారు.

పంచాయతీ ఎన్నికల కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 19: వచ్చేనెలకు, పంచాయతీ రాజ్యమంత్రి డాక్టరు యం. చెన్నారెడ్డి ఈ నెల 13 వ తేదీన శాసనసభలో చేసిన ప్రకటనమేరకు మొదటిబట్టు పంచాయతీలకు మే 29 వ రెండవబట్టుకు మే 31 వ మూడవ జట్టుకు జూన్ 2 తేదీన. నాల్గవ జట్టుకు జూన్ 4 వ, ఆరవ జట్టుకు జూన్ 6 వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

(16 వ తేదీ ఆంధ్రపత్రిక 6 వ పేజీ 3 వ కాలములో పంచాయతీ ఎన్నికల తీర్పుకలో మూడుపేరాస్థానే పై వివరణను గమనించవలసిందిగా పాఠకులను కోరుతున్నాం. (సం)

పి. ఎస్. పి. మహాసభ

న్యూఢిల్లీ, మార్చి 19: ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ మహాసభ మేలో రామ్‌ఘర్ (బిహార్)లో జరుగుతుంది.

ఏలూరుకు అనంతపురం నిల్వ బియ్యం సప్లయి

రవాణాలో రైల్వేవారి తాత్సారం: చౌకడిపోల శోచనీయ స్థితి

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, మార్చి 19: ఏలూరు పట్టణానికి ప్రభుత్వం వారు 18 చౌకబియ్యం దుకాణాలు మంజూరు చేశారు. జిల్లాకలెక్టరు గారీవార్త పట్నంలో విరివిగా ప్రకటిస్తూ ఈ దుకాణాల నిర్వహణ జిల్లా మార్కెటింగ్ ఫెడరేషన్‌వారికి అప్పగించారు. అయితే, ఈ దుకాణాలు ఏర్పాటు చేయడంలోనే, వీటిలో పట్టణం జనాభాలో 100కి 70మందికి మాత్రమే, బియ్యం సరఫరా చేసేందుకు అద్దెనా నెలలో వారానికి మాత్రమే సరిపడే బియ్యం సరఫరా చేసేట్టు ఏర్పాటు చేశారు. ఈ పని వలన ఎట్టణంలో బియ్యం ధర తగ్గుతుందని అధికారుల ఆశ.

ఈ వారం రోజుల నష్టంకి 270టన్నుల బియ్యం అవసరమని అంచనా వేయబడింది. ఈ దుకాణాల నిమిత్తం కేంద్రప్రభుత్వం వారు, మొదటినెల కోటా 270టన్నుల బియ్యం అనంతపురం జిల్లా తిమ్మనపర్తి గోదాముల నుండి, తెప్పించుకో వలసిందని ఉత్తర్వు ఇచ్చారు. ఆ ప్రకారం తిమ్మనపర్తిలో జనవరి 17న బియ్యం వాగెన్లలో రవాణా చేశారు. బియ్యానికి ఫెడరేషన్‌వారు సొమ్ము కట్టారు. ఎట్టకేలకు ఫిబ్రవరి ప్రారంభంలో 66టన్నుల బియ్యం లభించగా 3 వాగెన్లు ఏలూరు వచ్చాయి. ఈ బియ్యంలో జిల్లాకలెక్టరు గారు ఫిబ్రవరి 18వ తేదీన చౌకబియ్యం దుకాణాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ 66 టన్నులూ 2రోజులలో దుకాణాలలో అమ్మబడింది. తిరిగి ఆ రోజు లగాయితూ, ఈ రోజు వరకూ ఆవగా నెలరోజులుగా దుకాణాలు మూతబడి వున్నాయి. ఈ దుకాణాలు నిర్వహిస్తున్న పెడరేషన్‌వారు వీని అద్దె, సిబ్బంది ఖర్చుక్రింద ప్రతిరోజూ రు 80. లు ఖర్చు భరించి, దుకాణాలు మూసివేయుచు తున్నారు.

దీని విషయమై విచారిస్తే, తిమ్మనపర్తి నుండి మరికొన్ని వాగెన్లు బియ్యం (ఫిబ్రవరి నెల కోటా తాలూకు) తాడేపల్లి స్టేషను వరకూ, నెలరోజుల క్రిందనే వచ్చి అక్కడ మీటరుగేజి రైలుమార్గం నుండి, బ్రాడ్‌గేజి రైలుమార్గం పైకి బదలాయించేవారు లేక అలాగే నిలువ ఉండి పోయాయనీ, ఈ బదలాయింపు జేయవలసిందని, పశ్చిమ గోదావరిజిల్లా అధికారులు, రెవెన్యూశాఖవారు, పెడరేషన్‌వారు రైల్వే అధికారులకు చేసిన విన్నపాలు పలించలేదని వాటికి ఎప్పుడు మోక్షం లభిస్తుందో తెలియదనీ తెలుస్తోంది. ఈలోగా పేదప్రజలు ప్రతిరోజూ దుకాణాలకు రావడం హాతాశులై తిరిగి పోవడం జరుగుతోంది.

జిల్లాలో అందుబాటులోనే ప్రభుత్వం తాలూకు ధాన్యం పెద్ద మొత్తంలో నిల్వ యుండగా, 6 జిల్లాలు దాటి అనంతపురం నుండి, రెండు విధాల రైలు మార్గాలు దాట వలసిన పరిస్థితిలో బియ్యం కోటా యించడం, ప్రజలకు బియ్యం క్రమంగా సరఫరా చేసే ఉద్దేశంతో జేయబడినేనా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

జిల్లా కలెక్టరు ఈ ఇబ్బందులు గమనించి, జిల్లాలో 100కి 40 వంతున బియ్యం పద్ధ నుండి సేకరింపబడే ధాన్యం ఈ దుకాణాలకు, సహకార సంస్థలకు సరఫరా చేసి వాని ద్వారా ప్రజలకు అందజేయ నివ్వవలసిందని కోరినారని, దానిపై ఉత్తర్వులు రాలేదనీ తెలుస్తోంది. ఈలా చేస్తే, నెయ్యి టన్నుల బియ్యం నిలువ చేసే గోదాము తాము ఏర్పాటు చేయటానికి సిద్ధమని పెడరేషన్ వారు కూడా తెలిపారట.

భారతదేశం జాతీయఋణం 1963 మార్చి 31 నాటికి రు 7621 కోట్లు

న్యూఢిల్లీ, మార్చి 18: భారతదేశం జాతీయఋణం 1963 మార్చి 31 నాటికి మార్కెట్టులో చేసిన అప్పులు రు 2871 కోట్లతోసహా రు 7621 కోట్లుగా వున్నట్లు లోక్ సభ తాలూకు పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ నివేదికలో వెల్లడి చేయబడింది.

ఈ నివేదికలో పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ కొన్ని సలహాలుగూడా ఇచ్చింది. 1)ప్రభుత్వం చేసే అప్పులను గురించి పార్లమెంటు ఆమోదాన్ని సంపాయించడానికి ఇతర ప్రజాస్వామ్య దేశాలు అనుసరిస్తున్న పద్ధతులను కేంద్ర ఆర్థికశాఖ పరిశీలన చెయ్యాలి. (2) ప్రభుత్వం చేసే అప్పులకు ఒక పరిమితిని నిర్ణయిస్తూ పార్లమెంటు ఒక చట్టాన్ని చెయ్యాలి.

ప్రాథమిక పాఠశాలల టీచర్లకు శిక్షణాసంస్థ

బెంగుళూరు, మార్చి 18: ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు, బోధనా పద్ధతులలో శిక్షణ నిచ్చే నిమిత్తము ధార్వాడ్‌లో విద్యాసంస్థ (ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్) ఏర్పాటు చేయబడుతున్నది. ఈ విద్యాసంస్థకు ఉపరాష్ట్రపతి డా. జాకీర్‌హుస్సేన్ జూలైలో ప్రారంభోత్సవం చేస్తారు. ప్రాథమిక విద్యకు సంబంధించిన పరిశోధనలను కూడా ఈ విద్యాసంస్థ జరుపుతుంది.

మేలో కెయిరోకు కృశ్చేవ్ ఆగమనం

కెయిరో, మార్చి 18: రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ మేనెలలో కెయిరోకు వస్తారని, వచ్చే పదిరోజులో, 15 రోజులో గడుపుతారని కెయిరోరేడియో ప్రకటించింది.

ఖట్మాండు లాసారోడ్డు

నేపాల్ రాయబారి వివరణ

లండన్, మార్చి 17: ఖట్మాండు—లాసా రోడ్డు మూడు నాలుగు సంవత్సరాలలో పూర్తి అవుతుందని, అందువల్ల నేపాల్‌కు రాజకీయంగాను ఆర్థికంగాను కూడా లాభాలు కల్గుతాయని ఇచ్చట నేపాల్ రాయబారి శ్రీ కాళీప్రసాద్ ఉపాధ్యాయ నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

ఈ రోడ్డు తాలూకు సర్వేపనులు పూర్తి అయినాయని నిర్మాణపు పనిని ప్రారంభించడానికి చైనా సాంకేతికులు నేపాల్ చేరుకున్నారని గూడా ఆయన చెప్పారు.

ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే చైనాతో వ్యాపార సంబంధాలను పెంపొందించుకునేందుకు వీలు కల్గుతుందని, అంతేగాక నేపాల్ ఉత్తర ప్రాంతాలలో నివశిస్తున్నవారికి ప్రభుత్వం సహాయం చేయగల అవకాశాలు ఏర్పడతాయని గూడా ఆయన అన్నారు.

నేపాల్‌మీద చైనా దండయాత్రకు దిగదన్న అభిప్రాయాన్ని ఈ సందర్భంలో శ్రీ ఉపాధ్యాయ అభివ్యక్తం చేశారు. ఒకవేళ అట్లా దాడి చెయ్యాలన్న భావం చైనాకు కల్గితే, అందుకు ఈ రోడ్డులో వారికి నిమిత్తం లేదని విశదంచేశారు.

నేపాల్ రక్షణ బలాభివృద్ధికి ఆంగ్లో—అమెరికన్ మండలం సహాయం చేస్తున్నందుకు ఆయన ధన్యవాదాలు తెల్పారు.

శ్రీ ఉపాధ్యాయ ఇంకా ఇట్లా అన్నారు: "ఇప్పుడు ఈ లాసా రోడ్డు మూలంగా నేపాల్‌కు చైనా వల్ల పైనికంగా వచ్చే ప్రమాదం ఏమీ లేదు. చైనావారు మాకు సోదరులు. వారు మా మీద దాడికి దిగుతారని మేము భావించడం లేదు. అయితే భారత దేశం మీద దాడిచేయడానికి చైనా పూనుకునే పక్షంలో, చైనావారు ఈ నేపాల్—టిబెట్టు రోడ్డును ఉపయోగించరనే ఆశిస్తున్నాము. భారత దేశంమీద చైనా దండయాత్ర చెయ్యాలంటే ఆ దండయాత్రను సాగించేందుకు మార్గాలు చాలా ఉన్నాయి. అందువల్ల ఈ రోడ్డు మూలంగా సైనిక ప్రమాదం సంభవించే అవకాశం వున్నదని నేను అనుకోడం లేదు.

గురు గోవిందసింగ్ శివాజీలపై అవాకులు

భుట్టో అప్రస్తుత ప్రేలాపన

సమితికార్యస్థానం(న్యూయార్కు) మార్చి 19: సిక్కుపీఠాధిపతి గురు గోవిందసింగు, మరాఠ్రాష్ట్రీ పీఠాధిపతి శివాజీ యుద్ధ పిపాసులని పాక్ విదేశాంగమంత్రి భుట్టో మొన్న భద్రతామండలిలో అన్నారు.

వారిరువురూ ముస్లిములపై పోరాడి, ముస్లిముల చేతులో పరాజితులై పారిపోయారని కూడా ఆయన అన్నారు.

భారతదేశం చేస్తున్న పనులూ, భారత నాయకులు చేస్తున్న ప్రసంగాలూ కాశ్మీర్‌లో శాంతికి భంగంకలిగించేవిగా వున్నవంటూ, శ్రీ భుట్టో ఆ మధ్య భారత పునరావాసశాఖ మంత్రి మెహర్‌చంద్ ఖన్నా చేసిన ఒక ఉపన్యాసాన్ని పేర్కొన్నారు. ఆ ఉపన్యాసంలో శ్రీ ఖన్నా, భారతదేశానికి పాకిస్తానే ప్రధమ శత్రువనీ, గురు గోవిందసింగు, ఛత్రపతి శివాజీల అడుగుజాడలలో నడవాలని విద్యార్థులకు ఉద్బోధించినట్లు శ్రీ భుట్టో పేర్కొన్నారు. చైనాతో సంఘర్షణ సందర్భంలో కూడా భారతదేశీయులు 'భారత వీరులలో ఆ యుద్ధపిపాసులనే ప్రజలకు ఆదర్శంగా' మాపారని శ్రీ భుట్టో అన్నారు.

రాబడిపన్ను ఎగవేత ఆరోపణ

దర్యాప్తు ఆలస్యం గురించి లోక్‌సభలో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, మార్చి 19: ఢిల్లీలో ఒక ప్రచురణాలయం భాగస్వామి రాబడిపన్ను ఎగవేతపన్న ఆరోపణపై దర్యాప్తు ఆలస్యమవుతూండటం గురించి లోక్‌సభలో నేడు ప్రశ్నలు వచ్చాయి.

రాబడిపన్ను నియమాలు శాఖకు ఆ వ్యక్తిమీద అభిమానం లేదనీ, దర్యాప్తు ఆలస్యం అవడం వల్ల కట్టవలసివున్నట్లు తేలితే అదివసూలు చేయబడుతుందని ఆర్థికమంత్రి టి. టి. కృష్ణమాచారి అన్నారు.

పండిత్ డి. గోపాలాచార్యులవారి
శివామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
మంగళగిరి

సరిహద్దు అతిక్రమణకు పాక్ శుష్కప్రయత్నాలు

జమ్మూ, మార్చి 20: రెగ్యులర్ పాక్‌సైన్యాల సహాయంతో మంగళవారం రాత్రి పాకిస్తానీలు భారత సరిహద్దులోనికి ప్రవేశించటానికి పట్టుదలగా మూడు శుష్కప్రయత్నాలు చేశారని అభిజ్ఞవర్గాల ద్వారా తెలిసింది. వారు జమ్మూ రాష్ట్రంలోని పర్గ్వాల్ ప్రాంతంలో మూడుచోట్ల యుద్ధవిరమణ శ్రేణిని దాటిరావటానికి ప్రయత్నించారు.

సరిహద్దు రక్షణ పోలీసులు వారి ప్రయత్నాలను నిమ్మ చేశారు.

మొదట సుమారు 25 మంది పాకిస్తానీలు 'భల్వా మొలు' గ్రామంలోనికి ప్రవేశించటానికి యత్నించారు. కాని సాయుధ పోలీసులు వారితో తలపడటంలో వారు కంగారుగా పారిపోయారు.

ఆ బృందమే మళ్లా ఒక సమీపగ్రామంలో ప్రవేశించటానికి ప్రయత్నించింది. కాని పోలీసు గస్తీ బృందాలు వారిని తరిమేశాయి. ఉభయులు కాల్పులు పాల్పడినాక పాకిస్తానీలు వెనక్కు మళ్లారు.

రాత్రి మంకే బృందం కుతియన్‌లోని సరిహద్దు స్థావరాలలో ఒక దానిపై దాడి చేసింది. సరిహద్దు పోలీసులు కాల్పులు జరపటంతో వారు తిరోగమించారు.

సరిహద్దుల రక్షణ ఏర్పాట్లు

షిల్లాంగ్, మార్చి 20: రక్షణపనులకు అవసరమైతే సరిహద్దు సమీపంలోని కొన్ని ప్రాంతాలనుంచి ప్రజలను ఖాళీ చేయించవచ్చునని దేశీయ వ్యవహారాలమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అన్నట్లు తెలిసింది.

అస్సాం శాసనసభ కాంగ్రెసుపక్షం వారు శ్రీ నందాను కలుసుకొని సరిహద్దున తీసుకోవలసిన చర్యల గురించి ఒక మహజరు సమర్పించారు. దానిమీదట శ్రీ నందా ఈ మాట అన్నారట

అగ్నిప్రమాదం

హైదరాబాద్, మార్చి 18: నిన్న సాయంత్రం నుల్తాన్‌బజార్ ప్రాంతం, చౌదరి బాగ్ కాలనీలో అగ్నిప్రమాదం సంభవించి 15 పాకలు దగ్ధమయ్యాయి. అనేకమంది నిరాశ్రయులయ్యారు. శ్రీ సయ్యద్ సంబూద్ పాషన్ నాయకత్వమున 7 అగ్నిమాపక యంత్రాలు బాగ్‌కువెళ్లి 20 నిమిషాల్లో మంటలను ఆర్పారు.

విజయవాడ — శేష్‌మహల్
గుంటూరు — నాజ్ లిటిల్ బిగ్ థియేటర్
రాజమండ్రి — విజయా టాకీస్

ఆంధ్ర సంస్కృతి అభివృద్ధికి పిఠాపురం మహారాజా సేవ

సంస్మరణ సభలో ప్రముఖుల జోహార్లు

పిఠాపురం, మార్చి 19: ఆంధ్రభోజ కళాప్రపూర్ణ శ్రీపాదవేంకట కుమారమహీపతి సూర్యారావుగారు (పిఠాపురం మహారాజా) పరమపదించిన ద్వాదశాహ వందర్భంలో రాజావారి కోటలో ప్రత్యేకంగా నిర్మించిన సభా మండపంలో సంస్మరణ సభ జరిగింది. సభకు 10 వేల మందికిపైగా హాజరయారు. శ్రీ రాజావారు ఆంధ్రసాహిత్యానికి సమాజానికాసానికి, పతితజనోద్ధరణకు, విద్యాభివృద్ధికి సర్వతోముఖంగా చేసిన సేవలను ఉగ్గడిస్తూ పలువురు ప్రముఖులు ప్రసంగించారు.

సభకు తూర్పుగోదావరి జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ బి.యస్. రామమోహన్‌రావు గారు అధ్యక్షత వహించారు. ప్రముఖ స్మార్త పండితులు శ్రీయుతులు రావూరి అచ్చన్నగారు సామగాన సార్వభౌమ వేదుల సూర్యనారాయణ శాస్త్రి సోమయాజులు, ప్రభృతులు వేదపఠనం చేశారు. ఖురాన్ బైబులు కూడ పఠన చేయబడింది. ప్రముఖ విద్యావేత్త శ్రీ కంభంపాటి రామశాస్త్రి (తాతకం) గారు ప్రముఖులనుంచి వచ్చిన వందలాది సంతాప సందేశాలను చదివారు. సందేశాలు పంపిన వారిలో సర్వశ్రీ రాష్ట్రపతి రాధాకృష్ణ పండితులు, ఇందిరాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి, సర్.సి.పి. రామస్వామి అయ్యంగార్ సి. రాజగోపాలాచారి, సర్ కృష్ణయ్య, డి. సంజీవయ్య, ప్రభృతులు ఉన్నారు.

కవి పండితులు తమ శ్రద్ధాంజలిని ఘటిస్తూ, మహారాజావారి కీర్తిచంద్రికలను ప్రస్తుతించారు. సర్వశ్రీ ఆవంత్స సోమసుందర్, అల్లమరాజు సత్యనారాయణ శాస్త్రి, చిప్పాడ రామ్మూర్తి, మండపాక బ్రహ్మణీరావు, కుమారి ఆనార్కలీగారు కవితా సమర్పణ గావించారు.

అధ్యక్షులు తమ తొలి పలుకులలో "సమకాలిక చరిత్రలో అష్టదిగ్గజాలవంటి కవి పండితులను జాతికి పరిచయం చేసిన మహామహుడు పిఠాపురం రాజావారు. పాలుగంటి, చిలకమర్తి, కూచి వంటి నరసింహ త్రయాన్ని ఆంధ్రభాషకు ప్రసాదించిన కవి పోషకుడు. తెలుగు భాష సజీవంగా అలరారి వంతకాలం వారి కీర్తి చిరస్థాయిగా ఉంటుంది. వారి కృషి బహుముఖమైనది. వారు సంస్థానంలోని మారు మూల గ్రామాలకు సహితం ప్రాథమిక పాఠశాలలను నెలకొల్పి అనేక ఉన్నత విద్యాసంస్థలను స్థాపించి, ఆంధ్రలోనే కాక, బెంగాలు వంటి అన్య రాష్ట్రాలలో సహితం విద్యావిదూతగా, చిరకీర్తిని ఆరించారు. ఈ శతాబ్దపు తొలి దశాబ్దిలో పట్టాభిషిక్తులైన శ్రీ రాజావారు ఆ నాటి ఆంధ్ర దేశానికి "దేశమంటే మట్టికాదు మనుషులని" దివ్య సందేశమిచ్చిన శ్రీ గురజాడ కవితా వాణిని, గుండెల్లో పొత్తిళ్లలోనికి, బ్రహ్మ సమాజపు సవ ద్వారా, పతితజనోద్ధరణ ద్వారా శ్రీ విద్యావ్యాప్తి ద్వారా, ఎనలేని సేవచేశారు. మహాత్మాగాంధీ, హరిజనోద్ధరణ కార్యక్రమం చేపట్టక పూర్వమే హరిజన పోషణ చెలకొల్పి, కార్యాచరణ ద్వారా దేశభక్తిని రుజా చేసుకొన్న మహనీయుడు" అని జోహార్లు అర్పించారు.

తుని, శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రాజా సత్యనాథ కృష్ణరాజ బహదూర్ సభను ప్రారంభిస్తూ మహారాజా గారు ఆనాడు సంగమేశ్వరశాస్త్రివంటి మహోన్నతీకులద్వారా యావద్భారతదేశానికి ఖ్యాతి చేకూర్చారన్నారు. ఈ సంస్మరణ సభావేదికపై మహారాజాగారి జేష్ఠపుత్రికా, పుత్రులు, రాణి మంజులాదేవి, (మాజీ పార్లమెంటు సభ్యురాలు) రాజా గంగాధరరామారావు (మచ్చిలీపట్నం కవి) గారలు ఆసీనులవడం ఈ సభావిశిష్టతను చాటుతోంది" అన్నారు.

బాలశాస్త్రీకరణ తర్కవేదాంత శేఖరి బ్రహ్మశ్రీ వారణాసి సుబ్రహ్మణ్య శాస్త్రిగారు తమ గంభీరోపన్యాసంలో పిఠాపురం మహారాజ వంటి వారే విజయైన కీర్తి శేషులు. వారి పోషణలో వృద్ధి చెందిన అనేకానేక అనితర సాధారణమైన వానిలో ఆర్షశాస్త్ర సముద్ధరణము ఒక మహోద్యమం. ఆంధ్ర దేశంలో లుప్తమవగా మిగిలిన ఆర విద్యా నిపుణులైన వారిని జీవితాంతమూ ఏ లోటూ రాకుండా పోషించారు. శాస్త్ర విద్యలో పరీక్షలు విజయదశమికి ఏర్పరచి బహుమానములు, వార్షికములు ఇచ్చుటద్వారా ఆద్వితీయ ప్రోత్సాహాన్ని కలిగించారు. శ్రీపాద లక్ష్మీనరసింహ శాస్త్రి గారు పిఠాపురం సంస్థాన పండితులని తెలియగానే, పండిత మదన మోహనమాలవ్య వంటివారు స్వయంగా గొడుగు పట్టి సత్కరించారంటే శ్రీ వారి విద్యా ఔన్నత్యం తెల్పుతున్నది. సంస్థాన పండితులకు దేహ అనే దుర్గతి లేకుండా ఆర్ష విజ్ఞానాన్ని అజరామరంగా బ్రతికించినవారయారు" అన్నారు.

శ్రీ మాడభూషి భావనాచార్యులు మహారాజావారి పట్ల పీఠికాపుర సంస్థాన ప్రజలకుగల కృతజ్ఞతా హృదయాన్ని ప్రతిబింబించే, సుదీర్ఘమైన తీర్మానాన్ని పఠించి సభికుల హర్ష ఆమోదాలను పొందారు.

సామర్లకోట శాసన సభ్యులు మహమ్మదు ఇస్మాయిల్ మాట్లాడుతూ "లార్డు వెల్లింగ్‌టన్ పిఠాపురం రాజావారికి మహారాజా బిరుదు ఇచ్చి ఉండుగాక, కాని మహారాజ శబ్దాన్ని సార్థకమొనరించుకుందుకు పట్టాభిషిక్తులైన మరుక్షణంనుంచి, మహారాజావారు ప్రయత్నిస్తూనే ఉన్నారనడానికి వారి జీవిత చరిత్రనుంచి, ఎన్ని అయినా ఉదాహరణ శివ్వవచ్చు అన్నారు. దక్షిణాఫ్రికాలో మహాత్మాగాంధి పీడిత జనోద్ధరణ కార్యక్రమం చేపట్టినప్పుడు పిఠాపురం మహారాజావారు 15 వేల రూపాయలు విరాళమిచ్చి గాంధి గారికి తోడ్పడ్డారు. యావదాంధ్ర ముస్లిం జాతీయుల తరపున నేను మహారాజావారికి జోహార్లు అర్పిస్తున్నాను" అన్నారు.

శ్రీ ఆవధరాల సూర్యారావుకూడా ప్రసంగించిన తర్వాత శ్రీ వోలేటి అచ్యుత రామచంద్రమూర్తి మాట్లాడుతూ, పీఠికాపుర సంస్థానాధీశుని అభ్యుదయాన్ని గూర్చి మా పితృపాదులు శ్రీ పార్వతీశకవిగారు వీకాంత సేవలో "శ్రీ విలాసంబుతో చిద్విలాసంబు" అన్న గీతంలో ధ్వనింపజేశారు. అటే మా సూర్యాస్తమయ గీతంలో సూర్యరాయ అస్తమయం చక్కగా నిరూపితమైంది" అని ఉదహరించారు.

ఆనంతరం మండల కాంగ్రెస్ తరపున దిట్టకవి వెంకట్రామయ్యగారు, తూ. గో. జిల్లా హరిజన సంఘం తరపున శ్రీ పాకా సూర్యచంద్రరావు గార కాకినాడ కాలేజీ ఉపాధ్యాయుల తరపున పి.వి. సూర్యారావు గారు, శాసన సభ్యులు శ్రీ రేమెళ్ల తిరుపతిరావుగారు తమ కృతజ్ఞతాంజలి ఘటించారు. శ్రీ భావనారిగారి వందన సమర్పణతో సభ ముగిసింది. సభలో సుమారు వేయిమంది మహిళామణులు పాల్గొన్నారు.

కాకినాడ సభలో జోహార్లు

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, మార్చి 18: "కాకినాడలో వైద్యకళాశాల స్థాపన పిఠాపురం మహారాజా కీ. శే. శ్రీ సూర్యారావు బహదూర్ వారి వల్లనే సాధ్యమైంది. ఆంధ్రలో సాంఘిక సంస్కరణ, దానోద్యమాలన్నిటికి ఆయన పోషకులు. ఈ శతాబ్దం మొదటి పాతికేళ్ల చరిత్రలో ఉత్తమమైన దానిలో కీర్తిశేషులైన పిఠాపురం మహారాజా వారి జీవితం ఒక భాగం" అని స్థానిక రంగరాయ వైద్యకళాశాల, డైరెక్టరు డా. ఎం. పి. కృష్ణారావు నిన్న ఇక్కడ పి. ఆర్. ప్రభుత్వ కళాశాల ఆవరణలో జరిగిన సంతాప సభలో మాట్లాడుతూ జోహార్లు అర్పించారు.

కాకినాడ పౌరసంఘం ఏర్పాటు చేసిన ఈ సభకు డా. లక్కరాజు సుబ్బారావు అధ్యక్షత వహించారు. పి. ఆర్. కాలేజి మాజీ ప్రిన్సిపాల్ శ్రీ పి. శ్రీరామన్ సదస్యులకు స్వాగతంచెప్పారు.

డా. లక్కరాజు సుబ్బారావు తమ అధ్యక్షోపన్యాసంలో ఇలా అన్నారు: "పిఠాపురం మహారాజా వారి ఎస్టేటును తీసుకున్న ప్రభుత్వము — మహారాజా వారు ఉపకారబుద్ధితో ప్రారంభించి నిర్వహించిన అనాథ శిశురక్షణ శాలలు, గృహాలు లాంటి లోకోపకారియైన సంస్థలను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం శోచనీయము. కీ. శే. పిఠాపురం మహారాజా వారి పోషణ క్రింద, కీ. శే. బ్రహ్మర్షి వెంకట రత్నం నాయుడు గారి పర్యవేక్షణ క్రింద పి. ఆర్. కాలేజి ప్రథమశ్రేణి కళాశాలగా అభివృద్ధి చెందినది. విద్య, సాంఘిక సంస్కరణ రంగాలలో ఆంధ్రులు కీర్తిశేషులైన మహారాజా వారికి చాలా ఋణపడి వున్నారు. ఆ కాలంలో హరిజనులకు, బాలికలకు ఉచితంగా విద్యను బోధించినది, దేశంలోకంతా పిఠాపురం మహారాజా కళాశాల ఒక్కటే. ఇది వెంకటరత్నం నాయుడు గారి పర్యవేక్షణలో జరిగింది. 1919లో అనాథ శిశురక్షణాలయం భవనాలకు గవర్నర్ ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో గవర్నర్‌కు మధ్యము యివ్వటాన్ని మహారాజా వారు అనుమతించలేదు. ఈ విషయంలో ఆయన చాలా ధైర్యంతో వ్యవహరించారు. తమ ఎస్టేటును ప్రభుత్వం తీసుకున్న తరువాత కూడా విద్యావిషయంలోను, లోకోపకార సంబంధమైన కార్యకలాపాలలోను, ఆయన ఆసక్తి ఏమాత్రము తగ్గలేదు. తెలుగు నిఘంటువుకు ఆయన మూలపురుషులు; పోషకులు. సంగీతము, తదితర లలితకళలను పోషిస్తున్నందుకు కీ. శే. మహారాజావారిని రవీంద్రనాథ్ టాగూరు ప్రశంసించారు."

శ్రీయుతులు చిలుకూరి సాంబయ్యశాస్త్రి, ప్రా. కీర్తిధరంటు. భాస్కరరావు. (ఎం. ఎల్. ఏ.) కె. శటగోపం, బి. సన్యాసిరావు, తారకం, ఎం. సత్యనారాయణవర్మ, డా. సి. వి. రామారావు, జ్ఞానానందకవి మీరయ్య, సి. సీతారామమూర్తి, కుమారి సీత తదితరులు కీర్తిశేషులైన పిఠాపురం మహారాజా వారికి జోహార్లు అర్పిస్తూ ప్రసంగించారు.

రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్, శ్రీమతి ఇందిరాగాంధి, పశ్చిమబెంగాల్ గవర్నర్ శ్రీమతి పద్మజానాయుడు, మైసూరు మహారాజా, శ్రీమతి సుచేతకృపాలానీ, శ్రీయుతులు ఎం భక్తవత్సలం, సి. రాజగోపాలాచారి, సి. సి. రామస్వామి అయ్యర్, సి. డి. దేశముఖ్, జయప్రకాశ్ నారాయన్, సి. వి. జి. రాజు, బ్రహ్మానందరెడ్డి, మహారాజ కుమార్‌విజ్జీ, భావనగర్ మహారాజా శ్రీమతి విజయలక్ష్మి పండిట్ తదితర ప్రముఖులు పంపిన సందేశాలను శ్రీ తారకం చదివారు.

పిఠాపురం మహారాజా వారి జ్యేష్ఠపుత్రుడు శ్రీ ఆర్. వి. ఎం. జి. రామారావు, కుమార్తె మంజులాదేవి, ఆమె కుమారుడు సభావేదికపై కూర్చున్నారు. మహారాజా వారి మృతికి సంతాపాన్ని వెల్లడిస్తూ సభ తీర్మానించింది.

కీ. శే. మహారాజా వారు కాకినాడలో ప్రారంభించిన అనాథ శిశురక్షణాలయమును పూర్వం వలెనే నిర్వహించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ కాకినాడ పౌరసంఘం మరొక తీర్మానాన్ని చేసింది. కీ. శే. పిఠాపురంమహారాజా వారి స్మారకార్థం ప్రతిసంవత్సరం మార్చి 16వ తేదీన వేదలకు అన్నదానం చేసేందుకు తీర్మానించినట్లు అన్నదాన సమాజం ప్రకటించినది. శ్రీ మాదిరెడ్డి. సీతారామయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.

శాసనసభలో ప్రశ్నోత్తరాలు:

ఇంటిపనులకు ఆఖరు శ్రేణి ఉద్యోగుల వినియోగం

హైదరాబాద్, మార్చి 18: ఆఖరుశ్రేణి ఉద్యోగులను ఇంటి పనులకు వినియోగమును నిషేధిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఉత్తరువులు జారీచేసినట్లు నేడు ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ఈ ఉత్తర్వుకు బహుళ ప్రచారము ఇవ్వబడిందని, ఉల్లంఘనలు ఉంటే వానిని ప్రభుత్వం దృష్టికి తీసుకొని రావలసిన బాధ్యత ఉద్యోగులదే నని, అదుపులు ఏర్పాటు చేయడము సాధ్యంగాదని ఆయన అన్నారు.

ఉద్యోగకాలం పొడిగింపు

పై ఉద్యోగాలలో ఉన్న ప్రభుత్వోద్యోగుల ఉద్యోగ విరమణ వయస్సు 55 సంవత్సరాలనీ, ఆఖరుశ్రేణి వారికి విరమణ వయస్సు 60 అనీ, అయితే ప్రజాహితమన్నిబట్టి ఉద్యోగ కాలమును పొడిగించే అధికారము నిబంధనల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఉందనీ ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి చెప్పారు. గత మూడేళ్లలో 27 మంది ఉద్యోగ కాలమును పొడిగించినట్లు తెలియజేశారు.

హైకోర్టు సిబ్బందికి సంబంధించిన నియామకాలు ఆంధ్రప్రదేశ్ సర్వీసు కమీషన్ ద్వారా జరుగవని, హైకోర్టువారే చేస్తారని శ్రీ నాదిలాల గోపాలకృష్ణయ్యకు ముఖ్యమంత్రి చెప్పారు.

సర్కస్‌లకు వినోదం పన్ను మినహాయింపు

శ్రీ ఎ. సర్వేశ్వరరావు ప్రశ్నకు సమాధానము ఇస్తూ రాష్ట్ర సంతటా సర్కస్ ప్రదర్శనాలను వినోదమునన్ను నుండి మినహాయించినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

మానయ్య మరణంపై సి. ఐ. డి. దర్యాప్తు

ముఖ్యమంత్రి శ్రీ కాను బ్రహ్మానందరెడ్డి శాసనసభలో శ్రీ నాగిరెడి ప్రశ్నకు సమాధానమిస్తూ మానయ్యను అరెస్టుచేసి జైలులో జరిగిన చోరీ విషయమై అచూచాతీయ దముల్లో అక్రమంగా నిర్బంధించి కొట్టినందిన దళాలు బాగా ఉన్నట్లు, ఈ కేసును ఇంకా దర్యాప్తు నిమిత్తము సి. ఐ. డి. కు అప్పగించాలని విచారణ జరిపిన కరాబాద్ సబ్ డివిజనల్ మాజిస్ట్రేటు నిర్ణయించినట్లు తెలియజేశారు. ఇందుకు కారకులైన పోలీసు ఉద్యోగులను శిక్షించే నిమిత్తము ఆధారాలు ఏమైనా ఉంటే సేకరించుటకు గాను సి. ఐ. డి. ద్వారా మరికొంత దర్యాప్తు జరిపించవలసిందిగా ఇన్‌స్పెక్టరు జనరలును కోరినట్లు చెప్పారు.

వీరేశలింగంపై చలనచిత్రం

శ్రీ శ్రీకృష్ణ ప్రశ్నకు సమాధానము ఇస్తూ కేంద్ర ప్రభుత్వము తమ ఖర్చుతో వీరేశలింగంపై చిత్రనిర్మాణానికి పూనుకున్నట్లు 1963—64 చిత్ర నిర్మాణ కార్యక్రమంలో దానిని చేర్చినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు. వర్తమాన సంవత్సరం పూర్తి అయ్యేలోగా నిర్మాణం పూర్తి అయి, విడుదల కావచ్చునని ఆయన చెప్పారు.

పూర్తిగా రాష్ట్రంలో తయారుఅయ్యే చిత్రాలను వినోదమునన్ను నుండి మినహాయించే సందర్భమున నిర్దుష్టమైన ప్రతిపాదనలేమి ఆలోచనలో లేవని శ్రీ అయ్యపురెడ్డి, మరికొందరికి ముఖ్యమంత్రి తెలియజేశారు.

అణువిద్యుత్ కేంద్రానికి స్థల నిర్ణయం

దక్షిణాదిన అణువిద్యుత్ కేంద్ర స్థాపనకు స్థల నిర్ణయం చేయడానికి భారత ప్రభుత్వము నియమించిన సంఘంవారు మహబూబ్‌నగర్ జిల్లా సిద్దేశ్వరం ప్రాంతములో సోమశిల గ్రామం దగ్గర ఒక స్థలాన్ని ఆంధ్రప్రదేశ్‌లో నిర్ణయించినట్లు, మద్రాస్, మైసూరు రాష్ట్రాలలో మరో రెండు స్థలాలను ఎన్నిక చేసినట్లు, పరిశ్రమల మంత్రి శ్రీ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య శ్రీ రంగదామునకు తెలియజేశారు. ఈ మూడు స్థలాల్లో మద్రాసులో మహాబలిపురం దగ్గరి కల్పాకమ బాగా ఉన్నట్లు భావించినట్లు అయితే స్థలము గూర్చి తుది నిర్ణయం ఇంకా జరుగలేదని ఆయన అన్నారు.

కెయిరోలో జనరల్ జే. ఎస్. చౌధురి

కెయిరో, మార్చి 17: భారత సేనాని జనరల్ జె.ఎస్. చౌదరి నేటి ఉదయం ఇస్రటకు చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు అరబ్ రిపబ్లిక్ సేనాని జనరల్ అలీ అమీర్, ఇంకా ఇతర ఉన్నత సైనికోద్యోగులు స్వాగతం ఇచ్చారు.

ఆ తర్వాత జనరల్ చౌదరి, జనరల్ అమీర్‌ను ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. అధ్యక్షభవనానికి వెళ్లి అచ్చటి అతిథుల గ్రంథంలో వంతకంచేశారు.

తూర్పు జర్మనీనుంచి ఎరువులు

న్యూఢిల్లీ, మార్చి 17: దేశంలో తనకు ఎరువుల విషయంలో ఇబ్బందిగాఉన్నా తూర్పు జర్మనీ భారతదేశానికి 2.65 కోట్ల రూపాయల రసాయనిక ఎరువులను సరఫరా చేయడానికి అంగీకరించింది.

ట్రాన్సిస్టర్ రూ. 68/- మాత్రమే
జపాన్‌లో తయారైన గ్యారంటీ గల అతిచిన్న ట్రాన్సిస్టర్. ఇది పనిచేయడమేగాక ఇంగ్లీషులో వ్రాయండి: బాక్సు నెం. 849,
C/ ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

పాపకి రాత్రి గుండె జలుబు ముమ్మరంగా ఉంది

కాని హాయిగా నిద్రపోయింది, పొద్దుటే నవ్వుతూ ఆరోగ్యంగా లేచింది శమనం కల్గించే అనోలియం తో పాప గుండె జలుబు మటుమాయమైంది.
పొడుపరి, అనోలియంతో శీఘ్రంగా గుణాన్నిచ్చే సౌమ్యమైన నొప్పుల నివారిణి.
అతి కోమలంగా ఉండే చర్మాలకు ప్రత్యేకంగా తయారు చేయబడింది.
దీనిలో ఉండే ఆమోఘమైన మందులు అతి శీఘ్రంగా జలుబుని, తలనొప్పిని మరియు నరాల నొప్పులను తగ్గిస్తాయి మీరూ దీనిని ఉపయోగించవచ్చు.
అవసరానికి అందుబాటుగా ఎప్పుడూ ఇంట్లో ఒక ట్యూబును ఉంచండి.



అనోలియం
శీఘ్రంగా గుణాన్నిచ్చే సౌమ్యమైన నొప్పుల నివారణి
అమృతాంజన్ లిమిటెడ్, మద్రాసు, బొంబాయి, కలకత్తా, ఢిల్లీ.
IWT-AM-AN-2368

RF RAGHURAM FILMS (P) LTD.
రఘురామ ఫిలిమ్స్
కలివారి కార్డులు 2వ వారం
నిర్మాత-దర్శకుడు కె. హేమాంబరధరరావు
ఆంధ్రప్రదేశ్ వోటరీవిజ్ మైసూరు బూర్జాఫిలింఎక్స్‌ఛేంజ్ బెంగళూరు

—Vijaya Publicities

కృష్ణా-గోదావరి జలాలు:

చర్చలు విఫలమైతేనే మధ్యవర్తిత్వం ప్రసక్తి

మహారాష్ట్ర మంత్రి సూచన: ఏడాది ఆఖరులోగా తగాదా పరిష్కారానికి కేంద్రం హామీ ఇచ్చినదట

బొంబాయి, మార్చి 19: కృష్ణా-గోదావరీ నదీజలాల విషయమై ప్రస్తుతం సాగుతున్న సంప్రతింపులు విఫలమయితేనే, తగాదా పరిష్కారానికి మధ్యవర్తిత్వం ప్రస్తావన వస్తుందని మహారాష్ట్ర విద్యుచ్ఛక్తి — నీటి వనరుల మంత్రి శ్రీ ఎస్. బి. చవన్ నేడు శాసనసభలో చెప్పాను.

ఇరిగేషన్ వద్దుపై చర్చకు సమాధానమిస్తూ శ్రీ చవన్ ఈ ఏడాది ఆఖరులోగా తగాదా పరిష్కారానికి ఒక పథకాన్ని కేంద్రం రూపొందించగలదని కేంద్రమంత్రి శ్రీ కె. ఎల్. రావు హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. కృష్ణా జలాలమర్యాదానికి మళ్లించడం ప్రస్తావించి ఎగువ ప్రాంతంలో నీటిని పెల్చేసే పథకాలు కలిగించడంవల్ల మళ్లించబడిన నీరు విద్యుదుత్పత్తికోసం కొంకణ ప్రాంతంలో పారు అవసరాలకుకూడా వాడుకోవచ్చునని సూచించారు.

చర్చలో శ్రీ పి. డి. రహంగదాలే మాట్లాడుతూ ఈ తగాదాను మధ్యవర్తిత్వానికి నివేదించడానికి కేంద్రం సుముఖంగా లేదన్న పత్రికా వార్తలను ప్రస్తావించి అసలు ఈ తగాదాకు అంతు అంటూ వున్నదా లేదా అని వర్ణించారు. ఇలా పోగితే మహారాష్ట్ర ప్రయోజనాలకు నష్టం కాదా అని అడిగారు.

బీజాపూరుజిల్లాలోని హిల్మతి డాం నిర్మాణం ఎగువ కృష్ణా ప్రాజెక్టు అంతర్భాగంగా ఆమోదించి ఆ జిల్లాలో తరుచు వచ్చే కరవుబాధను నివారించాలని పార్లమెంటు మైసూరు సభ్యులు నేడు కేంద్రమంత్రి శ్రీ కె. ఎల్. రావును న్యూఢిల్లీలో కలుసుకున్నప్పుడు విజ్ఞప్తి చేశారు. శ్రీ కె. ఎల్. రావు తాము త్వరలోనే ఆ ప్రాంతం సందర్శిస్తామని అప్పుడు తుది సిఫార్సును చేస్తామని హామీ నిచ్చినట్లు తెలిసింది.

కాస్మోస్-26 ప్రయోగం

మాస్కో, మార్చి 19. రష్యా నిన్న కాస్మోస్— 26 అనే కృత్రిమ ఉపగ్రహాన్ని ప్రయోగించింది.

బొంబాయిలో సారాకాచేవారి మధ్యకొట్లాట: పోలీసుకాల్పులు

బొంబాయి, మార్చి 20: మధ్య బొంబాయిలోని కామాటిపురా ప్రాంతంలో పోరాడుకొంటున్న ఇరువర్గాలను భయపెట్టి చెదరగొట్టే నిమిత్తం పోలీసులు ఆరు బారుల కాల్పులు సాగించారు.

ఇరువర్గాలూ పోరాటంలో రాళ్లు, పీపాలు, ఇటుకలు విచ్చలవిడిగా రువ్వుకొన్నారు.

రాత్రి 10-30 కు మర్దన ప్రారంభమైంది. పోలీసులు వచ్చినపిదప తరిస్థితి అదుపులోకివచ్చింది. అర్ధరాత్రికి 46 మందిని అరెస్టుచేశారు.

పోలీసులు గట్టికువ్వలోకి కాల్పులు జరిపారని, ఆ శబ్దానికి గుండు చెదిరిపోయిందని, కాల్పులవల్ల ఎవ్వరూ గాయపడలేదని పోలీస్ కమిషనర్ తెలియజేశారు.

అల్లరులు జరిగినప్రాంతం చీకటిమయం. దీపాలు తక్కువ. సందులో సాయుధపోలీసులు పుంచబడినారు. రాళ్ళు, పీపాముక్కలు, ఇటుకలముక్కలు సందుగొందులలో వున్నవి.

బొంగతనంగా సారాయి తయారుచెయ్యడం అల్లరులకు దారితీసిందని అనుకొంటున్నారు.

విజయవంతమైన 2 వ వారం
శ్రీనివాస-విజయవాడ :: కుమారి-రాజమండ్రి



శాంసన్ (ఈస్ట్‌మన్ కలర్)
దారాసింగ్, అమీత, ముంతాజ్, కింగ్‌కాంగ్, టైగర్ జోగిందర్, న్యరన్‌సింగ్
సంగీతం: చిత్రగుప్త — దర్శకత్వం: నానాభాయ్ భట్
తదుపరి చిత్రం: పూర్ణా — విశాఖపట్టణం
పూర్ణా ప్రొడక్షన్స్ రిలీజ్.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P.SriRamulu. Phone: Madras:22244 & 21747 Hyderabad: 42703.